వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 277 పేజీలు: 14 వెల: 6.50

మహారాష్ట్ర డిజిపిని బదలీ చేసిన ఇసి 5లో
నలుగురిని బలితీసుకున్న ఫ్లెక్సీ వివాదం 4లో

# క్రీడల్లో నం.1కు చేరుతాం

## దేశంలో ఉత్తమమైనదిగా కొత్త క్రీడా పాలసీ

### నాలుగు లక్ష్యాలతో రూపకల్పన

### ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 3 శాతానికి పెంపు

### ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే ఇక రూ. 7 కోట్లు నజరానా

### కొత్త క్రీడాపాలసీకి సిఎం చంద్రబాబు ఆమోదం



**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడారంగంలో ఎపిని ప్రపంచ స్థాయిలో నిలబడేతామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే విశ్వవిఖ్యాత క్రీడాకారులను ప్రపంచానికి అందించిన ఘనత మనదన్నారు.తమ ప్రభుత్వ హయంలో గతంలో క్రీడాకారుల కోసం ఎన్నో ప్రోత్సహకాలను అందించామన్నారు.ఇప్పుడు క్రీడా విధానంలో పలు సంస్కరణలను తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతనంగా తీసుకు వస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఎపి స్పోర్ట్స్ నూతన పాలసి ఉంటుందని సిఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌తో పాలసీని సిద్ధం చేశారు.

స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు క్రీడా సంఘాలతో సమన్వయం టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీలకంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామస్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయంతీసుకున్నారు.

యూనిఫాం సర్వీసెస్‌లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్‌లో గ్రేడ్ 3 కోచ్‌ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలింపిక్స్ ఏషియన్ గేమ్స్ వరల్డ్ చాంపియన్ నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్ నేషనల్ స్కూల్‌గేమ్స్‌లో పతకాలు పొందినవారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ >>2



# 'అగ్ర'పోరు నేడే

- పోలింగ్‌కు అమెరికన్లు సిద్ధం
- కమలాహ్యారిస్, ట్రంప్ మధ్య హోరాహోరీ
- న్యూయార్క్‌లో బెంగాలీలోనూ బ్యాలట్
- ముందే ఓటు వేసిన 7 కోట్ల మంది
- 'స్వింగ్ స్టేట్స్'లో మారుతున్న అంచనాలు
- కొన్ని చోట్ల ట్రంప్, మరికొన్ని చోట్ల కమలవైపు ఓటర్లు మొగ్గు

**న్యూయార్క్, నవంబరు 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. 5న(మంగళవారం) పోలింగ్‌జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లోన బ్యాలట్లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం.'ఎన్నికల ప్రక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించాం. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలట్ అందుబాటులో ఉంది' >>2

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూలు

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది.ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పుగోదావరి - పశ్చిమగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఇసి తెలిపింది, నవంబర్ 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.19న నామినేషన్లు పరిశీలన చేపడతారు.నామినేషన్లు ఉప సంహరణకు తుది గడువు నవంబరు 21గా పేర్కొన్నారు. డిసెంబరు 5న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.డిసెంబరు9న ఓట్లు చెల్లింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ఇసిఐ తెలిపింది.



## విజయవాడ-శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్'

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగంలో ఇది మరో అద్భుతం. ఈ నెల 9న విజయవాడ - శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ప్రయోగానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. 14 సీట్లున్న ఈ సీప్లేన్‌ను డీ మవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించింది. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పున్నమిఘాట్‌లో దీనినిప్రారంభిస్తారు. విజయవాడ- శ్రీశైలం మధ్య నడపాలని యోచిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రెగ్యులర్ సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. సీప్లేన్ ప్రయోగం నేపథ్యంలో కృష్ణానది లోని పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు >>2

## నార్కోటిక్ డ్రగ్స్ గంజాయి నియంత్రణకు మంత్రుల కమిటీ

**విజయవాడ,నవంబర్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నార్కోటిక్ డ్రగ్స్ నియంత్రణ, నిర్మూలన, అక్రమ మద్యం నివారణ,డ్రగ్స్,మద్యం బాధితుల పునరావాసంపై మంత్రులు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హోమ్,మానవవనరుల,ఎక్సైజ్, గిరిజన సంక్షేమం, వైద్యారోగ్యశాఖ మంత్రులతో కూడిన కమిటీ ఉంటుంది. నార్కోటక్ డ్రగ్స్,గంజాయి. మద్యానికి బానిసైన వారికి డీ ఆడిక్షన్ సెంటర్లు ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటన్నింటిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికను అందించే >>2

# అమరావతి ఒఆర్ఆర్ ఖర్చంతా కేంద్రానిదే

### అలైన్‌మెంట్ ఖరారుతోపాటు డిపిఆర్ తయారు చేస్తున్నాం కేంద్రం పూర్తి చేయూతకు అంగీకారం: సిఎం చంద్రబాబు



సోమవారం ఒఆర్ఆర్ అలైన్‌మెంట్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడు నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేగవంతం చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి రాజధాని నగర నిర్మాణం, అభివృద్దిలో అంతర్భాగంగా ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఒఆర్ఆర్ ఎలైన్‌మెంట్ ఖరారుతో పాటు, సమగ్ర పథక నివేదిక (డిపిఆర్) సిద్ధమవుతున్నాయని తెలిపారు. కేంద్రం ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధన మేరకు భూసేకరణ సహా ఖర్చంతా భరించేందుకు కేంద్ర ముందుకొచ్చింది .ఇందులో భాగంగా తుది ఎన్‌లైన్‌మెంట్ ఖరారు చేయాలని డిపిఆర్ సిద్ధం చేయాలంటూ ఇక్కడి జాతీయ రహదారుల ప్రాథికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.దీనికి ఆర్వీ అసోసియేట్స్‌తో కలిసి పనులు ఆరంభించారు. అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు-ఒఆర్ఆర్ ఎలైన్‌మెంట్ తదితర అంశాలపై సిఎం చంద్రబాబు అధికారులతో సమీక్షను నిర్వహించారు.

ఔటర్ రింగ్‌రోడ్డు, ఒఆర్ఆర్ ఎలైనమెంట్‌లకు సంబంధిత సర్వేలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిలో డిపిఆర్ రూప కల్పన పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు.మొత్తం 189 కిమీ ఉన్న ఒఆర్ఆర్ ఎలైన్‌మెంట్ను 2018 రూపొందించారు. ఇప్పటికే ఆరేళ్లు కావడంతో ఎలైన్‌మెంట్ను మరోసారి పరిశీలించేందుకు డ్రోన్ వీడియోలు తీస్తున్నారన్నారు.పాత ఎలైన్‌మెంట్లోకి కొత్తగా ఏవైనా నిర్మాణాలు వచ్చాయా, రోడ్లు వేసారా, ఒఆర్ఆర్ మీదుగా హైటెన్షన్ విద్యుత్తు లైన్లు ఎన్ని ఉన్నాయనే వివరాలన్ని డ్రోన్ వీడియోలతో పరిశీలిస్తున్నారు.పరిశీలన పూర్తయ్యాక, రాష్ట్ర ప్రభుత్వంతో ఎన్‌హెచ్ఎఐ అధికారులు చర్చిస్తారు. తుది ఎలైన్‌మెంట్లు కేంద్రానికి పంపి,ఆమోదం తీసుకుంటారు. ఒఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే దానిపై సగటున ఎన్ని వాహనాలు తిరుగుతాయనే అంచనాకు సర్వేలు చేస్తున్నారు.వివిధ జాతీయ రహదారులు, ఒఆర్ఆర్ పరిధిలో ఉన్న రాష్ట్ర రహదారుల్లో, ప్రస్తుతమున్న ట్రాఫిక్ ఎంత అనేది అంచనా వేసి, వాటిలో ఎన్ని వాహనాలు ఒఆర్ఆర్ మీదుగా వెళ్తాయనేది ట్రాఫిక్ కౌంట్ సర్వే చేస్తున్నారు. హైదారాబాద్, చెన్నయి, కోల్‌కత్తా, మచిలీపట్టణం, అనంతపురం తదితర మార్గాల వైపు నుంచి వచ్చే వాహనాలు, ఒఆర్ఆర్‌లో ఎక్కడ ప్రవేశించి, ఎంత దూరంవెళ్లి, ఇతర మార్గాల్లోకి మళ్లే అవకాశాలు ఉన్నాయనేందుకు ఆరిజన్ అండ్ డెస్టినేషన్ సర్వే చేస్తున్నారు. ఎన్ని యాక్సిల్స్,ఎంత లోడుతో వాహనాల వెళ్తున్నాయి, వాటిలో ఒఆర్ఆర్ మీదుగా వెళ్లేవి ఎన్ననేదానిపై యాక్సిల్‌లోడ్ సర్వే చేస్తున్నారు. >>2

## పలువురు ఐఎఎస్ అధికారుల బదలీ

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీశ, వైఎస్సార్ జిల్లాకు చెరుకూరి శ్రీధర్

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా జి.లక్ష్మీశ, వైఎస్సార్ జిల్లా కలెక్టర్‌గా చెరుకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ రెండు జిల్లాల కలెక్టర్లుగా పనిచేసిన సృజన శివశంకర్ డిఒపిటి ఆదేశాల మేరకు ఇటీవల తెలంగాణకు వెళ్లారు.

దీంతో కొత్త కలెక్టర్లను నియమించారు. అలాగే ఎపిఐఐసి ఎండి ఎం.అభిషిక్త్ కిషోర్‌కు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వైద్యసేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ విసిఎండీగా ఇన్‌ఛార్జిని నియమించే ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

### ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

# బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం



### ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 6 లక్షల పరిహారం

**డెహ్రాడూన్, నవంబరు 4:** ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. అల్మోరా సరిహద్దు వద్ద రామ్‌నగర్‌లోని కుపి సమీపంలో సోమవారం ఈ ప్రమాదంచోటుచేసుకుంది. 36 మంది మరణించినట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశంఉంది. బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందచేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను బస్సులో నుంచి బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలికి అంబులెన్స్ కూడాచేరుకుంది. గర్వాల్‌మోటార్ సంస్థకు చెందిన బస్సుగా అధికారులు తేల్చారు. >>2

# ఎపి టెట్‌లో 50.79% ఉత్తీర్ణత

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఎపిటెట్2024) ఫలితాలు విడుదలయ్యాయి,ఈ ఫలితాలను విద్యామంత్రి మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పరీక్షలకు 4,27,300మంది దరఖాస్తు చేసుకున్నారు. 3,86,661 (88.28% మంది హాజరయ్యారు. పరీక్షలో 1,87,256(50.79%) మంది ఉత్తీర్ణత (అర్హత) సాధించారు. అక్టోబరు 3 నుంచి 21వ తేది వరకు టెట్ పరీక్షలు జరిగాయి.ఈ పరీక్షలకు సంబంధించి ఇటీవల ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీటులను విడుదల చేసారు.ఆపై అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం తుది కీని అక్టోబరు 29న విడుదల చేసారు.నేడు ఫలితాలు విడుదల చేసారు.టెట్‌లో ఉత్తీర్ణులైన వారికి విద్యామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు, అభ్యర్థులకు ఎలాంటి సందేహాలుఉన్నా హెల్ప్ డెస్క్ నంబర్లు 938810958, >>2

# ప్రపంచంలోని 5 కీలక నగరాల్లో అమరావతి

### సిఆర్‌డిఎ సమావేశంలో పలు అంశాలు చర్చించిన సిఎం చంద్రబాబు

### పాత టెండర్లు మూసివేస్తున్నామని వెల్లడి

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని అయిదు ముఖ్యమైన నగరాల్లో ఒక్కటిగా ఎపి రాజధాని అమరావతి ఆవతరించనున్నదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. అమరావతి నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్ని తొలిగిపోయినట్లు ఆయన స్పష్టం చేసారు. రానున్న మూడేళ్లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డీఎ 39వ అథారిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ది శాఖా మంత్రి పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,ఇతర అధికారులు ఈ సమావేశంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణాలపై ఏర్పాటైన టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికను సిఎం చంద్రబాబుకు అందించారు.ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావిస్తూ సిఎం చంద్రబాబు వారితో చర్చించారు.

రాజధాని నిర్మాణానికి టెండర్లు పొందిన సంస్థలతో వివాదాలు పరిష్కరించేందుకు మళ్లీ పనులు ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ పలు సూచనల చేసింది. కమిటీ సూచనలు అదనపు ఆర్థిక భారం వంటి అంశాలపై సిఆర్డీఎ సమావేశంలో చర్చించారు. రాజధాని అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనుల పూర్తికి రూ.524.70 కోట్లతో సిఆర్డీఎ అంచనాలు సిద్ధంచేసింది. ఇందుకోసం కొత్తగా టెండర్లను పిలిచేందుకు సిఆర్డీఎ నుంచి అనుమతి పొందింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో సీడ్ యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్ ఆపైన 12 అంతస్తులతో 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432 అపార్ట్‌మెంట్ యూనిట్‌లు సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటి నుంచి తొమ్మిదినెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టవర్లపై ఇపపటి వరకు సిఆర్డీఎ రూ.444.05 కోట్లు వెచ్చించింది. వైకాపా ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదేళ్ల విరామం తర్వాత ఇప్పుటు వాటిని మళ్లీ చేపట్టి పూర్తి చేయాలంటే అంచనా వ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700కోట్ల అంచనావ్యయంతో ప్రారంభించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి 18టవర్ల సివిల్ స్ట్రక్చర్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-19 మధ్య వాటి నిర్మాణానికి సీఆర్‌డీఏ రూ.395.65 >>2



సోమవారం గొల్లప్రోలు బహిరంగ సభలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

# నేనే హోంమంత్రినైతే కఠిన చర్యలు తప్పవు

### అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత కఠిన చర్యలు తీసుకోవాలి: డి.సిఎం పవన్ సంచలన వ్యాఖ్యలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** నేనే.. హోంమంత్రి బాధ్యతలు చేపడితే క్రిమినల్స్ గుండెల్లో రైళ్ల పరుగెత్తించి వారికి సింహ స్వప్నం అయ్యేవాడినని రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యా >>2

5-11pg2exHMNWJQE.qxd:5-11pg2exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1




సోమవారం జార్ఖండ్‌లోని గర్వు జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# 'అగ్ర'పోరు నేడే

>> అని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జె రియాన్ పేర్కొన్నారు. అయితే భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల ప్రక్రియలో బెంగాలీకి చోటు లభించింది.

**పుంజుకొంటున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్**

ఎన్నికలకు కొన్ని గంటల ముందు కీలకమైన స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పుంజుకొన్నట్లు సర్వేలు వెల్లడించాయి. ఈ మేరకు అట్లాస్ ఇంటెల్ తాజా పోల్స్ గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం మీద 48 శాతం మంది ట్రంప్‌కు అనుకూలంగా ఉన్నారని.. ఇది కమలాహారిస్‌కు లభించిన మద్దతు కంటే 1.8 శాతం అధికమని సర్వేలో తెలపింది. మరోవైపు ట్రంప్ కూడా కీలకమైన స్వింగ్ స్టేట్స్, బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లోనే తన చివరిదశ పోలింగ్ ప్రచారాన్ని నిర్వహించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఇవే ప్రభావితం చేయనున్నాయి. అరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్‌లలో ట్రంప్ హవానే ఉన్నట్లు సర్వే పేర్కొంది. అరిజోనాలో 51.9 శాతం, నెవడాలో 51.4, నార్త్ కరోలినాలో 50.4 శాతం ట్రంప్‌నకు మద్దతు పలికినట్లు వెల్లడించింది.

ఇక 1992 నుంచి డెమోక్రాట్ల పక్షాన నిలిచిన వాటిని బ్లూ స్టేట్స్‌గా అభివర్ణిస్తారు. వీటిలోలన ఫలితాలు ఎప్పుడూ అంచనాలకు అనుకూలంగానే ఉంటాయి. ఇక స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీలమధ్య గెలుపోటములు దోబూచులాడుతుంటాయి. ఎవరు విజయం సాధించినా ఇక్కడ స్వల్ప మెజారిటీతోనే గట్టెక్కుతారు. 2020 ఎన్నికల్లో కీలకమైన అరిజోనాలో బైడెన్ కేవలం 10,000 మెజారిటీతో విజయం సాధించారు. ఇదే రాష్ట్రాల్లో అక్టోబరు 29న రాయిటార్స్-ఇన్స్పాస్ సర్వేలో డెమోక్రాట్లు ముందంజలో ఉన్నట్లు తేలింది.

**కమలాహారిస్-ట్రంప్ మధ్య హోరాహోరీ**

అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు.

అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు ఈ మేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. కాగా ఎలక్టోరల్ కాలేజ్‌లో హారిస్ వైపు 48.1 శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. 'న్యూయార్క్ టైమ్స్ సింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని సిల్వర్ విశ్లేషించారు.

**ముందస్తు ఓటింగ్‌లో 6.8 కోట్ల మంది భాగస్వామ్యం**

అమెరికా ఓటర్లలో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈ నెల 5న పోలింగ్ జరగనుండగా ఇప్పటికే కోట్ల మంది అమెరికన్లు అంటే దాదాపు 6.8 కోట్ల మంది ఓటేశారు. మరోవైపు అధ్యక్ష అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ తమ ప్రచార చివరి అంకంలో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ముందస్తు ఓటింగ్‌కు ఓటర్లు వెల్లువెత్తుతుండటంతో గతంలో కంటే ఈసారి పోలింగ్ కేంద్రాలను పెంచాల్సి వచ్చింది. న్యూయార్క్‌లోని 42 బ్రాడ్‌వేలో ఉన్న బోర్డు ఆఫ్ ఎలక్షన్స్ కార్యాలయం ఈ ఏర్పాట్లలో బిజీగా ఉంది. ముందస్తు ఓటింగ్‌లో ఇప్పటికే న్యూయార్క్ రికార్డు సృష్టించిందని, అది ఇంకా కొనసాగుతోంది. ఒక్క న్యూయార్కే కాదు.. అమెరికా అంతటా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఇప్పటికే 6.8 కోట్ల మంది అమెరికన్లు ఓటేశారు. కమలా హారిస్ కూడా శనివారం నార్త్ కరోలినాలోని ఛార్లెట్‌లో ప్రచారం చేశారు. శుక్రవారానికల్లా నార్త్‌కరోలినాలోని 78 లక్షల మంది ఓటేశారు ఇది మొత్తం ఓటర్లలో దాదాపు సగం. పత్రికలకు వ్యాసాలు రాయడంతోపాటు టెలివిజన్ షోలలో హారిస్ పాల్గొంటున్నారు.

ఎలక్టోరల్ కాలేజి ఎన్నిక అనంతరం తుది ఫలితం తేలేసరికి మరో రెండు నెలలు పడుతుంది. జనవరిలోనే కొత్త అధయక్షుడు బాధ్యతలు స్వీకరిస్తారు.

# నం.1కు చేరుతాం

>> నిర్ణయంతీసుకున్నారు. ఇప్పటివరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహకాలు ప్రతిపాదించారు. పతకాలు సాధించేవారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సిఎం అన్నారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించినవారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా దీన్ని ఇకపై రూ.7 కోట్లుఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ. 5 కోట్లు , కాంస్య పతకం సాధించివారికి ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సిఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్‌లో బంగారు పతకం సాదించినవారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించినవారికి రూ2 కోట్లు, కాంస్య పతకం సాధించినవారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్ గేమ్స్‌లోపాల్గొన్న వారికి రూ.10 లక్షల ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ షిప్ వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించినవారికి రూ.50 లక్షలు రజతం సాధించివారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించినవారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకం సాధించివారికి రూ.10 లక్షలు, రజతం సాధించినవారికి రూ.5 లక్షలు కాంస్యంపతకం సాధించివారికి రూ.3లక్షలు ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్ నేషనల్ స్కూల్స్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించినవారికి రూ.2.50 లక్షలు, రజత పథకం సాధించినవారికి 2 లక్షలు, కాంస్యం పతకం సాధించినవారికి 1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలింపిక్ ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించివారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదేవిధంగా స్పోర్ట్స్ సిఇగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి వైజాగ్, అమరావతిలో ఒంటిగ్రేటెడ్ స్పెర్స్ కంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడాపాఠశాల గిరిజనులకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రలు గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్‌లో ఎపి నుండి జట్టు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఎపికి వరంగా సముద్ర తీరం కొండలు అడవుల ఉన్నాయని మౌంటెయిన్ బైకింగ్ వాటర్ స్పోర్ట్, నేచర్‌ఫోటోగ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్‌గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వాస్తాయని, ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని వారు ఒలింపిక్స్‌లోకూడా సత్తాచాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు స్వచ్ఛందంగా ఆసక్తి చూపేవ్యక్తులు, సంస్థల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులుచేసి కేబినెట్‌లో నూతన పాలసి తీసుకురావాలని సిఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కఠిన చర్యలు తప్పవు

>> చార ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాల్సిన పోలీసులు, ప్రజా ప్రతినిధులు నిందితుల కులాన్ని పరిగణలోకి తీసుకుని ఉదాసీనంగా వ్యవహరిసు ్తన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు కుల, మతం ఉండదని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. కులాన్ని బట్టి అత్యాచార నిందితులపై చర్యలు చేపట్టడం రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు. క్రిమినల్స్‌ను వదిలేయాలని ఏ చట్టమైన చెబుతుందా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. మహిళలపై తరచూ జరుగుతున్న అత్యాచార ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలన్నారు. తాను హోంమంత్రి బాధ్యతలు చేపట్టి నట్లైయితే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహాలో నిందితులపై అత్యంత కఠిన చర్యలు ఉంటాయన్నారు. మహిళలపై అకృత్యాలకు పాల్పడే నిందితులపై ఇప్పటికైనా రాష్ట్ర డిజిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తుండగా టిడిపి నేతలకు మింగుడు పడటం లేదని పలువురు బాహాటంగా చెబుతున్నారు.


సోమవారం న్యూఢిల్లీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ క్యాంపస్‌లోని వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఖర్చంతా కేంద్రానిదే

>> ఎలైన్‌మెంట్ ఖరారు తరువాత ఓ వైపు డిపిఆర్ సిద్ధమవుతున్నాయి. ఇదే సమయంలో భూసేకరణ, అన్ని అనుమతులు తీసుకోనున్నారు. ఒఆర్‌ఆర్‌పై రహదారులు దాటేచోట చేపట్టాల్సిన నిర్మాణాలు కృష్ణానదిపై రెండు భారీ వంతెనలు, రైల్వే క్రాసింగ్స్ వద్ద వంతెనలు, 2 సొరంగాలు కాల్వలు తదితర వివరాలన్ని డీపీఆర్‌లో సిద్ధం చేయనున్నారు.189 కిమీ ఒఆర్‌ఆర్‌కు 5 జిల్లాల పరిధిలో దాదాపు 3వేల హెక్టార్లు భూసేకరణ చేయాలని అంచనా!. ఏడాదిలో డిపిఆర్ సిద్ధమయ్యే నాటికి 90% భూసేకరణ పూర్తయితే, వెంటనే టెండర్లు పిలిచి పనులు ఆరంభించేందుకు అవకాశం ఉంటుందని ఎన్‌హెచ్‌ఎఐ వర్గాలు చెబుతున్నాయి, ఒఆర్‌ఆర్ కొంత భాగం అటవీ ప్రాంతాల నుంచి వెళ్తుంది.దీనికి అటవీశాఖ అనుమతుల అవసరం ఉంది.కీలకంగా ఇది గ్రీన్‌ఫీల్డ్ కావడంతో పర్యావరణ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. డిపిఆర్ పూర్తయ్యేలోపు ఈ అనుమతులు పొందడంపై కార్యచరణ సిద్ధం చేస్తున్నారు,అమరావతి ఔటర్ రింగురోడ్డును నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# 50.79% ఉత్తీర్ణత

>> 6281704160, 8121947387, 8125046997, 9398822554 హెల్ప్ లైన నెంబర్లకు కాల్ చేసి సందేహ నివృత్తి చేసుకోవాల్సి ఉంది.

ఇక మరో రెండు,మూడు రోజుల్లో మెగా డీఎస్సీ విడుదలయ్యే అవకాశాలున్నాయి. మంత్రి నారా లోకేష్‌సైతం టెట్ ఫలితాలు విడుదలయిన నేపథ్యంలో త్వరలో డీఎస్సీ నిర్వహించనున్నట్లు స్పష్టం చేసారు.

16,347 టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ పరీక్షలను నిర్వహించి, ఫలితాలను వెల్లడించి, పోస్టింగులు ఇస్తామన్నారు.

# 'సీ ప్లేన్'

>> చేసిన ఫ్లోటింగ్ జెట్టీకి అధికారులు మెరుగులు దిద్దుతున్నారు. పున్నమిఘాట్ వద్ద బయలుదేరే విమానం శ్రీశైలంలోని పాతాళగంగ బోటింగ్ పాయింట్ వద్ద ల్యాండ్ అవుతుంది. విజయవాడలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం, శ్రీశైల మల్లన్న ఆలయ సందర్శనకు వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. రెండో దశలో విశాఖ, నాగార్జునసాగర్, గోదావరి తదితర ప్రాంతాల్లోనూ సీ ప్లేన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# మంత్రుల కమిటీ

>>క్రమంలో కమిటీ వివిధ ప్రాంతాల్లో పర్యటన,తమ కమిటీ పరిధిలోని కేసులను,ఇతర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది, రాష్ట్రంలో మద్యం.మాదక ద్రవ్యాలకు సంబంధించి పలు కేసులు వెలుగులోకి వస్తున్న క్రమంలోను ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 926022
2nd Prize Rs.7000/- 52222
3rd Prize Rs.3500/-
07778 24332 26577 26633 41633
68662 76511 84128 95141 96122
4th Prize Rs.200/-
1025 1264 2111 2220 2760
3705 5880 6591 7740 9813
5th Prize Rs.100/-
0473 0609 2814 3322 3917
5525 6516 6583 7000 7642
6th Prize Rs.50/-
0195 1916 3492 5144 6399 8057
0246 1979 3754 5292 6481 8183
0328 2209 3793 5511 6578 8288
0371 2214 3898 5645 6638 8476
0479 2269 4042 5705 6686 8823
0506 2362 4074 5743 6783 9017
0631 2412 4190 5941 6851 9304
0741 2529 4227 5949 6883 9323
0854 2589 4496 5995 6965 9497
0987 2805 4655 6053 7087 9638
1038 2847 4738 6086 7122 9711
1088 2908 4768 6148 7346 9775
1171 3037 4811 6189 7627 9791
1280 3166 4846 6259 7662 9834
1284 3191 4945 6263 7683 9948
1362 3210 5071 6313 7824
1593 3311 5113 6331 7976

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 160378
2nd Prize Rs.7000/- 94161
3rd Prize Rs.3500/-
14680 26988 28309 38780 40467
47772 74174 75723 81030 82193
4th Prize Rs.200/-
0365 0396 0882 4724 4812
6297 6396 9107 9161 9292
5th Prize Rs.100/-
1503 2256 2287 2417 3302
5131 6241 7055 7069 9826
6th Prize Rs.50/-
0109 1278 3110 4612 7271 9057
0183 1306 3152 4771 7634 9137
0211 1408 3224 4782 7951 9318
0448 1497 3232 4872 7995 9352
0473 1584 3386 5354 7997 9392
0559 1590 3580 5719 8112 9465
0595 1953 3619 5765 8130 9471
0697 1976 3642 5908 8160 9517
0784 2009 4250 5982 8300 9558
0862 2108 4305 6075 8492 9564
0880 2416 4306 6310 8696 9652
0986 2438 4342 6407 8722 9789
1032 2799 4347 6573 8725 9793
1048 2817 4450 6852 8742 9856
1055 2862 4485 7118 8934 9977
1188 3001 4538 7132 9047
1204 3031 4592 7270 9049

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 770692
2nd Prize Rs.7000/- 86158
3rd Prize Rs.3500/-
02005 09722 10501 12825 13837
15160 29450 31369 57434 61436
4th Prize Rs.200/-
0875 1155 2117 3331 4384
5714 7330 7571 8269 9496
5th Prize Rs.100/-
0134 1491 1841 2885 3285
5835 6005 6796 8874 8950
6th Prize Rs.50/-
0115 1744 2552 4662 6741 8241
0257 1800 2705 4727 6742 8347
0287 1817 2712 4775 6824 8465
0311 1884 2741 4846 6830 8655
0408 1903 2765 4895 7027 8733
0528 1947 2800 5037 7086 8774
0599 2040 2865 5333 7141 9144
0882 2107 3141 5343 7274 9168
0950 2166 3518 5460 7307 9213
0986 2202 3775 5849 7502 9222
1057 2260 3869 5883 7563 9331
1115 2266 3938 5945 7613 9414
1314 2282 4080 6027 7626 9763
1410 2303 4189 6189 7713 9798
1458 2379 4345 6232 7766 9860
1576 2495 4573 6325 8010
1687 2533 4605 6385 8140

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 478198
2nd Prize Rs.7000/- 75078
3rd Prize Rs.3500/-
32563 32636 34024 39038 42932
55990 59176 63223 73781 94835
4th Prize Rs.200/-
0554 1033 1502 2076 2545
2657 2957 6765 8513 8793
5th Prize Rs.100/-
1402 4225 5667 5897 6566
7477 7581 7639 7680 9508
6th Prize Rs.50/-
0037 1408 3887 5383 6885 8075
0078 1569 3892 5392 6924 8156
0120 1897 4031 5430 7026 8588
0143 2099 4196 5493 7123 8633
0151 2149 4226 5611 7248 8648
0170 2217 4550 5754 7279 8712
0473 2233 4576 5767 7364 8883
0503 2321 4580 5770 7450 8896
0540 2327 4739 5848 7537 9271
0655 2489 4784 5985 7617 9666
0721 2531 4909 6165 7671 9717
0828 2668 5045 6246 7719 9720
0834 2793 5114 6402 7768 9800
0908 3300 5120 6420 7863 9833
1067 3419 5367 6427 7880 9914
1129 3818 5374 6681 7905
1258 3853 5376 6777 7945

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 228430
2nd Prize Rs.7000/- 34528
3rd Prize Rs.3500/-
15606 22247 29247 30641 32198
49072 60315 76529 89557 92373
4th Prize Rs.200/-
3499 3801 4687 4837 6070
6885 7223 7620 7665 9065
5th Prize Rs.100/-
0861 1466 1469 2928 3067
3584 5031 5404 9786 9960
6th Prize Rs.50/-
0003 2012 4041 5548 7069 8698
0101 2067 4056 5670 7142 8940
0127 2131 4267 5732 7187 9123
0227 2545 4713 5812 7193 9189
0240 2692 4753 5814 7195 9306
0588 2751 4785 5816 7237 9385
0789 2765 4927 5948 7439 9447
0936 2970 4936 6130 7523 9449
0971 3180 4989 6181 7559 9515
0980 3244 5085 6248 7612 9547
0989 3435 5144 6273 7641 9636
1142 3448 5222 6495 7821 9642
1220 3530 5245 6605 7927 9698
1369 3634 5252 6640 7981 9827
1495 3747 5301 6780 8378 9935
1878 3891 5398 6822 8402
1897 3971 5490 6926 8692

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 673287
2nd Prize Rs.7000/- 18874
3rd Prize Rs.3500/-
12823 18446 33123 53710 55943
67443 70781 80063 84795 87411
4th Prize Rs.200/-
2072 2306 2418 4103 4582
6183 7598 7984 8684 9905
5th Prize Rs.100/-
0446 1582 1825 2865 4278
7322 7622 8143 8403 9965
6th Prize Rs.50/-
0106 1728 3538 5266 6969 8767
0144 1757 3662 5517 7013 8771
0161 1760 3801 5579 7028 8805
0199 1809 3911 5582 7262 8942
0206 1830 4344 5661 7267 9013
0389 2112 4408 5794 7320 9075
0715 2144 4661 5849 7324 9163
0717 2202 4772 5898 7547 9171
0828 2404 4777 5964 7568 9484
0845 2747 4817 6041 7615 9529
1167 2755 4866 6095 7631 9659
1371 2836 4893 6191 7708 9672
1390 2847 4954 6195 7866 9742
1443 2887 5096 6446 8108 9835
1639 3124 5201 6654 8305 9935
1659 3177 5235 6754 8647
1664 3311 5263 6839 8722

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 869745
2nd Prize Rs.7000/- 65694
3rd Prize Rs.3500/-
10088 12898 13392 16275 43691
56808 59229 63065 66794 71621
4th Prize Rs.200/-
0746 1816 3025 4183 5677
6023 6473 7673 9630 9740
5th Prize Rs.100/-
0765 2736 2802 5043 6415
7002 7228 8069 8073 9964
6th Prize Rs.50/-
0107 2256 3801 4932 6359 7842
0373 2434 3875 4949 6409 8218
0381 2446 3877 5125 6515 8333
0677 2561 3948 5138 6851 8596
0891 2567 3954 5256 6941 8611
0961 2665 3991 5301 7080 8945
1233 2832 4246 5340 7085 8981
1331 3186 4278 5484 7146 9119
1453 3253 4458 5558 7271 9178
1489 3336 4531 5741 7334 9312
1650 3362 4561 5805 7471 9384
1686 3419 4571 5806 7587 9409
1702 3447 4604 5807 7629 9652
1732 3466 4607 6061 7632 9780
1853 3606 4703 6185 7736 9930
1897 3746 4779 6308 7761
1898 3788 4854 6333 7830

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 139399
2nd Prize Rs.7000/- 72650
3rd Prize Rs.3500/-
28242 32588 32907 52633 55273
58224 72713 75906 77680 85381
4th Prize Rs.200/-
0269 0967 1422 1875 2343
6781 7287 7603 8262 8859
5th Prize Rs.100/-
1192 1965 2043 2612 3087
3734 5841 7461 8785 9599
6th Prize Rs.50/-
0038 1859 3637 4922 6249 8520
0234 2000 3858 5055 6602 8565
0313 2024 3871 5113 6770 8793
0419 2149 3955 5122 6876 8812
0492 2216 4068 5256 6962 9084
0542 2221 4271 5332 7019 9130
0756 2227 4356 5471 7046 9145
0817 2238 4376 5495 7087 9173
0909 2410 4406 5506 7214 9329
1201 2425 4414 5593 7303 9412
1210 2463 4447 5727 7519 9441
1225 2489 4498 5764 7656 9479
1244 2617 4540 5800 7662 9501
1588 3055 4565 5886 7745 9607
1625 3216 4636 5931 7775 9895
1635 3244 4666 6031 7778
1671 3449 4697 6213 8426

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 362851
2nd Prize Rs.7000/- 12547
3rd Prize Rs.3500/-
08485 11522 29135 33533 35761
49378 71652 89820 89954 97996
4th Prize Rs.200/-
0185 0364 1535 2220 4504
6319 7104 8139 8519 8670
5th Prize Rs.100/-
0163 1281 2140 3420 3518
4226 6666 7011 8071 8228
6th Prize Rs.50/-
0269 1407 3221 5391 7051 8925
0284 1788 3228 5507 7322 8987
0505 1846 3445 5675 7452 9024
0543 1854 3541 5811 7483 9146
0654 2016 4100 5876 7521 9249
0754 2141 4115 6099 7591 9264
0757 2218 4152 6155 7664 9277
0868 2228 4288 6166 7855 9522
0892 2265 4459 6199 7933 9535
0949 2366 4662 6292 8113 9679
0996 2461 4718 6565 8143 9700
1001 2704 4812 6566 8193 9723
1014 2839 4942 6650 8330 9781
1015 2952 5077 6854 8449 9796
1180 2973 5110 6894 8583 9912
1339 3006 5255 7017 8622
1356 3074 5385 7042 8748

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 946876
2nd Prize Rs.7000/- 34898
3rd Prize Rs.3500/-
01619 03266 04364 17000 22307
30732 32821 56379 57369 79122
4th Prize Rs.200/-
3122 4002 5296 5479 5518
5636 5751 7003 9358 9467
5th Prize Rs.100/-
0746 1200 4219 4593 5570
5772 7213 7566 7786 8560
6th Prize Rs.50/-
0010 2008 3837 5610 7056 8541
0095 2082 3974 5637 7146 8551
0319 2181 4150 5725 7152 8611
0351 2246 4167 5958 7292 8661
0645 2337 4176 6035 7367 8913
0708 2421 4304 6053 7486 8949
0811 2766 4435 6186 7511 9009
0875 2834 4580 6190 7531 9563
0948 2866 4809 6210 7593 9604
1050 3016 4922 6235 7769 9629
1122 3046 4985 6346 7840 9662
1235 3190 5224 6536 8007 9765
1393 3455 5416 6566 8101 9773
1469 3482 5433 6599 8320 9811
1903 3494 5482 6700 8379 9821
1936 3589 5525 6976 8392
1954 3679 5531 7050 8397

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 735814
2nd Prize Rs.7000/- 55449
3rd Prize Rs.3500/-
16384 29806 38517 41184 52078
66345 72859 87493 91718 98456
4th Prize Rs.200/-
0298 1029 1154 3972 6557
6993 8340 8626 9930 9955
5th Prize Rs.100/-
0658 1045 2505 2761 3698
6492 7615 8514 8895 9437
6th Prize Rs.50/-
0085 1753 3753 4977 6859 8570
0089 1866 3818 5157 7009 8615
0103 1920 3821 5304 7201 8636
0425 2106 3896 5503 7235 8769
0539 2233 3915 5549 7246 8838
0613 2511 4032 5565 7301 9000
0629 2536 4055 5573 7454 9314
0849 2698 4214 5683 7456 9363
0906 2779 4234 5748 7596 9462
0928 2780 4285 5767 7704 9546
1017 2862 4311 5878 7804 9556
1077 3051 4401 5912 8061 9606
1216 3273 4500 6147 8150 9609
1243 3318 4643 6686 8302 9832
1248 3320 4673 6703 8310 9978
1426 3472 4789 6808 8370
1510 3640 4873 6840 8423

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 523992
2nd Prize Rs.7000/- 49826
3rd Prize Rs.3500/-
14638 26850 37856 47809 57313
58164 62085 69799 71671 74654
4th Prize Rs.200/-
0189 0421 3134 4409 4828
6285 6646 8322 8663 9366
5th Prize Rs.100/-
0802 1663 4709 5443 6513
7340 7818 7945 8571 9203
6th Prize Rs.50/-
0112 1599 3331 5150 6873 8789
0159 1707 3476 5237 7038 8816
0184 1860 3478 5255 7082 8869
0191 2232 3507 5567 7446 8870
0306 2359 3685 5752 7477 8906
0393 2421 3817 5849 7585 9004
0477 2429 3908 5900 7596 9125
0503 2434 4011 5924 7798 9142
0531 2438 4083 6339 7887 9148
0566 2551 4234 6423 7991 9335
1010 2579 4622 6472 8000 9349
1112 2585 4787 6480 8088 9393
1122 2649 4853 6556 8209 9468
1155 2665 4926 6603 8220 9566
1250 2951 5029 6721 8438 9696
1332 2976 5106 6755 8637
1396 3059 5138 6781 8678

# నేడు రాహుల్ హైదరాబాద్ రాక

## కులగణనపై సమావేశం

## 400 మందితో సమాలోచనలు

**హైదరాబాద్, నవంబరు4,ప్రభాతవార్త:** సామాజిక న్యాయం సమానత్వంకు బాటలు వేసేందుకు తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సామాజికంగా ఉండే అన్ని రుగ్మతల నివారణ చేసేలా పకడ్బందిగా వ్యూహం రూపొందించేందుకు రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు మంగళవారం రానున్నారు. హైదరాబాద్‌లో సుమారు రెండున్నర గంటల వ్యవదిలో ఆయన పర్యటన ఉన్నప్పటికి కులగణనపై వివిధ వర్గాలు,వివిధరంగాలకు చెందిన వారితో కలిసి వారి మనోగతం స్వీకరిస్తారు. మంగళవారం సాయంత్రం 4:45కి బేగంపేట విమానశ్రయంకు రాహుల్ చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బేగంపేట నుంచి బోయినపల్లికి రాహుల్ చేరుకుంటారు. సాయంత్రం5:30కు గాందీఐడియాలోజి సెంటర్‌లో రాహుల్ సమావేశం మొదలవుతుంది సమగ్ర కులగణపై అభిప్రాయలు ఆయన తీసుకొంటారు. రాత్రి 7:10కితిరిగి ఢిల్లీకి వెళ్లిపోతారు.సాయంత్రం ఐదున్నర నుంచి ఆరున్నర మధ్యలో సుమారు 400 మందితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొదటి సారి కులగణన ఈనెల 6 నుంచి ప్రారంభం కాబోతుండటంతో మేధావులు, ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ సంఘాల నేతలతో భేటి అవుతారు.

# 5 కీలక నగరాల్లో అమరావతి

>> కోట్లు వెచ్చించింది. ప్రధానంగా పోడియం, క్లబ్‌హౌస్, వాటర్ పంప్ వంటి నిర్మాణాలు ఫ్లోర్‌లు ,ఫాల్ సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ఎలక్ట్రిక్, ప్లంబింగ్ వంటి పనులు రోడ్లు మురుగునీటి పారుదల వ్యవస్థలు. ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, చిల్లర్ యూనిట్‌ల ఏర్పాటు వంటిపనులు మిగిలాయి. వైకాపా ప్రభుత్వంహయాంలో ఈపనులకోసం రూ.80.38 కోట్లు వచ్చించినట్లుగా చూపించారు. ఈ ప్రాజెక్టుకు రుణం ఇచ్చిన హాడ్కోకు పనులు జరుగుతున్నట్లుగా చూపించేందుకు తూతూమంత్రంగా కొన్ని పనులు చేయించింది. కానీ ఒక్క టవరైనా అందుబాటులోకి రాలేదు. మొత్తం పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70 కోట్లు ఖర్చవుతుందని సిఆర్డీఎ అంచనావేసింది. అంటే ఇప్పటికే ఖర్చు చేసి రూ.444.05 కోట్లు కలిపితే రూ.969.75 కోట్లు అవుతుంది.

వీటన్నింటిపై సుదీర్ఘ చర్చ తరువాత సిఎం చంద్రబాబు మాట్లాడుతూ సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అమరావతి నిర్మాణాల్లో హైకోర్టు,అసెంబ్లీ భవన నిర్మాణాలు మినహా మిగిలిన పనులకు డిసెంబరు 31లోపు నూతన టెండర్లు ఆహ్వానిస్తామ న్నారు. అమరావతి నగరం చుట్టూ బైపాస్ రహదారుల నిర్మాణం జరుగుతున్నప్పటికి గతంలో నిర్ణయించి నట్లు ఔటరు రింగు రోడ్డుతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.

# 36 మంది దుర్మరణం

>> ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటన స్థలంలో ఏడుగురు మృతిచెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఓవర్‌లోడ్ కారణంతోనే బస్సు లోయలో పడి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. వేగంగా సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సిఎం పుష్కర్‌సింగ్ ధామి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పౌరీ, అల్మోరా సంబంధిత ప్రాంతం ఆర్టీఒను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై ప్రధానినరేంద్రమోడీ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు, క్షతగాత్రు లకు రూ.50వేలుచొప్పున ప్రధానమంత్రి సహాయ నిధినుంచి ఆర్థికసాయం అందచేస్తామని ప్రకటించారు.

ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని, తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను ఎయిర్‌లిఫ్ట్ చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేసియా అందించాలని సిఎం ఆదేశించారు. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కమిషనర్ కుమాన్ డివిజన్‌కు ముఖ్యమంత్రి ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 05-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి రా. 12.17
జ్యేష్ఠ ఉ. 9.44
వర్జ్యం సా. 6.09-7.50
దు.ఉ. 8.33-9.19, 2) రా. 10.18-11.04
శుభసమయం : ఉ. 7.00-8.00,
సా. 4.30-5.30
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బంధువులు సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సోదరుల నుండి సాయం అందుతుంది.

**కర్కాటకం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై నిజంగా ఆసక్తి చూపుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కన్య :** శాస్త్ర సాంకేతిక రంగాలలోని వారికి కొంత ప్రోత్సాహకరంగా వుంటుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు.

**తుల :** ముఖ్యుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** ఆరోగ్యపరంగా కాస్త మెలకువ అవసరం. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**మకరం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. నూతన పెట్టుబడుల నిదానం అవసరం.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటుపోటులు తప్పవు. గృహనిర్మాణ ఆలోచనలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

5-11Pg3exHMNWJQEKCR.qxd:5-11Pg3exHMNWJQEKCR.qxd 1/1/02 7:09 AM Page 1



### రాజధాని అమరావతి వరద ముంపు నివారణకై

# ఏడు రిజర్వాయర్ల నిర్మాణం: మంత్రి నారాయణ

**సచివాలయం,నవంబరు 4,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రాజధాన్ని మూడు ముక్కలాట చేసిందని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు.సోమవారం సచివాలయం పబ్లిసిటీ సెల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమరావతి తిరిగి నిర్మిస్తామని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జూలై 29న ఇంజనీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేశాం. గతంలో నిలిచి పోయిన పనుల విషయంలో ఎలా ముందుకెళ్ళాలని దానిపై చీప్ ఇంజనీర్ల కమిటీ అక్టోబర్ 29న నివేదిక ఇచ్చింది. పాత టెండర్లు రద్దు చేసి కొత్తటెండర్లు ఎలా పిలవాలని 23 అంశాలతో నివేదిక ఇచ్చారు. కమిటీ ఇచ్చిన నివేదికను అథార్టీ ఆమోదించింది.కొత్తగా టెండర్లు పిలవాలని అథార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో సిఆర్డిఏ కమిషనర్ ఏజెన్సీలతో



సోమవారం సచివాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ

మాట్లాడి టెండర్లు రద్దుచేసి కొత్తగా టెండర్లు పిలుస్తారు. డిసెంబర్ నెలాఖరుకు టెండర్లు దాదాపు పూర్తిచేస్తాం.అసెంబ్లీ హైకోర్టు ఐకానిక్ భవనాలకు జనవరి నెలఖరులోగా టెండర్లు పూర్తి చేస్తాం, ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది.వరద పనులను త్వరితగతిన పూర్తిచేయాలని వరల్డ్ బ్యాంక్ సూచించింది. సీడ్ కెపిటల్లో 48కిమీ మేర కాల్వలు వస్తున్నాయి.కేపిటల్ సిటీ వెలుపల రెండోదశలో వరద నివారణ పనులు చేపట్టాలి. వరద నివారణ పనులకు నెదర్లాండ్స్ నివేదిక ఇచ్చింది,ఇందులో భాగంగా క్యాపిటల్ లోపల నాలుగు రిజర్వాయర్లు, క్యాపిటల్ బయట భాగంలో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తామన్నారు. రెండో దశ వరద నివారణ పనులకు సమగ్ర నివేదిక తయారీకి ఆథార్టి ఆమోదం తెలిపింది. అమరావతి చుట్టూ బైపాస్‌రోడ్డు వచ్చినా ఔటర్, ఇన్నర్ రింగ్‌రోడ్లు ఉంటాయని మంత్రి వివరించారు.



# రాష్ట్రంలో త్వరలో స్మార్ట్ పోలీసింగ్

### ప్రతి జిల్లాలో సైబర్‌పోలీసు స్టేషన్లు: హోంమంత్రి అనిత

**తిరుపతి,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖలో అందుబాటులోకి తీసుకువచ్చి, ఇనుమడింపజేసి స్మార్ట్‌పోలీసింగ్ విధానాన్ని అమలుచేస్తామని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆడపిల్లల కేసుల విషయంలో చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరైనా తప్పుచేయాలంటే భయపడేలా పోలీసులు పనితీరు ఉండాలన్నారు. ఇప్పటికే ఉన్న పనితీరులో మార్పుకనబడాలని, నేరస్థులపట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సోషల్‌మీడియాపై నిఘా ఉంచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ పోలీసుస్టేషన్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తిరుపతిజిల్లాలో ఇటీవల జరిగిన చిన్నారి హత్యాచారం, హత్యఘటనపై ఆమె స్వయంగా వచ్చి బాధిత కుటుంబానికి ఓదార్పునిచ్చారు. అనంతరం ఐజి శ్రీకాంత్,డిఐజి షిమోషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, చిత్తూరుజిల్లా ఎస్పీ మణికంఠ చందోలు.అదనపు ఎస్పీలు, డిఎస్పీలు,సిఐలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు.నేరస్తులకుపోలీసులు సింహస్వప్నంలా మారాలన్నారు.

# తిరుమల సమాచారం

## 28నుండి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### 27న అంకురార్పణ, డిసెంబరు 2న గజవాహనం, 6న పంచమీతీర్థం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిపించే బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరులో కొలువైన పట్టపురాణి శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబరు 6వరకు తొమ్మిది రోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2న సోమవారం గజవాహనం, 3న మంగళవారం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య





చౌదరి,జెఇఒ వీరబ్రహ్మం,డిప్యూటీ ఇఒ ప్రశాంతి ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు

### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నా: తిరుమలలో హోంమంత్రి అనిత



**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. రెండురోజుల జిల్లాపర్యటనలో భాగంగా సోమవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్న హోంమంత్రి అనితకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఉపమాక ఆలయాన్ని అభివృద్ధి చేయండి:** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో కొలువైన కల్కి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హోంమంత్రి అనిత టిటిడి ఇఒ జె.శ్యామలరావుతో చర్చించారు. శ్రీవారి దర్శనానంతరం ఆమె ఇఒను కలిశారు. 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టిటిడిలో ఆలయం భాగస్వామ్యమైందన్నారు. ఆలయానికి సంబంధించి గర్భగుడి, మూలవిరాట్‌ను పునరుద్ధరించాలని కోరారు. దశావతారాలలో చివరిదైన కల్కి వేంకటేశ్వరస్వామిగా దర్శనమిచ్చే ఆలయాలలో ఇది ఏకైక క్షేత్రమని ఆలయ చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆలయంలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్డు, కళ్యాణ మండపం, రోడ్లవిస్తరణ, అన్నదానభవనం, గోశాలవిస్తరణ, గోవుల పోషణ, పుష్కరిణిగా భావించే బంధుర సరస్సు.డార్మిటరీ, విశ్రాంతిగదులు,మంచినీటి వసతి ,పోటు నిర్మాణాలు చేపట్టాలని కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు సానుకూలంగా స్పందించారు.

# నూతన యాప్‌ను ప్రారంభించిన ఎన్నికల అధికారి సుధాకర్

### నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఓటర్ల పోలింగ్ కేంద్రాల తాజా సమాచారం



కొత్తగా రూపొందించిన ఓటర్ల వివరాల యాప్,వెబ్‌సైట్‌లను సోమవారం ప్రారంభిస్తున్న ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి సుధాకర్

**గుంతకల్లురైల్వే,నవంబరు 4,ప్రభాతవార్త:** రానున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్ల(రైల్వే కార్మికుల)సౌకర్యార్థం గుంతకల్లు డివిజన్ కొత్తగా ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక యాప్,వెబ్‌సైట్‌లను డివిజనల్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి/అదనపు డిఆర్ఎం సుధా కర్‌లు ప్రారంభించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ అధికారి జయశంకర్ చౌహాన్‌తో కలిసి యాప్, వెబ్‌సైట్‌లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగబోయే రహస్య బ్యాలెట్ ఎన్నికలు-03-2024లో ఓటు హక్కును వినియోగించుకోవాలను కునే ఔత్సాహికులైన ఓటర్లు తమ ఓటు,పోలింగ్ కేంద్రాల వివరాలను ఎలాంటి ఇబ్బందులు పడకుండ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈయాప్ చాలా ఉపయోగపడుతుం దన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం సీనియర్ డిపిఓ కార్యాలయం ఐటీ విభాగం సాంకేతిక సహాయకులు సం పత్‌కుమార్, సిబ్బంది ఈ యాప్,వెబ్‌సైట్‌లను రూపొందించారన్నారు. **ఓటర్లు తమ ఓటు వివరాలను యాప్ లో ఎలా తెలుసుకోవాలి :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పనిచేసిన/పనిచేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బంది "వేర్ ఈజ్ మై ఓటు" యాప్‌లోకి వెళ్లి తమ పిఎఫ్ నెంబర్ లేదా హెచ్ ఆర్ఎంఎస్ ఐడి ద్వారా సెర్చ్ చేయాలి. ఉద్యోగి పేరు,పిఎఫ్ నెంబర్,వృత్తి,పనిచేస్తున్న విభాగం పేరు,పనిచేస్తున్న స్టేషన్,ఓటు వినియోగించు కునే పోలింగ్ కేంద్రం పేరు,పోలింగ్ కేంద్రం/ బూత్ నెంబర్,బూత్‌లోని ఓటర్ల క్రమ సంఖ్య నెంబర్,డివిజన్ పరిధిలోని ఓటర్ల జాబితాలోని క్రమసంఖ్య నెంబర్ వంటి సమగ్ర సమాచారం వివరాలు ఉంటాయి. ఈ వివరాలతో కూడిన ప్రింట్ ఔట్‌ను తీసుకుని,పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్నికలఅధికారులకు చూపించి రైల్వే ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని వారు వివరించారు.

# సమష్టి కృషితో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుదాం

### పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమినేతలు అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి రాష్ట్రంలోనే శ్రీసత్యసాయి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం పుట్టపర్తిలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఆయాశాఖలపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, కొన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కాలేదని, భవిష్యత్తులో ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే





సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యప్రసాద్

చర్యలు తప్పవన్నారు. కరువు పీడిత జిల్లాగా పిలువ బడుతున్న ఈ ప్రాంతాన్ని అన్నిరకాలుగా సవాళ్ళు అధిగమించి ప్రగతి పథం దిశగా నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అభివృద్ధి కోసం పరితపిస్తున్నారన్నారు. ఆయన కృషికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. సత్యసాయి జిల్లా ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపును, గౌరవాన్ని కలిగి ఉందని, ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా ఎంతో అనుభవజ్ఞులన్నారు. ఆధ్యాత్మికతకు సేవకు నిలయమైనజిల్లాను సత్యసాయి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చొరవతో సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలన్నారు. జిల్లాను పారిశ్రామిక హబ్‌గా చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. జిల్లాలో అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలను సాధించాలన్నారు. అన్ని రంగాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమైక్యంగా కృషి చేయాలని, జిల్లా అభివృద్ధి కోసం అన్నిఅంశాలపై దృష్టి సారిస్తామన్నారు. పెండింగ్ బిల్లులను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి విడుదల చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. తన నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ఎలా తీసుకుంటానో అలాగే శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధికి చొరవ చూపుతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమా వేశంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ,చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపి బి.కె. పార్థసారథి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్. రాజు, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిబంధనలు ఉల్లంఘించిన అంబటి

### జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను మరింత కాపాడుతామని అధికార కూటమి ప్రభుత్వం గట్టిగా ప్రకటించిన నేపథ్యంలో వైసిపి నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు ఏకంగా జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి స్వామివారిని దర్శించుకోవడం విమర్శలకు తావిచ్చింది. ఆదివారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అంబటి రాంబాబు సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోపలకు సాధారణంగా రాజకీయ పార్టీల జెండాలు,చిహ్నాలు,స్టిక్కర్లతోఉన్న వారిని, వస్తువులను తిరుమలకు అనుమతించరు. ఆలయంలోనికి అస్సలు పంపరు. అలాంటిది వైసిపి నేత కావడంతో టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది కూడా వైకుంఠమ్ 1 క్యాకాంప్లెక్స్‌లో ఈయన ధరించిన చొక్కాపై జగన్ బొమ్మ ఉన్నప్పటికీ అనుమతించారు. తిరుమలలో, టిటిడిలో ఇప్పటికీ గత ప్రభుత్వంతో అనుకూలంగా వ్యవహరించిన, వైసిపికి



అభిమానులుగా ఉన్న ఉద్యోగులు, అధికారులు విధుల్లో అదే హోదాల్లో కొనసాగుతున్నారు. అయినా టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అంబటి రాంబాబు జగన్ స్టిక్కర్‌తో ఉన్న చొక్కాధరించి రావడంతో ఇప్పుడు సంచలనంగా మారింది. మరీ ఈ నిబంధనలు ఉల్లంఘించడంపై టిటిడి అధికారులు, ప్రభుత్వం ఎవరిపై వేటు వేస్తుందో చూడాల్సిందే. మరీ వైసిపి నేత వ్యవహారంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# షార్‌లో అధికార భాష హిందీ డైమండ్ జూబ్లీ వేడుకలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 4 ప్రభాతవార్త:** భారత అధికార భాష డైమండ్ జూబ్లీ ఇయర్‌గా జరుపుకుంటున్న నేపథ్యంలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోను తొలి కార్యక్రమాలు చేపట్టారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాలు ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటిదాకా 1949 నుంచి ప్రతి సెప్టెంబర్ 14ను హిందీ దేగా జరుపుకుంటూ ఈ సం వత్సరానికి 75 సంవత్సరాలు పూర్తయ్యాయని ఈ సందర్భంగా చెప్పారు. సోమవారం డాక్టర్ బ్రహ్మప్రకాష్ హాల్లో జరిగిన కార్యక్రమంలో అంతకుముందు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు షార్ డైరెక్టర్, ఇతర శాస్త్రవేత్తలు బహు మతులు అందజేశారు. హిందీ మాగజైన్ ప్రజ్వల్-2024 సంచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, ఇస్రో ఉద్యోగులు, స్టుడెంట్లు పాల్గొన్నారు.

# వారాంతంలో సామాన్యభక్తుల దర్శనానికి ప్రాధాన్యత

### 1.72లక్షలమందికి సంతృప్తి దర్శనం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు..వారాంతం కలసి వచ్చినా రెండురోజులు పూర్తి స్థాయిలో సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధాన్యతనిచ్చింది. ఇప్పటికే తిరుమలలో సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, అవసరమైన కనీ సేవలందిస్తున్న టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులు భక్తులనుండి అభినందనలు అందుకుంటున్నారు. తాజాగా గత శని,ఆదివారాల్లో అత్యధికంగా తిరుమలకు భక్తులు వచ్చారు. వీరికి సర్వదర్శనంలో స్వామివారిని సాఫీగా దర్శించుకునే వెసలుబాటు కల్పించారు. శనివారం 88,076మంది భక్తులు, ఆదివారం 84,489 మంది భక్తులు రెండు రోజులు 1,72,565



మంది స్వామివారిని దర్శించుకునేలా టిటిడి చర్యలు చేపట్టింది. భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండే సమయం తగ్గింది. శ్రీవారి సేవకుల సహకారంతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు కల్పించారు.

# స్వర్ణాంధ్ర సాధనలో కేంద్ర ప్రాయోజిత పథకాలు అనుసంధానం

### 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్‌పర్సన్ లంకా దినకర్

**సచివాలయం,నవంబరు 4,ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర పాలనలో కేంద్ర ప్రాయోజిత పదకాలను అనుసంధానం చేస్తూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్‌పర్సన్ లంకా దినకర్ తెలిపారు.కేంద్ర ప్రాయోజిత పథకాలైన జల్ జీవన్ మిషన్,ఉపాధీ హామీ,పిఎం అవాస్ యోజన,తదితర పథకాలను పెద్దఎత్తున రాష్ట్రంలో అమలు పరేచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే నీతిఆయోగ్ 17స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగునంగా స్వర్ణాంధ్ర 2047విజన్ లక్ష్యాల సాధన దిశగా 20సూత్రాల కార్యక్రమం అమలుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.అందుకు అనుగుణంగా సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించడం జరిగిందన్నారు.జల్ జీవన్ మిషన్,ఉపాధీహామీ,పిఎం ఆవాస్ యోజన, జాతీయ ఆహార భద్రత,నేషనల్ గోకుల్ మిషన్, ప్రజారోగ్యం, మహిళ మరియు శిశు సంక్షేమం, పేదరిక నిర్మూల శాఖాధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. 2019-24 మధ్య కాలంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పోలవరంతో సహ ఏప్రాజెక్టు అడుగు ముందుకు పడలేదని,ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ అధ్వానంగా మార్చారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే గత ప్రభుత్వం జాతికి అంకితం చేసిందన్నారు.క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని నివేదిక రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సంబంధిత మంత్రులు బృందానికి సమర్పించడం జరిగిందన్నారు.




CSB Bank
Trusted Heritage Smart Future

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://csbgold.auctiontiger.net on 11th November 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs."

| S. No | Account Name | Client ID | No. of Acc. | BAL OUTSTANDING AS ON DATE 1.11.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | VIZIANAGARAM | | | | |
| 1 | AKKIVARAPU RADHA | 7905289 | 2 | 279814.02 | 54.3 |
| 2 | BONI SUDHAKAR | 4433943 | 1 | 589720.97 | 115.8 |
| 3 | BOTSA HEMA LATHA | 4461818 | 1 | 49280.26 | 9.7 |
| 4 | BUTTAL VENKATESH | 4696033 | 1 | 43983.02 | 11.6 |
| 5 | BYPUREDDY SARAT KUMAR | 4828102 | 1 | 102599.44 | 19.9 |
| 6 | DODLA LALITHA | 7591954 | 2 | 1253073.6 | 231.6 |
| 7 | DUPPADA BHARGAV KUMAR | 7451422 | 3 | 818643.11 | 157.2 |
| 8 | GOVINDU VENKATA LAXMI NARASINGA RAO | 4689808 | 2 | 283534.22 | 56.1 |
| 9 | KALIVARAPU DEVI | 4843887 | 1 | 204678.79 | 41.2 |
| 10 | KALIVARAPU RAJU | 7402548 | 1 | 110758.94 | 22.9 |
| 11 | KARUMAJJI SANGEETHA | 4487002 | 2 | 85004.52 | 16.3 |
| 12 | KOTTESU MADHAVA | 7901569 | 1 | 348894.66 | 73.3 |
| 13 | MANDA PARAMESWARA RAO | 4538558 | 2 | 146472.61 | 28.1 |
| 14 | MUDARAGADDA SRINIVASARAO | 4404522 | 1 | 1467903.6 | 282.6 |
| 15 | MUTCHARLA HEMANTH | 4834534 | 2 | 180853.45 | 34.7 |
| 16 | P BHASKARA RAO | 7893734 | 2 | 532720.78 | 104.7 |
| 17 | RAVUPALLI VARUN KUMAR | 7463118 | 1 | 708698.25 | 134.4 |
| 18 | TALABATTULA ARUNA | 7755622 | 1 | 416903.26 | 90.2 |
| 19 | VAZRAPU KOVIDH | 7646027 | 1 | 465845.71 | 92.6 |
| 20 | YELLANKI PAVAN KALYAN | 4417176 | 2 | 109168.98 | 21.7 |
| | RAJAM | | | | |
| 21 | AGETI APPANNA | 4509910 | 4 | 512916.64 | 97.2 |
| 22 | AMITI SIMMANNADORA | 7614936 | 1 | 66621.57 | 12.6 |
| 23 | BONUMADDI SRINIVASARAO | 4473522 | 2 | 205691.51 | 37.99 |
| 24 | CHINNI RAMBABU | 4498182 | 1 | 22195.22 | 5.72 |
| 25 | GANDRETI ESWARARAO | 7722122 | 1 | 921237.36 | 176.6 |
| 26 | GANTA DAMODHARARAO | 4379368 | 2 | 226561.15 | 41.38 |
| 27 | GORLE NAVEEN KUMAR | 4824289 | 3 | 348508.88 | 66.22 |
| 28 | KORIKANA SOWJANYA | 7910066 | 3 | 595211.54 | 113.33 |
| 29 | KOTTA JAGANNADHA SWAMY | 4722938 | 1 | 79559.26 | 15.15 |
| 30 | LOCHARLA LAXMI | 4838323 | 2 | 287513.56 | 53.65 |
| 31 | MEESALA GOWRI | 4834018 | 3 | 190374.8 | 36.28 |
| 32 | MEESALA LAKSHMI | 7373948 | 1 | 213071.56 | 40.75 |
| 33 | MUGADA SRINU | 4642907 | 1 | 44522.41 | 8.4 |
| 34 | NAGALLA RAMBABU | 4705377 | 1 | 83077.41 | 20.8 |
| 35 | NAGAVAMSAM USHA | 4837137 | 1 | 27852.63 | 5.34 |
| 36 | PADATAPU KISHORE | 4831521 | 1 | 19008.85 | 3.6 |
| 37 | PATINA GOWRISWARI | 7555766 | 2 | 644113.76 | 119.23 |
| 38 | ROUTU DILLIESWARA RAO | 4831994 | 1 | 82370.29 | 15.53 |
| 39 | SALLA CHANDRAKALA | 4589539 | 1 | 66812.61 | 28.02 |
| 40 | SAMATAM SATEESH | 4733077 | 1 | 109302.28 | 25.35 |
| 41 | SANCHANA ESWARARAO | 4832796 | 1 | 27914.29 | 5.3 |
| 42 | SUNKARA DHANUJAYA RAO | 7733801 | 2 | 445231.9 | 84.04 |
| 43 | VURLANKULA RAMANAMMA | 4832127 | 1 | 82922.31 | 17.68 |
| 44 | YERRA SANTHI | 4824654 | 2 | 89468.1 | 16.95 |
| | SALUR | | | | |
| 45 | AKKIVARAPU VIJAY KUMAR | 4819928 | 1 | 27986.27 | 5.5 |
| 46 | APPALAMMA MAJJI | 4831601 | 1 | 128358.94 | 26.7 |
| 47 | BOWAM VIJAYA SAI SIVA RAMA KRISHNA | 4837038 | 4 | 291108.73 | 56.9 |
| 48 | BOTTA SATYANARAYANA | 4667711 | 1 | 16598.46 | 3.8 |
| 49 | BUSA GOVINDA RAO | 4388789 | 1 | 25440.29 | 5 |
| 50 | KALINGAPATNAM APPAYYAMMA | 4826144 | 2 | 283174.8 | 55.1 |
| 51 | KONADA SANDHYA RANI | 7421247 | 1 | 206921.3 | 39.2 |
| 52 | MADENA JYOTHSNA | 4560981 | 1 | 26019.94 | 5.1 |
| 53 | MANGALASETTI BALARAM | 4340486 | 1 | 25075.98 | 5.2 |
| 54 | MEESALA NARAYANARAO | 4561404 | 1 | 178570.19 | 34.2 |
| 55 | NALLA SANTOSHI | 4823771 | 1 | 52450.82 | 11.2 |
| 56 | ROWTHU USHA RANI | 4825943 | 1 | 19741.1 | 4.2 |
| 57 | SRIKAKULAPU JHANSI | 4420854 | 1 | 215207.62 | 41.4 |
| 58 | SUVVANA CHINNA | 4569601 | 2 | 226369.79 | 43.1 |
| 59 | TADELA ESWARARAO | 4712113 | 1 | 30837.43 | 7.6 |
| | S KOTA | | | | |
| 60 | AMBATI NAGAVENDRA RAO | 7879469 | 3 | 1027133.4 | 189.1 |
| 61 | BADNAINI GOUREESWARI | 4847192 | 1 | 31489.85 | 6.1 |
| 62 | CHOKKAKULA SURYANARAYANA | 4838786 | 2 | 364770.57 | 69.4 |
| 63 | DUMBARI BANGARAMMA | 4492198 | 1 | 90752.91 | 17.2 |
| 64 | GARA VENKATARAO | 4629149 | 3 | 633876.83 | 119.1 |
| 65 | KAKINADA SURENDRA KUMAR | 4510528 | 2 | 152373.48 | 28.7 |
| 66 | KARRI MANISHA | 7894803 | 1 | 811027.21 | 156.1 |
| 67 | KARRI SAGAR NARESH | 4836385 | 1 | 81720.77 | 15.8 |
| 68 | MANDA BHASKARARAO | 7413522 | 7 | 1953403.6 | 361.7 |
| 69 | PALLI APPALANAIDU | 7356803 | 1 | 179781.06 | 35.1 |
| 70 | PALLI LAXMI | 7486053 | 1 | 556829.6 | 105.9 |
| 71 | PASAGADA RAJU | 7453454 | 2 | 109947.61 | 20.9 |
| 72 | PODUGU SRINU | 4725330 | 1 | 74808.92 | 14.2 |
| 73 | RAVADA YERNIBABU | 4660164 | 1 | 56764.39 | 15.4 |
| 74 | SETTY BALAKRISHNA | 4837306 | 1 | 153423.38 | 32.3 |
| 75 | SIRIKI NARESH | 7903870 | 1 | 392208.91 | 74.9 |
| 76 | SUNKARI SAIKIRAN | 4825377 | 1 | 59276.4 | 11.6 |
| 77 | VECHALAPU PRAKASA RAO | 4457447 | 1 | 163642.05 | 32 |
| 78 | YELLANKI ESWARA RAO | 4554394 | 2 | 807465.59 | 149.3 |
| | KOTHAVALASA | | | | |
| 79 | DODDI SRINIVAS | 7895959 | 1 | 413772.41 | 80.3 |
| 80 | EROTHU THARAKA GOWRI SIVAJI | 4443985 | 2 | 2405907.8 | 464.9 |
| 81 | GANREDDY ATCHUMNAIDU | 4844499 | 1 | 210284.48 | 40.9 |
| 82 | GATTU MANASA | 4705472 | 1 | 109912.49 | 28.8 |
| 83 | KATIPALLI PARVATHI | 7734477 | 2 | 133487.42 | 29.2 |
| 84 | KOMMINENI RAMU | 4406205 | 1 | 2771804.5 | 537.4 |
| 85 | PULAMARASETTI VENKATA LAKSHMI | 7400174 | 2 | 3897392.3 | 790.3 |
| 86 | RONGALI VENKATARAO | 4834643 | 1 | 52302.86 | 10 |
| 87 | SASANAPURI CHANDRAKUMARI | 7495427 | 1 | 243717.05 | 46.4 |
| 88 | SEREDDI KALYANI | 4825113 | 1 | 54558.23 | 10.5 |
| 89 | SWAYAMPAKALA RAMU | 4518382 | 1 | 55529.41 | 10.5 |
| | SRIKAKULAM | | | | |
| 90 | ARJI ESWARARAO | 4822613 | 2 | 184136.34 | 36.75 |
| 91 | GADILI SINDHUJA | 4523816 | 5 | 583651.79 | 109.3 |
| 92 | GUDIVADA SARATH KUMAR | 4548087 | 2 | 174385.98 | 33.3 |
| 93 | KOLIPAKA KANAKA | 4586992 | 1 | 105956.45 | 23.2 |
| 94 | MALIPEDDI SRINIVASARAO | 7532482 | 2 | 1659827.5 | 335.84 |
| 95 | MOVILI DHANALAXMI | 7541853 | 2 | 679361.71 | 135 |
| 96 | MUNGI SURESH | 4814395 | 1 | 205398.34 | 38.7 |
| 97 | PAPPALA VENKATESH | 4519158 | 1 | 60726.34 | 15.95 |
| 98 | SADHU MOHANA RAO | 4409491 | 2 | 537182.78 | 98.9 |
| 99 | SAMBARA DIVYA | 4495572 | 1 | 69109.27 | 22.2 |
| 100 | T MEENAKSHI | 4833218 | 1 | 213180.86 | 45.45 |
| | SOMPETA | | | | |
| 101 | ADURU ASHOK | 4657161 | 1 | 55644.65 | 10.6 |
| 102 | ALETI GEETA RANI | 4705579 | 1 | 213196.42 | 54.5 |
| 103 | BENDALAM SANGEETA | 7605747 | 3 | 587285.43 | 115.3 |
| 104 | BODDA RAJU | 7756949 | 2 | 986696.22 | 192 |
| 105 | BURJI MALLESWARARAO | 4834566 | 1 | 171100.18 | 32.5 |
| 106 | CHIKATI VENUBABU | 4617965 | 1 | 142595.38 | 27.5 |
| 107 | KALLA KRISHNA RAO | 4585928 | 3 | 152792.39 | 43.3 |
| 108 | KORIKANA NARESH KUMAR | 7793434 | 1 | 23260.74 | 6.2 |
| 109 | MAMIDI DHARMA RAJU | 4596775 | 4 | 736325.63 | 143.5 |
| 110 | PRAMEELA ROWLO | 4839879 | 1 | 168099.27 | 32 |
| 111 | PUDIYA RAMACHANDRA | 4664291 | 1 | 24689.7 | 4.8 |
| 112 | SINDHU KALYAN | 4697933 | 2 | 72133.36 | 16.6 |
| 113 | UNKILI SUMITRA | 7645824 | 7 | 679221.85 | 154 |
| | AMADAVALASA | | | | |
| 114 | ARAVALA VYKUNTA RAO | 4502679 | 2 | 210578.2 | 39.95 |
| 115 | GANGULA RAJASHEKAR | 4833635 | 1 | 103043.35 | 19.45 |
| 116 | GEDELA PRASADHA RAO | 4558550 | 1 | 117211.03 | 22.2 |
| 117 | KOLA RAMESH | 7897622 | 3 | 623190.48 | 117.6 |
| 118 | KONADA RAMESH | 4590661 | 1 | 91932.59 | 18.5 |
| 119 | KUPPILI RAJINI | 4845005 | 2 | 56891.18 | 11.17 |
| 120 | LABBA VENKATA RAMANA | 4528624 | 3 | 181629.07 | 35.05 |
| 121 | NAGIREDDY LAXMANA RAO | 4830265 | 1 | 35667.3 | 7.4 |
| 122 | PONDURU RAMARAJU | 4714224 | 1 | 53889.08 | 17 |
| 123 | SANKU TEJA | 7892261 | 1 | 31253.4 | 5.97 |
| | THEKKALI | | | | |
| 124 | AKKURADA LAKSHMANARAO | 7621944 | 1 | 116961.15 | 22.4 |
| 125 | BODDA GOUTHAMI | 4660154 | 1 | 137227.39 | 26.3 |
| 126 | GOUDU SARADHI | 7897487 | 1 | 655900.08 | 125.2 |
| 127 | GUVVADA RAJESH | 4674432 | 1 | 20974.96 | 5.2 |
| 128 | INTI VASUDEVARAO | 4566461 | 1 | 23757.75 | 5 |
| 129 | MAHANTI VISHNU KUMAR | 7649866 | 1 | 546394.87 | 106.3 |
| 130 | PONDARA SRINIVASARAO | 7674427 | 6 | 2400335 | 587.3 |
| 131 | SUVVARI KALYANI | 4662737 | 5 | 844791.21 | 159.4 |
| | BOBBILI | | | | |
| 132 | BANGARI PADMA | 4795001 | 3 | 448919.57 | 83.52 |
| 133 | MAJJI RADHA | 7835829 | 1 | 57905.55 | 12.86 |
| 134 | PAPPALA AADINARAYA | 4687749 | 2 | 684677.52 | 129.78 |
| 135 | PERUMALA SIMHACHALAM | 4822946 | 2 | 71293.17 | 13.16 |
| 136 | SANAPATI ESWARRAO | 7664494 | 2 | 101642 | 18.86 |
| 137 | SIRIVURI UMA SHANKAR VARMA | 7867157 | 2 | 1152572.7 | 212.51 |
| | PARVATHIPURAM | | | | |
| 138 | GUNTIREDDI SIMHAGIRINAIDU | 4827174 | 1 | 50763.61 | 9.9 |
| 139 | MANTRAPUDI SURESH | 4845702 | 1 | 112032.18 | 21.3 |
| 140 | SINGUMAHANTHI JANSIRANI | 4643851 | 2 | 60629.49 | 11.5 |
| | GAJAPATHINAGARAM | | | | |
| 141 | BADNANA RAMANA | 4683517 | 2 | 164249.94 | 31.3 |
| 142 | GANDRETI VENKATARAO | 4815864 | 4 | 1268206.7 | 250.3 |
| 143 | GOVINDARAO TADDI | 7801165 | 1 | 22247.25 | 4.5 |
| 144 | GURALA UMAMADHAVI | 4826950 | 1 | 208505.79 | 40.3 |
| 145 | LENKA SATYAVATHI | 4720038 | 5 | 695325.2 | 139.4 |
| 146 | MEESALA RAJU | 4675521 | 1 | 22561.66 | 5.4 |
| | NARASANNAPETA | | | | |
| 147 | DANTHINA JAYARAM | 4838777 | 1 | 31121.08 | 6 |
| 148 | DUMPA PARVATHI | 4793212 | 2 | 222410.89 | 42.38 |
| 149 | PITTA SRINIVASARAO | 4657523 | 3 | 201435.68 | 37.05 |
| 150 | POTNURU RAMBABU | 4837110 | 1 | 13201.67 | 2.73 |
| 151 | RAVADA SATEESH KUMAR | 4780469 | 3 | 543088.97 | 101.5 |
| 152 | SONDI CHIRANJEEVI | 4845096 | 3 | 194459.94 | 36.7 |
| 153 | YALAMANCHI SRINIVASA RAO | 4686360 | 1 | 30711.94 | 5.9 |
| 154 | BARAKALA CHAMANTHI | 4834451 | 1 | 14398.54 | 3.2 |
| 155 | GAJJANA PREM KUMAR | 4845585 | 1 | 152075.55 | 28.9 |
| 156 | MUNGI SURESH | 4814395 | 2 | 129393.15 | 24.3 |
| 157 | PONNADA RAVI | 7759091 | 1 | 334445.95 | 62 |
| 158 | RAVADA APPARAO | 4772733 | 3 | 72522.76 | 14.7 |
| 159 | SANAPALA NARAYANA MURTHY | 4846762 | 2 | 144359.34 | 27.6 |
| | PALASA | | | | |
| 160 | AMBATI PRAVEEN | 7847376 | 2 | 816190.13 | 163.7 |
| 161 | BHUKTA JAGADEESH | 4834973 | 3 | 220718.22 | 42.5 |
| 162 | BURJI MALLESWARARAO | 4834566 | 1 | 31072.72 | 5.7 |
| 163 | JAMI NARESH KUMAR | 4830507 | 4 | 258610.36 | 49.3 |
| 164 | KORLAPU RAJU | 4844138 | 1 | 21925.68 | 5 |
| 165 | SIRAPU VICKY | 4740916 | 4 | 811160.05 | 150 |
| 166 | UDAY DEEPAK PANDA | 7759929 | 1 | 1106225.1 | 223.5 |
| | NELLIMARLA | | | | |
| 167 | APPALARAJU THONING | 4847363 | 1 | 124785.23 | 24.18 |
| 168 | BAMMIDI NARESH | 4827513 | 2 | 105701.24 | 20.3 |
| 169 | IPPILI RAMANAMURTHI | 4824666 | 1 | 27896.95 | 5.9 |
| 170 | JOGA PRASAD | 4823763 | 2 | 137196.88 | 26.14 |
| 171 | KAALLURI VENKATA PAVAN BASKAR | 4706839 | 1 | 30598.89 | 5.8 |
| 172 | LAKSHMIKANTHA NADIPALLI | 4777482 | 2 | 83142.65 | 15.57 |
| 173 | LOGISA URMILA | 4834933 | 1 | 20947.48 | 4 |
| 174 | MAJJI SHANTOSHI | 4840174 | 1 | 142974.18 | 27.44 |
| 175 | NIRANJAN KUMAR GANDRETI | 4838805 | 4 | 166275.74 | 33.12 |
| 176 | PAPAYYAMMA THONING | 4822643 | 1 | 20023.17 | 4.73 |
| | GARA | | | | |
| 177 | GARIKIPETA RAJARAO | 4819921 | 1 | 13771.38 | 2.83 |
| 178 | KATAKANA RAJ KUMAR | 4590951 | 2 | 60989.71 | 12.11 |
| 179 | SARIPALLI AMANI | 4831148 | 1 | 44634.39 | 8.49 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 5 NOVEMBER 2024

5-11Pg6exHMNWJQE.qxd:5-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





ఆలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

## కార్తీక మాసం.. భక్తులతో ఆలయం కిటకిట

### శివరాత్రిని మరపించిన భక్తజనం

**శ్రీకాళహస్తి, నవంబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయం కార్తిక మాసం మొదటి సోమవారం భక్త జనంతో కిట కిట లాడింది. ఆలయం తరఫున దీపాలు వెలిగించుటకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఏడాది మహిళలు దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు. అలాగే ప్రతినిత్యం సాంస్కృతిక కార్యక్ర మాల నిర్వహణకు షెడ్డును ఏర్పాటు చేసారు. కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ఆవరణ శివనామస్మరణతో దద్ద రిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. దీపాల వెలిగింపుతో పునీతమైంది. సోమవారం ఆకాశం మేఘావృతం అయినా సన్నగా వర్షం కురుస్తున్నా శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్తజనం సువర్ణముఖిలో స్నాన మాచ రించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అను మతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఇఓ టి.బాపిరెడ్డి ప్రతి గంటకు ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

## సమస్యల పరిష్కారమే అజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్

### కష్టాల్లో ఉన్నవారి కన్నీరు తుడుస్తున్న మంత్రి లోకేష్

### కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 45 ప్రజా దర్బార్‌ల నిర్వహణ

### ప్రజల నుండి 4,753 విజ్ఞప్తులు స్వీకరణ



**మంగళగిరి,నవంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా...అనుకోని ఆపద ఎదురైనా మొదటగా గుర్తుకువచ్చేది విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో చేపడుతున్న ప్రజాదర్బార్ ఇక్కడకు వస్తేచాలు తమ సమస్యలకు కన్నీళ్ళకు పరిష్కాంర లభించినట్లేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. మంత్రి లోకేష్‌కు తమ గోడు వినిపిస్తే...ఆలకించి అండగా నిలుస్తారని గట్టిగా నమ్ముతున్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక ఎజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది.

**ఇప్పటివరకు 2,219సమస్యలకు పరిష్కారం:** ప్రజా దర్బార్ ద్వారా ఇప్పటివరకు 4,753విజ్ఞప్తులు స్వీకరించారు. 2,219సమస్యలకు మంత్రి లోకేష్ ప్రజాదరా ్బర్ పరిష్కారం చూపింది. విజ్ఞప్తుల్లో సగానికి పైగా భూవివాదాలు, హోంశాఖకు సంబంధించిన సమస్యలే ఉన్నాయి. తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పాఠశాల విద్య, ఇళ్ళ నిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన విజ్ఞప్తులు ఉన్నాయి. గతంలో కష్టాలు చెప్పుకుందామని తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుకున్న బాధితులను నిర్ధాక్షిణ్యంగా బయటకు గెంటేసిన పరిస్థితి గేటుకూడా తాకనివ్వలేదు. ఐదేళ్ళలో ఏనాడు ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌లోకి రానివ్వలేదు. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేశారు. బారికేడ్లు పరదాలతో ప్రజలను నిలువరించారు. దీంతో ప్రజాగ్రహానికి గురై వైసీపీ భారీ ఓటమిని చవిచూసింది. ఈ ఐదేళ్ళలో తాముపడిన బాధలు చెప్పుకునేందుకు ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసానికి ఉద యం నుంచే బారులు తీరుతు న్నారు. వారిపట్ల ఎలాంటి ఆంక్షలు, సెక్యూరిటీ నిబంధనలు లేవు.

**ప్రజలను స్వయంగా కలుసుకొని విజ్ఞప్తుల స్వీకరణ**

తుఫాన్లను సైతం లెక్కచేయకుండా సమస్యల పరిష్కారం కోసం బాధితులు ప్రజాదర్బార్ కు తరలివస్తున్నారు. ప్రజలకోసం తమ ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. ప్రజాదర్బార్‌కు ఉదయం 8నుంచి 10గంటల వరకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఉండవల్లి నివాసంలోనే కాకుండా జిల్లాల పర్యటనలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి అక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ప్రజా దర్బార్ సిబ్బందితో ప్రతి 15రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల వారీగా వచ్చిన సమస్యలు ఎన్ని పరిష్కారం చేయగలిగాం అనే వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. స ్వయంగా తానేమంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతి కెబినెట్ సమావేశంలో అప్ప టివరకు తానుస్వీకరించిన విజ ్ఞప్తులను మంత్రు లకు అందజేస్తున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిబ్బంది సంబంధిత శాఖలతో నిరంతరం సం ప్రదింపులు జరుపుతున్నారు.



ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి ఘనస్వాగతం పలుకుతున్న అక్కడి తెలుగువారు.

## సిడ్నీలో స్పీకరు అయ్యన్నపాత్రుడుకి ఘనస్వాగతం

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కి ఘనస్వాగతం లభించింది. ఆదివారం అర్థరాత్రి ఆయన సిడ్నీ నగరానికి చేరుకున్నారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ అతిథ్యంగా ఏర్పాటుచేసిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజులు జరుగనుంది. ఈ కాన్ఫరెపన్స్‌లో పాల్గొనడానికి ఆయన అక్కడికి వెళ్లారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో పాటు ఆయన కుమారుడు చింతకాయల రాజేష్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శిప్రసన్నకుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు. ఆయన సిడ్నీ అందర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్పీకర్ అర్థరాత్రి వచ్చినప్పటికి , పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు హాజరై ఘన స్వాగతం పలికారు.

## నలుగురిని బలి తీసుకున్న 'ఫ్లెక్సీ' వివాదం

### వివాదాస్పదంగా మారిన కలెక్టర్ వ్యాఖ్యలు



మృతులు బొల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ, పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ (ఫైల్)

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 4, ప్రభాతవార్త:** రెండు సామాజిక వర్గాలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీల కారణంగా, ఒక వర్గం వారు ఫ్లెక్సీ ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై నలుగురు యువకులు మృతి చెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సోమవారం తెల్ల ్లవారుజామున చోటు చేసుకుంది. తాడిపర్రు గ్రామంలో గత 19 నెలలుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహవిష్కరణ వివాదం రెండు సామాజిక వర్గాల మధ్య ఆరని చిచ్చుగా మారింది. గత వారం క్రితం కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సమస్యను చక్కదిద్ది ఒక పరిష్కారం చూపించారు. సదరు పాపన్న గౌడ్ విగ్రహం ప్రస్తుతం ఉన్న చోటు నుండి వేరొక చోటకి తరలించి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సూచనల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించి మరొక ప్రదేశంలో నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. సోమవారం అట్టహాసంగా విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి గౌడ సామాజిక వర్గానికి చెందిన నేతలు, ప్రముఖ సినీ నటుడు సుమన్ కార్యక్రమానికి హాజరవు తున్నారు.

విగ్రహ ఏర్పాటు సందర్భంగా చేసిన ఫ్లెక్సీలను, కార్యక్రమం అయిన వెంటనే తొలగి స్తామనే షరతుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మరో సామాజిక వర్గానికి చెందిన యువకులు ఆ సందర్భంగా గ్రామంలో ఆంక్షలు ఉన్నప్పటికీ వారి నేతకు సంబంధించిన 25 అడుగుల భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. 'ఎవడ్రా మనల్ని ఆపేది' అనే శీర్షికను ప్రత్యర్థులు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీపై ముద్రించారు. ఇది చూసి గౌడ సామాజిక వర్గానికి చెందిన యువకులు కౌంటర్‌గా 25 అడుగుల సరా ్దర్ సర్వాయి పాపన్న గౌడ్ కటౌట్ ఏర్పాటు చేసి 'మేమేరా మిమ్మల్ని ఆపేదంటూ' టాగ్ లేని ఇచ్చారు. ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేసే క్రమంలో 11 కెవి కరెంట్ లైన్ కటౌట్‌కు తగిలి విద్యుత్ షాక్‌కు గురవ్వడంతో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మృతి చెందిన వారిలో బొల్లా వీర్రాజు (26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ (20) మృతి చెందగా కోమటి అనంతరావు (38), తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు.


**వివాదాస్పదంగా మారిన కలెక్టర్ వ్యాఖ్యలు:** జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంఘటన స్థలాన్ని పరిశీలించేందుకు తాడిపర్రు వచ్చారు. గ్రామంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చూసి ఆమె సీరియస్ అయ్యారు. ఫ్లెక్సీలను వెంటనే తొలగించి అరగంటలో తనకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. చనిపోయిన వ్యక్తులకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రభుత్వం ప్రకటించినట్లు తెలియజేశారు.

ఇంతలో గ్రామస్థులు ఒకరు సంఘటన జరగడానికి గల కారణాన్ని వివరించే క్రమంలో ఉద్దేశపూర్వకంగా అవతలి వర్గం వారు ఎటువంటి సందర్భం లేకుండా ఎవడ్రా మమ్మల్ని ఆపేదని విధంగా 25 అడుగుల ఎత్తున భారీ కటౌట్ ఏర్పాటు చేశారని, అదిచూసి ఆవేశపడిన తమ కుర్రాళ్ళు తమకు తెలియకుండా కౌంటర్‌గా మరో కౌటౌట్ ఏర్పాటు చేసే ప్రయత్నంలో మృత్యువాత పడా ్డరని చెప్పే ప్రయత్నం చేస్తుండగా, కలెక్టర్ కలుగజేసుకుని వాళ్ల ఫ్లెక్సీల మీకు సమస్య ఏంటి, మీరెందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించడంతో గ్రామస్థులు ఒక్కసారిగా వాళ్లు ఫ్లెక్సీ పెడితే సమస్య కాదు, మేము పెడితే సమస్య అంటూ కలెక్టర్‌ని నిర్బం దించే ప్రయత్నం చేశారు.

ఇంతలో పోలీసులు కలుగజేసుకుని గ్రామస్థుల్ని అడ్డు తొలగించడంతో కలెక్టర్ అక్కడ నుంచి వెళ్లిపోయారు. మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో ఆ ఫ్లెక్సీ పెట్ట ్డం వల్లనే తమ వారు మృతి చెందారని, ఫ్లెక్సీ పెట్టి ్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద దీక్షకు దిగారు.

**సమస్యను చక్కదిద్దిన మాజీ ఎమ్మెల్యే శేషారావు..**

ఆవేశంతో యువకులు గ్రామంలో ఉన్న ఫ్లెక్సీలు చింపేయడంతో యువకులను నచ్చ జెప్పడానికి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు శతవిధాల ప్రయత్నం చేసి, యువకులను శాంతింపజేశారు. ప్రస్తుతానికి సమస్య సద్దుమణిగినా గ్రామంలో శాంతియుత వాతావరణం ఎప్పటికీ వస్తుందో అంటూ గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.



ఆప్కాబ్ ఉద్యోగుల తరపున సీఎం చంద్రబాబుకు విరాళం అందిస్తున్న అచ్చెన్నాయుడు

## వరద బాధితులకు రూ.1.16కోట్లు విరాళం అందించిన ఆప్కాబ్

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల కోసం ఆప్కాబ్ రూ.1.16కోట్లు విరాళాన్ని అందించింది. వ్యవసాయశాఖామంత్రి కింజరపు అచ్చెన్న నాయుడు ఆ మొత్తానికి చెక్కును సీఎం చంద్రబాబు నాయుడికి స్వయంగా అందించారు. దీంతోపాటు ఆప్కాబ్ ఉద్యోగులు రూ. 8,06, 597లు విరాళాన్ని సమకూర్చారు.

ఈ మొత్తాన్ని అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు అందించారు. సహకారశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ బాబు, ఆప్కాబ్ ఎండీ డాక్టర్ పీఎస్ రెడ్డి, సీజీఎం లు ఎన్, వెంకటరత్నం, రామచంద్రయ్య, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులు

### శ్రీమల్లేశ్వరస్వామివారి ఆలయంలో అన్నప్రసాద వితరణ



పొన్నం ప్రభాకర్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న కెఎస్.రామారావు, భవానీ దీక్షల కరపత్రం ఆవిష్కరిస్తున్న కమిషనర్ సత్యనారాయణ తదితరులు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 4, ప్రభాతవార్త :** ఈనెల 6వ తేదీ దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు సోమవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ. ఇఓ కెఎస్ రామారావు కార్యక్రమంలో ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**దుర్గమ్మవారి సేవలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ :** దుర్గమ్మను సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం ఇఓ కెఎస్ రామారావు అందజేశారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు.

**దుర్గమ్మకు గాన నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం సాయంత్రం కళావేదికపై శ్రీ వీణాధరి సంగీత శిక్షణాలయం వారిచే కర్నాటక సంగీతం వీనుల విందుగా అందించారు. శిక్షణాలయంకు చెందిన గురువులు సుసర్ల నందిని శ్రీనివాస్, నేతృత్వంలో శిష్యులు జిరాజేశ్వరి, ఎస్ తరుణిలు తమ గాన నీరాజనం సమర్పించారు.

విశ్వనాథ శరవణ్ సహా ముగ్గురు ఈ గానామృ తఝరికి మృదంగ సహకారం అందించారు. ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ రత్నరాజుకళాకారులకు దుర్గమ్మ వారి ప్రసాదాలు, మెమొంటో అందించారు.

**శ్రీమల్లేశ్వర స్వామివారి ఆలయంలో అన్నప్రసాద వితరణ:**

దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో 2,500 మం దికి అన్నప్రసాద వితరణను దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రూ.10 లక్షల విరాళం

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని నిర్మాణానికి, అన్న క్యాంటీన్ నిర్వహణకు రాయచోటి నియోజకవర్గానికి చెందిని వ్యాపారస్తులు వర్తకులు సంఘాలవారు 10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. సంబంధిత చెక్‌లను అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవానా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అందజేశారు.



సీఎం చంద్రబాబు కి చెక్ అందజేసిన రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## కర్నూలులో ఎఎన్‌యు పరీక్షా కేంద్రం రద్దు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 4,ప్రభాతవార్త :** వర్సిటీ పరిధిలో కర్నూలు జిల్లాలో జరుగుతున్న దూరవిద్య పరీక్షా కేంద్రాలను ప్రత్యేక పరిశీలక బృందం సోమవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గూడూరు పట్టణంలో ఉన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల్లో యూనివర్సిటీ నిబం ధనలకు విరుద్ధంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. పరీక్ష నిర్వాహకులు పలు అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించడం జరి గింది. ఇదే అంశాన్ని వర్సిటీ దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ దృష్టికి తీసుకెళ ్ళగా అవకతవలకు పాల్పడిన సెంటర్‌ను దగ్గరలో ఉన ్న మరోక సెంటర్‌కు మార్చాలని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాలతో గూడూరు శ్రీశ్రీనివాస్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయడం జరిగింది. ఆ కేంద్రం పరీక్షలకు హాజ రవుతున్న విద్యార్థలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వర్సిటీ పరిధిలో 7వ తేది నుంచి జరిగే యూజి, పిజీ పరీక్షలను గూడూరు శ్రీశ్రీనివాస జూని యర్ కాలేజీ పరీక్షా కేంద్రాన్ని కర్నూలు పట్టణంలోని బి తాం డ్రపాడు ఎస్‌ఎల్‌ఎస్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమగ్ర మైన నివేదికను వర్సిటీ అధి కారులకు సమర్పించినట్లు పరీశీలక బృందం సభ్యులు తెలిపారు.



## వైఎస్సార్సీలో దిద్దుబాటు చర్యలు మొదలైందా?!

### ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీలో భారీ మార్పులు జరగబోతున్నాయా!

### నేడే వైఎస్సార్సీ ఇన్‌ఛార్జీల సమావేశం

**ఒంగోలు, ప్రభాతవార్త:** అనుభవం అయితే కానీ తత్వంబోధపడదని పెద్దలు అంటారు. వైసీపీలో ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉందని అంటున్నారు. ఎందుకంటే వైసీపీ ఇప్పుడు తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకుంటుంది. పూర్తిగా పోస్టుమార్టం చేస్తుంది. ఒక విధంగా చూస్తూ దిద్దుబాటు చర్యలకు దిగుతుంది. గతంలో చేసిన తప్పుడు ప్రయోగాలకు స్వస్తి అంటుంది. ఇంతకి వైసీపీ చేసింది ఏంటీ, ఏమి చేయబోతుంది అనేది ఇప్పుడు ప్రశ్నార్థకం. వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చింది. ఏకంగా 151 సీట్ల భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐదేళ్ల వైసీపీ అనుకున్నది అనుకున్నట్లే అయింది. దాంతో 2024 లో ఒక పెద్ద ప్రయోగం చేసింది. అది ఏంటంటే మొత్తం 80కి పైగా అసెంబ్లీ సీట్లలో కొత్త వాళ్ళని దించడం. ఆ కొత్త వారు ఎవరో కాదు వేరే నియోజకవర్గం నుంచి తెచ్చి అక్కడ వారిని పోటీకి పెట్టారు. అలా చూస్తే వారు పాత నియోజకవర్గం వదిలి ఎక్కడో విసిరిపారేసినట్లు ఉన్న కొత్త సీట్లోకి బదిలీ అయ్యారు. ఎన్నికల ముందు ఈ బదిలీలు అన్ని బెడిసికొట్టాయి. ఎవరికి పట్టు లేకుండా పోయింది. చివరికి ఘోరంగా ఓటమి పాలయ్యారు. 11సీట్లకే పరిమితం అయ్యారు. దీంతో వైసీపీ అధినాయకత్వం ఇప్పుడు మనసు మార్చుకుంది. పాత వారిని వారి సొంత నియోజకవర్గాలకు పంపిస్తుంది. 2019లో భారీ మెజార్టీతో గెలిచిన వారిని తిరిగి ఆయా సీట్లకు కట్టబెడుతుంది. వారు ఐదేళ్లగా పాతుకుపోయారు. కేడర్‌తో వారికి మంచి అనుభవం ఉంది. అందువల్ల వారికే మళ్లీ బాధ్యతలు అప్పగిస్తే వారు చక్కగా పని చేసుకోగలుగుతారని అది అంతిమంగా వైసీపీకి ఉపయోగపడుతుందని ఆలోచిస్తుంది. దాంతో పాత వారంతా చాలా సంతోషంగా ఉంటున్నారు. నిజానికి వైసీపీ అటు నుంచి ఇటు అంటూ టోటల్‌గా మార్చేసిన ఎవరు కూడా ఎన్నికల్లో ఓడిన తరువాత తమను బదిలీ చేసిన సీట్లల్లోకి వెళ్ళలేదు. దాంతో అక్కడ పార్టీ యాక్టివ్ పూర్తిగా ఆగిపోయింది. వైసీపీ జిల్లాలోని కొన్ని చోట్ల అధ్యక్షులను పెండింగ్‌లో పెట్టింది. ఇప్పుడు వారి పనితీరు బేరీజు వేసుకుని ఎన్నికల వేళ ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే అప్పుడు చూసుకో వచ్చన్నది హైకమాండ్ ఆలోచనగా ఉందంట. దీంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీలో భారీ మార్పులే జరగబోతున్నాయా ఆ దిశగా పార్టీ కసరత్తు జరుగుతుందా, ఎన్నికల టైంలో నియోజకవర్గం మారిన నేతలు కొత్త స్థానాలు మాకొద్దు బాబోయ్ అని మొత్తుకుంటున్నారని సమాచారం. జిల్లాలో ఎలాంటి మార్పులకు అవకాశం ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం మినహా మిగతా 12 చోట్ల 2024 ఎన్నికల్లో కొత్త అభ్యర్థులనే బరిలోకి దించింది వైసీపీ. కేవలం యర్రగొండపాలెం, దర్శి మాత్రమే గెలవగలిగింది. పార్టీ అధిష్టానం వ్యూహాలు వర్కౌట్ కాకపోవడంతో 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గాల్లో సైతం ఈసారి దారుణ పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ ఎన్నికల తరువాత జరిగిన పోస్టుమార్టంలో తప్పు తెలుసుకున్న అధిష్టానం దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లా అధ్యక్షుడిని మార్చిన అధిష్టానం ఇక నియోజకవర్గ ఇన్‌ఛార్జీలను మార్చాలనకుంటున్నట్లు సమాచారం. వికటించిన ప్రయోగాలన్నింటికి స్వస్తి చెప్పి తిరిగి నాయకులందరిని ఎవరి నియోజకవర్గాలకు వారిని పంపాలని అనుకుంటున్నారంటా పార్టీ పెద్దలు. ఈ క్రమంలోని ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, గిద్దలూరు, మార్కాపురం ఇన్‌ఛార్జీల మార్పు ఉండవచ్చని చెప్పుకుంటున్నారు. గత ఎన్నికల్లో సంతనూతలపాడు నుంచి పోటీ చేసి ఓడిన మాజీ మంత్రి మేరుగ నాగార్జునకు ఇటీవల బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన సొంత నియోజకవర్గం వేమూరుకు బదిలీ అవ్వవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఆయన అనుచరులు బాస్ ఇజ్ బ్యాక్ అంటూ వాట్సప్ పోస్టింగ్‌లు చేస్తుండటంతో వివాదస్పందంగా మారింది. బాధ్యతలు ఇవ్వకముందే అలా ఎలా చేస్తారంటూ వేమూరు వైసీపీ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు తీవ్ర అభ్యంతరం చేస్తున్నట్లు సమాచారం. బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మేరుగ నాగార్జున బాధ్యతలు స్వీకార కార్యక్రమంలోనే ఈ విషయాన్ని నేరుగా ప్రస్తావించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో మార్కాపురం నుంచి పోటీ చేసిన అన్నా రాంబాబు, గిద్దలూరు నుంచి పోటీ చేసిన కుందురు నాగార్జునరెడ్డి కూడా 2019 ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన స్థానాలకే రీబ్యాక్ అవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. మార్కాపురం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచిన నాగార్జునరెడ్డి గత ఎన్నికల్లో గిద్దలూరు నుంచి బరిలోకి దిగి స్వల్ప తేడాతో ఓడారు. ఫలితాల తరువాత అడపా దడపా గిద్దలూరు వెళ్తున్నా ఆయన మనసంతా మార్కాపురం నియోజకవర్గం మీదనే ఉంది. తాను తిరిగి మార్కాపురం వెళ్తానని పార్టీ అధినేతకు చెప్పినట్లు సమాచారం. అందుకు జగన్ కూడా త్వరలోనే అంతా సర్దుబాటు చేస్తానని మాట ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక పార్టీ వర్గాలు దీంతో ఇప్పటికే కొందరి ద్వితీయ శ్రేణి నేతలు, ప్రస్తుత ఇన్‌ఛార్జీఅన్నా రాంబాబును వదిలేసి కుందురు నాగార్జునరెడ్డికి టచ్‌లోకి వెళ్ళినట్లు సమాచారం. ఇక గిద్దలూరు విషయానికి వస్తే 2019 ఎన్నికల్లో 80వేలకు పైగా మెజార్టీతో గెలిచిన అన్నా రాంబాబును మార్కాపురంలో పోటీ చేయించింది అధిష్టానం. ఓటమి తరువాత అన్నా రాంబాబు కూడా గిద్దలూరు వెళ్ళడానికే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. 2009 నుంచి గిద్దలూరులో రాజకీయాలు చేసిన అనుభవంతో ఇక అక్కడే ఉండాలనుకుంటున్నట్లు రాంబాబు తన అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. అయితే ఆయన రీఎంట్రీని కొందరు స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఇన్‌ఛార్జ్‌ని మారిస్తే తమకు అవకాశం ఇవ్వాలని కొందరు అడుగుతున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన వైసీపీ నేత కారుమూడి రమణారెడ్డి మెజార్టీ నేతలు గిద్దలూరు నియోజకవర్గం నేతలకే ఇన్‌ఛార్జ్ అవకాశం కోసం చూస్తున్నారని సమాచారం. ఈ పరిస్థితుల్లో జిల్లాలో ఇవేనా లేక ఇంకేమైనా నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు మారతారన్న చర్చ జరుగుతుంది రాజకీయ వర్గాల్లో. దీంతో జరగబోయే మార్పులు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. మంగళవారం నాడు వైఎస్సార్‌సీపీ జిల్లా ఇన్‌ఛార్జీల సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పార్టీ అనుబంధ సంస్థల నియామకం గురించి పార్టీకి జవసత్వాలు కలిగేలా చర్యలు తీసుకోవడం, ఇన్‌ఛార్జీల మార్పు వంటి తదితర అంశాలపై చర్చించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

5-11Pg5.qxd:5-11Pg5.qxd 1/1/02 7:04 AM Page 1



# యుఎస్ ఎన్నికల్లో ముగిసిన 'ఈక్వల్ టైమ్' వివాదం!



**వాషింగ్టన్, నవంబరు 4:** అమెరికా ఎన్నికల్లో పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ కమలా హారిస్‌ను ఎస్ఎన్ఎల్‌లో చూపించడంపై వివాదం రాజుకొంది. అభ్యర్థుల ఈక్వల్ టైమ్ నిబంధనను ఇది ఉల్లంఘించిందని విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాదు.. హారిస్ విషయంలో ఎన్‌బిసి పక్షపాత వైఖరితో వ్యవహరించిందని ట్రంప్ వర్గీయులు దుమ్మెత్తి పోశారు. చివరికి ట్రంప్‌నకు కూడా అవకాశంఇవ్వడంతో వివాదం ముగిసింది.

**అసలేమిటీ నిబంధన..**

అమెరికా చట్టాల్లోని కమ్యూనికేషన్ యాక్ట్-1934 ప్రకారం ఏదైనా బ్రాడ్‌కాస్ట్ స్టేషన్ ఒక అధ్యక్ష అభ్యర్థికి సంబంధించిన ప్రసారానికి ఎంత సమయం కేటాయిస్తుందో.. ప్రత్యర్థి కోరితే అంతే సమయం ఇవ్వాలి. పబ్లిక్ ఎయిర్‌వేవ్స్‌ను ఒక అభ్యర్థికి అనుకూలంగా దుర్వినియోగం కానీయకుండా వీటిని ఏర్పాటు చేశారు. న్యూస్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్వ్యూలు, టాక్‌షోల వంటి వాటికి మినహాయింపులు ఉన్నాయి.

**ఏం జరిగింది?**

నవంబరు 2న అమెరికాలోని ఎన్‌బిసిలో ఎస్ఎన్ఎల్ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. దీనిలో కమెడియన్ మాయా రూడాల్ఫ్ అచ్చం కమలాహారిస్ వలే మేకప్ వేసుకొని వచ్చారు. ఇదే కార్యక్రమానికి కమల కూడా హాజరయ్యారు. దీనిపై ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ (ఎఫ్‌సిసి) కమిషనర్ బ్రాండన్ కార్ తీవ్రంగా స్పందించారు.

ఇది ఈక్వల్ టైమ్ నిబంధనను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో బ్రాడ్‌కాస్టర్లు పబ్లిక్ ఎయిర్‌వేవ్స్‌ను పక్షపాతంగా ఉపయోగించకుండా ఈ నిబంధనలు ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యర్థి అభ్యర్థికికూడా తగిన సమయాన్ని ఇవ్వనంత వరకు ఇది ఉల్లంఘనే అని పేర్కొన్నారు. జరిగిన లోపాన్ని ఎస్ఎన్ఎల్ ప్రొడ్యూసర్ లోరెన్ మిషెల్ కూడా అంగీకరించారు. అసలైన అభ్యర్థులను షోలోకి తీసుకురాకూడదన్నారు. అలా చేస్తే ఈక్వల్‌టైమ్ నిబంధనలు పాటించడం కష్టమై పోతుందని పేర్కొన్నారు.

**తాజాగా ట్రంప్‌నకు అవకాశం**

ఎఫ్‌సిసి నిబంధనల ఉల్లంఘనలకు సరిదిద్దేందుకు ఎట్టకేలకు ఎన్‌బిసి ఛానల్ ట్రంప్‌నకు కూడా అవకాశం కల్పించింది. దీంతో ఆయనకు 90 సెకన్ల ప్రసార సమయం లభించింది. ఆ ఛానల్‌లో నాస్కార్ ఎక్స్‌ఫినిటీ 500, వైకింగ్స్-కోల్ట్స్ గేమ్ సమయంలో రిపబ్లికన్ల యాడ్‌ను ప్రసారం చేసింది. దీనిలో ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అని రాసివున్న టోపీని ధరించి తన అభిమానులకు సందేశం ఇచ్చారు. దీంతో ఎన్నికల చివరిదశలో వివాదానికి ముగింపు పలికినట్టయింది.



సోమవారం న్యూఢిల్లీలో యమునానది ఒడ్డున ఛాత్‌పూజ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎం ఆతిశీ

## కెనడాలో హిందూ ఆలయాలపై దాడిని తీవ్రంగా ఖండించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 4:** కెనడాలోని హిందూ ఆలయం లక్ష్యంగా జరిగిన దాడి ఘటనపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ విధ్వంసక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపులకు గురి చేసే పిరికిపంద యత్నాలు మరింత భయంకరమైనవిగా పేర్కొన్నారు. ఇలాంటి హింసాత్మక చర్యలు భారత్ స్థైర్యాన్ని ఏ మాత్రం బలహీనపరచలేవన్నారు. కెనడా ప్రభుత్వం చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడటం తీవ్ర ఆందోళన కలిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయుల భద్రతపై కేంద్ర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరు అని జైస్వాల్ అన్నారు.

బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్తానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో సైతం తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని ఆయన పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో డిజిపిని బదలీ చేసిన ఇసి!



**ముంబయి, నవంబరు 4:** మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డిజిపిపై ఎన్నికల సంఘం బదలీ వేటు వేసింది. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లను ఆమె ట్యాప్ చేసి సమాచారాన్ని బిజెపికి చేరవేశారంటూ ప్రతిపక్షాలు ఇసికి ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. ఈ మేరకు సంబంధిత వర్గాలు సమాచారం వెల్లడించాయి. మహాయతి కూటమి, మహా వికాస్ అఘాడీలపై డిజిపి రష్మీ శుక్లా పక్షపాతం వహిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో నేతల ఫోన్లను ట్యాప్ చేశారని నేతలు ఏం చేయబోతున్నారనేది తెలుసుకొని ఆ సమాచారాన్ని ప్రస్తుత డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు చేరవేశారంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమెను బిజెపి డిజిపిగా పేర్కొన్నారు. ఆమె కాషాయ పార్టీతో కలిసి పని చేస్తున్నారని ఇలాంటి పోలీసులు ఉంటే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సరిగ్గా నిర్వహించలేమని ఆరోపించారు. ఈ విషయంపై ఎంవిఎలోని పార్టీలు ఇసికి ఫిర్యాదు చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిపక్షాలపై రాజకీయ హింస పెరిగిందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించాయి. ఆమెను తొలగించాలని లేఖలో కోరాయి. దీనిపై ఇసి స్పందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. తమ విధులను నిర్వహించడంలో పార్టీలకతీతంగా భావించేలా చూడాలన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఫిర్యాదుల మేరకు డిజిపిని తొలగిస్తూ ఆదేశాలుజారీ చేశారు. ఆమె తదుపరి అర్హత కలిగిన ముగ్గురు ఐపిఎస్ అధికారుల పేర్లను పంపించాలని సిఎస్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఓటింగ్ జరగనుంది. 23నఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర డిజిపిపై ఇసి బదలీ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది.

## ఆర్టికల్ 370 రద్దుపై జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో గందరగోళం!



**శ్రీనగర్, నవంబరు 4:** ఆరేళ్ల తర్వాత ప్రారంభమైన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ సమావేశాల్లో రసాభాసచోటుచేసుకుంది. సోమవారం జరిగిన తొలి అసెంబ్లీ సమావేశంలో పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ ఎమ్మెల్యే వహీద్ పర్రా ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానంపై అభ్యంతరం చెబుతూ బిజెపి సభ్యులు ఆందోళన తెలిపారు. కాగా అధికారిక నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చెందిన స్పీకర్ రహీమ్ రాథర్ మాట్లాడుతూ అటువంటి తీర్మానాన్ని తాను ఇంకా అంగీకరించలేదని చెప్పారు. దీంతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. 2019లో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతో పాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలని ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లాకూడా గత అయిదేళ్లుగా అందు కోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సి, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని మీడియా కథనాలు వెలువడ్డాయి.

## జార్ఖండ్‌లో విజయంపై రెండో ర్యాలీకే నమ్మకం

### ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు



**ఛాయ్‌బస, జార్ఖండ్, నవంబరు 4:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత జోరందు కుంది. ప్రధాని పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బిజెపి సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండో ర్యాలీయే అయిన^ప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు.

'ఎన్నికల ప్రచారంకోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండో ఎన్నికల ర్యాలీ. ఈ రెండుర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా సగానికంటే ఎక్కువ సీట్లను బిజెపి సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్ప గలను' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి ఏవిధంగా పనిచేస్తోందో మోడీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మగౌరవమే బిజెపికి అత్యంత ముఖ్యమైందని మోడీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పనిచేసే అవ కాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డా యని మోడీ గుర్తు చేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలు వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోడీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని మోడీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోడీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసకబార్చుతున్నారని జెఎంఎం-కాంగ్రెస్-ఆర్‌జెడికూటమిపై మోడీ తీవ్రవిమర్శలు చేశారు.

# జాతీయ రహదారులు రక్తసిక్తం

## ప్రాణాలు హరిస్తున్న తెల్లవారుజాము ప్రయాణాలు

## యమపాశాలవుతున్న ఆగిఉన్న వాహనాలు

### పోలీసు, రవాణా, రహదారి భద్రతా విభాగాల వైఫల్యాల వల్లే ప్రమాదాలు




**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ రహదారులు వరుస రోడ్డు ప్రమాదాలతో నెత్తురోడుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర, రాష్ట్ర విభాగాలు పదే పదే చెబుతున్నా వాస్తవంలో జరుగుతు న్నదీ దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. సూర్యాపేట జిల్లా కట్టకొమ్ముగూడెం వద్ద శనివారం తెల్లవారుజామున రోడ్డు పక్కన ఆగివున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును వెనకాల నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో రెండు బస్సుల్లో వున్న 30 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం ఎంత వుందో. ..ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంకూడా అంతే వుంది. ఇదే సమయంలో పోలీసు, రవాణా, రహదారి భద్రతా విభాగాల వైఫల్యాలకు ఈ ఘటన ఉదాహ రణగా చెప్పాలి. సూర్యాపేట్ దుర్ఘటనకు తెల్లవారు జామున ప్రయాణాలు సాగించే వారు జాగ్రత్తగా వ్యవహరిం చాల్సిన అంశాన్ని మరోసారి ఎత్తిచూపింది.

ఒక్క సూర్యాపేట దుర్ఘటనే కాదు తెలుగు రాష్ట్రాల్లో ఇంతకు ముందు తెల్లవారు జామున జరిగిన అనేక ప్రమాదాలకు నిద్రమత్తు, అతి వేగం కారణమని పోలీసుల విచారణలో వెలుగు చూడడం గమనార్హం. ఇక ప్రతీయేట ఫిబ్రవరి, మార్చి నెలలో దేశవ్యాప్తంగాజరిగే రోడ్డు భద్రతా వారోత్సవాలు తూతూ మంత్రంగా, అలంకార ప్రాయంగా మారుతున్నాయి.రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేకచర్యలు తీసుకుంటూనే వున్నా ఇవేవి క్షేత్ర స్థాయిలో అమలవడం లేదు. రోడ్డు ప్రమాదాలకు అనేక కార ణాలు వున్నా ఇందులో 90 శాతం మానవ తప్పిదాలే కారణమని అనేకమార్లు వెల్లడైనా వీటిలో 50 శాతం తప్పిదాలను కూడా ఇప్పటివరకు సరిచేయలేక పోవడం సర్కారీ విభాగాల వైఫల్యంగా చెప్పాలి. రోడ్డు ప్రమా దాలకు ముఖ్యకారణం అతి వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం డ్రైవింగ్, నిద్రమత్తులో వాహనాలు నడపడం ముఖ్య మైనవి. దీంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడం. పోలీసుల తనిఖీలు పెరగడంతో ఇటీవల మద్యం మత్తులో వాహనాలను నడిపే వారి సంఖ్య చాలావరకు తగ్గినా అతి వేగం, నిర్లక్ష్యం డ్రైవింగ్, నిద్రమత్తులో వాహనాలు నడపడం ఇంకా కొనసాగుతూనే వున్నాయని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఈవిషయంలో వాహనదారులు జాగ్రత్తగావుంటే చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చని రవాణారంగ నిపుణులు చెబుతున్నారు.

ఇక రోడ్డు ప్రమాదాలకు మరో ముఖ్యమైన కారణం తెల్లవారు జాము ప్రయాణాలు. తెల్లవారుజామున కుటుంబాలతో సహా వాహనాలలో ప్రయాణాలు సాగించే వారు అంతకు ముందు కచ్చితంగా ఆరు గంటల పాటు నిద్ర పోయి వుండాలి. ఇదే సమయంలో వాహనం నడిపే సమయంలో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగాన్ని మించకూడదు. డ్రైవర్ పక్కన వుండే వ్యక్తి కూడా నిద్రపోకూడదు. డ్రైవర్ పక్కన వుండే వ్యక్తి నిద్రపోతే దాని ప్రభావం డ్రైవర్‌పైనా పడి అతను కూడా నిద్రలో జారుకునే ప్రమాదం వుంది. దీనివల్ల కూడా ప్రమాదాలు జరిగే ఆస్కారం వుంది.

ఇక సుదూర ప్రయాణాలు సాగించే వారు రోడ్లపై వెళ్లే వాహనాలను గమనిస్తూ వుండాలి. ముఖ్యంగా రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలను గమనించాలి. ఇదే సమయంలో ఓవర్ టేకింగ్ సమయంలో రోడ్డుకు ఇరువైపులా ఏమైనా వాహనాలు వుంటే వాటిని కూడా గమనించాలి. మానవ తప్పిదాలుగా రవాణారంగ నిపుణులు చెబుతున్న ఈ అంశాలు రోడ్డు ప్రమాదాల నివారణకు చాలావరకు ఉపయోగ పడతాయనడంలో సందేహం లేదు. ఈ విషయాలను వాహనదారులకు వివరిం చడంలో పోలీసులతో పాటు రవాణా శాఖ, రహదారి భద్రతా విభాగం విజయవంతం కాలేక పోవడం గమనార్హం.

**రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలను తొలగించడంలో సర్కారీ విభాగాల విఫలం**

ఇక జాతీయ రహదారులపై ప్రమాదాలు పెరగడానికి రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలు కూడా కారణంగా చెప్పాలి. రోడ్డు పక్కన వాహనాలు ఆపుతున్న కొందరు బస్సులు, లారీలు, ఇతర వాహనాల డ్రైవర్లు టీ తాగేందుకు, భోజనం చేసేందుకు పక్కనే వున్న హోటళ్లకు వెళుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలోనే వెనకాల నుంచి వస్తున్న వాహనాలు వీటిని ఢీకొంటున్నాయి. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతూ పలువురు మరణిస్తున్నారు. నిబంధనల ప్రకారం రోడ్డు పక్కన ఎలాంటి వాహనాలు ఆగేందుకు వీల్లేదు. ఒకవేళ వాహనం చెడిపోతే దాని డ్రైవర్ వెంటనే దీనిపై పోలీసులకు సమాచారం అందించి, వాహనాన్ని మరోచోటుకు తరలించాలి.

కానీ జాతీయ రహదారులతో పాటు అవుటర్ రింగు రోడ్డుపైనా ఇది జరగడం లేదు. ఎక్కడ చూసినా ఆగివున్న వాహనాలు ముఖ్యంగా లారీలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నా పోలీసులతో పాటు తనిఖీల పేరిట జరిమానాలు విధించే రవాణా శాఖ, హైవే పెట్రోలింగ్ బృందం ఏమీచేయక పోవడం విశేషం. ఇక రహదారి భద్రతా విభాగం నామ్‌కేవాస్తేగా మారింది. ఈ విభాగానికి డిజి స్థాయి అధికారి బాస్‌గా వున్నా పెద్దగా మౌలిక వసతులు లేక పోవడంతో ఏమీ చేయలేక పోతోంది.


CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 11th November 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 01.11.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | MALIKIPURAM | | | | |
| 553 | AVIDI SAI KRISHNA | 7625539 | 4 | 581450.11 | 109.4 |
| 554 | BELLAMAMKONDA VENKATA SATYANARAYANA | 7905367 | 1 | 331555.57 | 62.7 |
| 555 | BOKKA SRINIVAS | 7619541 | 2 | 199850.95 | 40.4 |
| 556 | CHEVVAKULA SUKUMAR | 7750060 | 1 | 22404.79 | 4.32 |
| 557 | EDA VARUN TEJA | 7904467 | 2 | 348335.67 | 67.1 |
| 558 | MALLADI SATYANARAYANA | 7909214 | 1 | 185706.36 | 35.2 |
| 559 | MOKA YEDUKONDALU | 7901841 | 1 | 439094.34 | 83 |
| 560 | NALLI VIJAYA SRI | 7747991 | 3 | 620272.91 | 112.5 |
| 561 | NAMANA SURYANARAYANA | 7909651 | 2 | 482914.76 | 86.7 |
| 562 | PERABATHULA SATYA NAGA VENKATA GOWRI MANI | 7901283 | 2 | 347875.66 | 64.2 |
| 563 | SHEIK MEERA SAHEB | 7895501 | 1 | 22091.5 | 4.3 |
| 564 | THOTA LATHA | 7895377 | 1 | 56352.45 | 10.7 |
| 565 | VASAMSETTI SAI KIRAN | 7786165 | 1 | 44400.41 | 8.4 |
| 566 | YENUMULA LALITHA CHANDEESWARI | 7757119 | 4 | 1274946.8 | 236.71 |
| 567 | YEPUGANTI RAMAKRISHNA | 7856631 | 4 | 337101.16 | 63 |
| | PERURU | | | | |
| 568 | AKULA VENKATA RAMANA | 4847137 | 1 | 75097.92 | 14.3 |
| 569 | ARIGELA RAMA MANI | 7842269 | 2 | 277789.11 | 54.6 |
| 570 | BHUPATHI ANIL KUMAR | 7868651 | 2 | 585775.75 | 110.4 |
| 571 | CHOLLANGI SOMISETTY | 7768600 | 1 | 210199.39 | 99.4 |
| 572 | DUNNALA NANDHANA GAYATRI | 7907536 | 1 | 276296.41 | 52.4 |
| 573 | JUNNURI SIREESHA | 4637368 | 4 | 692153.35 | 130.7 |
| 574 | POLAMURI SRINIVAS | 4839151 | 3 | 271185.95 | 51.8 |
| 575 | RAYUDU NAGA SURYA PRASAD | 4830119 | 1 | 161258.07 | 30.4 |
| 576 | REMELLA NAGA VENKATA SATYA SAI KATYAYANI | 4825319 | 1 | 199798.61 | 38 |
| 577 | REMELLA NAGA VENKATALAKSHMI RAMAKRISHNA | 7606666 | 1 | 57945.36 | 11.2 |
| 578 | SALADI BALA VENKATA DURGA RAO | 4543351 | 1 | 79421.8 | 15 |
| 579 | TIKKA BALA MANI | 4845083 | 1 | 72129.14 | 15.2 |
| 580 | VENKATA SWAMI NAIDU AYELA | 7749255 | 1 | 376242.74 | 71 |
| 581 | VIJAYA LAKSHMI LANKAPALLI | 4815996 | 1 | 24209.2 | 4.6 |
| | AMBAJIPETA | | | | |
| 582 | BANDI SYAM BABU | 4842674 | 1 | 37158.48 | 7.1 |
| 583 | BHUSARAPU ADILAKSHMI | 4824797 | 1 | 178626.01 | 34 |
| 584 | BOKKA NAGA SIVA KRISHNA | 4592138 | 4 | 397572 | 76.5 |
| 585 | CHINIMILLI RAMESH | 7899140 | 1 | 604252.28 | 114.8 |
| 586 | CHINTA SUDHEER NAGA LINGA MURTHI RAJU | 4696665 | 2 | 235102.83 | 44.3 |
| 587 | CHINTA VENKATESWARA RAO | 4578434 | 1 | 163314.07 | 30.9 |
| 588 | CHITTURI PUJITHA | 4705377 | 1 | 210626.85 | 39.9 |
| 589 | DIGUMARTHI MAHESH BABU | 4824982 | 2 | 190827.68 | 36.3 |
| 590 | INUMARTHI DURGA | 7709694 | 2 | 1582549.94 | 304.2 |
| 591 | KASHIREDDY SUDA RANI | 4566293 | 5 | 1172416.06 | 225.4 |
| 592 | KATTA SHYAMBABU | 4681602 | 4 | 225611.46 | 45 |
| 593 | KOTA SRIRAM | 4838712 | 1 | 19802.59 | 3.8 |
| 594 | KUMPATLA VENKATA NAGESWARA RAO | 7911465 | 3 | 655784.52 | 121.6 |
| 595 | KUNDIREDDY DANA LAKSHMI | 4845372 | 1 | 16477.3 | 3.5 |
| 596 | MATTA VIJAYA KIRAN | 4847401 | 1 | 19932.68 | 3.8 |
| 597 | MEDIDI SURYA VAMSI | 4656442 | 2 | 154796.33 | 28.9 |
| 598 | MENDI VENKATESWARA RAO | 4841949 | 1 | 25277.97 | 4.9 |
| 599 | MORAMPUDI SATYANANDAM | 4842839 | 1 | 71413.76 | 13.6 |
| 600 | NELLI BALA CHANDRUDU | 4576420 | 1 | 92676.45 | 17.6 |
| 601 | PASUPULETI SURESH | 4833276 | 1 | 31214.07 | 5.9 |
| 602 | RAYUDU VENKATA SATYA PRABHAKAR | 7749776 | 1 | 234235.76 | 44.5 |
| 603 | SHEIK SUBHAN SAHEB | 4845205 | 1 | 220762.18 | 42 |
| 604 | VIJAYA LAKSHMI LANKAPALLI | 4815996 | 1 | 323114.43 | 60 |
| 605 | VIPPARTHI SAMPATHA RAO | 4824206 | 1 | 11054 | 2.3 |
| 606 | YARLAGADDA SATYA KUMARI | 4707841 | 2 | 158208.41 | 28.9 |
| | NARAYANAPURAM | | | | |
| 607 | GADI RAVANDRA KUMAR | 7841351 | 3 | 244073.07 | 44.8 |
| 608 | KELLA SRI SUMANTH | 7832161 | 5 | 457715.59 | 84.38 |
| 609 | MEDATHANI RAJESH | 7664959 | 1 | 828197.4 | 156.3 |
| 610 | MULA NAGA VENKATA SURESH | 7760017 | 1 | 134874.19 | 25.75 |
| 611 | NAKKIRI DURGAPRASAD | 7791402 | 3 | 262105.35 | 51 |
| | PENDURTHI | | | | |
| 612 | RONGALI VENKATARAO | 4834643 | 1 | 32555.05 | 6.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VISAKHAPATNAM | 05 NOVEMBER 2024

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం.

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి




**విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త**

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపథ్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మొదటి సోమవారం పూజలు



**మాధవదార, నవంబర్, 04, ప్రభాతవార్త**

కార్తీక సోమవారం పురస్కరించుకొని మాధవధారలో గల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక మాసపు మొదటి సోమవారం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకవర అభిషేకాల్లో 10,000 మంది పాల్గొన్నారు. ఈనెల 22 తారీఖున ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణం ఉదయం 8 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు.

# సీతంలో 'టి.సి.ఎస్ వారితో ఇంటరాక్టివ్ సెషన్"

**మాధవదార, నవంబర్, 04, ప్రభాతవార్త**




స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బిల్డింగ్ సొల్యూషన్సన్ "ఎ బడ్డింగ్ ఇంజనీర్స్ స్టార్టర్ కిట్" అనే ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి.సి.ఎస్. సంస్థకు చెందిన ఐటి అనలిస్ట్ శ్రీ భాను పవన్ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఔత్సాహిక ఇంజనీర్లకు అవసరమైన అంశాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డేటా సైన్స్,ప్రోగ్రామింగ్,కోడింగ్, డేటా సెట్‌లు,సైబర్ సెక్యూరిటీ మరియు బి.ఐ.ఒ.ఎస్ వంటి రంగాలను గురించి వివరించారు మరియు వృత్తిలో రాణించడానికి ద్వంద్వ లక్ష్యాలను ఏర్పరచుకోవడం యొక్క ప్రాముఖ్యతను అతను నొక్కి ఒక్కానించారు. అలాగే హ్యాండ్-ఆన్, అప్లికేషన్-ఓరియెంటెడ్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యతను చర్చించారు మరియు విద్యార్థులు తమ కెరీర్ లో అవకాశాలను మెరుగుపర్చడానికి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. భవిష్యత్ అవకాశాల కోసం తమను తాము మెరుగ్గా ఉంచుకోవడానికి వారి విశ్లేషణాత్మక మరియు తార్కిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి,అధ్యాపకులు మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమాల పట్ల యువత ముందుండాలి

## గాజువాక ఎమ్మెల్యే పల్లా.



**అగనంపూడి, నవంబర్, 04, ప్రభాతవార్త**

గ్రామాల్లో దైవ కార్యక్రమాలు పట్ల యువత ముందు ఉండాలి అన్నారు, అగనంపూడి అట్ట వాని పాలెం గ్రామంలో గౌరీ పరమేశ్వరుల వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగల వల్ల గ్రామాల్లో స్నేహపూర్వకమైన వాతావరణం ఏర్పడుతుందని, గ్రామాల్లో ఎప్పుడూ కూడా అందరూ ఒకే తాటిపై ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, జాజుల ఈశ్వరరావు, జాజుల సూరిబాబు, గురుమూర్తి, తాతారావు, మోహన్, దిలీప్, ప్రకాష్, రాజు,వార్డు అధ్యక్షుడు దసంద్ర, సెక్రెటరీ రాజు, బలిరెడ్డి సత్యనారాయణ, గంతకూర అప్పారావు, చందు రమేష్, కత్తి తిలక్కు, బలిరెడ్డి అప్పారావు, మహిళ నాయకురాలు పట్టాలత్నం, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి విరాళం అందజేత

**అగనంపూడి, నవంబర్, 04, ప్రభాతవార్త**



అగనంపూడి స్వయం భూ గా వెలిసిన శివాలయాన్ని అభివృద్ధికి ప్రజా వేగ సమాచార కార్యకర్త ఐదువేల రూపాయలు అందజేశారు. భక్తుల సౌకర్యాలకి, ఆలయ అభివృద్ధికి, ఉపయోగించాలని ఆయన కోరారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఆనందపురం, నవంబర్, 04, ప్రభాతవార్త**



ప్రజల్లో వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని వైద్య ఆరోగ్య శాఖ కేర్ క్యాంపెయిన్ పథకం నూర సంస్థ కేంద్ర ప్రతినిధులు సుదర్శన్ , దివ్య అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నూరా సంస్థలు రూప కల్పన చేసిన అవగాహన కార్యక్రమాలు ఎలా అమలవుతున్నాయో అనే విషయం తెలుసుకోవడానికి సంస్థ ప్రతినిధులు సోమవారం మండలంలోని వేములవలస, బోని హెల్త్ సెంటర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు వివిధ రకాల జబ్బులు సోకినప్పుడు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అవగాహన కల్పించడం వలన వ్యాధి తీవ్రత నుంచి బయట పడతారని చెప్పారు. నిత్యం పౌష్టికాహారం తీసుకోవడం, మానసిక వత్తిడికి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం వలన రక్తపోటు, మధుమేహం వ్యాధులను అదుపు చేయవచ్చని చెప్పారు. గర్భిణీలు తరచూ తనిఖీలు చేయించుకుంటే సుఖ ప్రసవాలు జరుగుతాయన్నారు. ఆరోగ్య కేంద్రాలలో ఉన్న వైద్య సిబ్బంది సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.గంగనాయుడు, కేర్ క్యాంపెయిన్ పథకం విశాఖ జిల్లా కన్ సెల్టెంట్ లు డాక్టర్ మేనక సరేంద్ర, జిల్లా కన్ సెల్టెంట్ డాక్టర్ జయ భార్గవ్ , ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, పార్వతమ్మ , సీ హెచ్ ఓ లు సూర్య కళ, జస్వంత్ ఏఎన్ఎం లు బాజీ, ఉమ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 87 వినతులు

## - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి






**విశాఖ క్రైం, నవంబర్, 04, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కు 87 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనరు డా.పి.సంపత్ కుమార్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 87 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 1, 2వ జోన్ కు 20, 3వ జోన్ కు 11, 4వ జోన్ కు 8, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 6, 7వ జోన్ కు 1, 8వ జోన్ కు 04, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఒ% అకౌంట్సు విభాగమునకు 8, రెవెన్యూ విభాగమునకు 6, ప్రజారోగ్య విభాగమునకు 6, పట్టణ ప్రణాళిక విభాగమునకు 36, ఇంజనీరింగు విభాగమునకు 24, యు.సి.డి విభాగానికి 7 కలిపి మొత్తంగా 87 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్దిష్ట సమయం లో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని జివిఎంసి అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, సిసిపి ఎ.ప్రభాకర్ రావు, సిపి మీనా కుమారి, ఎపిపి హరిదాస్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ%ఒ%ఎ.ఒ మల్లికార్జున, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, పివివి సత్యనారాయణ రాజు శాంసన్ రాజు, రామమోహనరావు, కె.వి.ఎన్.రవి, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ సంపత్ కుమార్, డిపిఒ ఎం.వి.డి ఫణిరామ్, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# నేడు జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు సెలవు

**విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త**




మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని జోన్ లలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నేడు నాగుల చవితి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున నగర ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాగుల చవితి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సెలవు ప్రకటించినందున ఆరోజు వ్యర్థాల ను మరుసటి రోజు అనగా నవంబర్ 6 వ తేది బుధవారం నాడు విధులకు హాజరయ్యే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయవలసిందిగా కమిషనర్ తెలియజేశారు.

# హర హర మహాదేవ్ శంభో శంకర

## కార్తీకమాసశోభ సంతరించుకున్న శివాలయాలు

### శివ నామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు - ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు




**గాజువాక, నవంబర్, 04, ప్రభాతవార్త**

కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా సోమవారం శైవ క్షేత్రాల్లో కార్తీకమాస శోభ సంతరించుకుంది. గాజువాక, అప్పికొండ,అగనంపూడి,కుర్మన్నపాలెం,ఉక్కు నగర్,పెదగంట్యాడ, అక్కిరెడ్డి పాలెం, మల్కాపురం,సింధియా,శ్రీహరిపురం తదితర ప్రాంతాలలో వెలసిన శైవక్షేత్రాలు విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. భక్తులు తెల్లవారు జామునే పుణ్యస్నానాలు ఆచరించి పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక పంచామృతాభిషేకాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని దర్శించుకొని హర హర మహాదేవ్ శంభో శంకర అంటూ భక్తులు శివ నామస్మరణ చేశారు. ప్రముఖ శైవక్షేత్రాలలో భక్తులు పోటెత్తారు. భక్తులు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అధికారులు అన్ని భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులందరూ ప్రత్యేక పూజలలో పాల్గొని పరమేశ్వరుడి కృప కు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. అప్పికొండలో....... కార్తీకమాసం పురస్కరించుకొని అప్పికొండ శ్రీ శ్రీ శ్రీ సోమేశ్వర దేవస్థానంలో సోమవారం శ్రీ శ్రీ శ్రీ సోమేశ్వరనాథునకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు శర్మ సమక్షంలో భక్తులు పాల్గొని పంచామృతాభిషేకాలు,విశిష్ట పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 77వ వార్డ్ అప్పికొండలో వెలిసిన ఈ ఆలయం అత్యంత ప్రాచీన ఆలయం కావడంతో చుట్టు ప్రక్కల ఉన్న భక్తులే కాకుండా పక్క జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ శ్రీ శ్రీ సోమేశ్వరుణ్ణి దర్శించుకొని శివ నామస్మరణ చేశారు. మహిళలు దీపారాధన చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆలయ విశిష్టతను,ప్రత్యేకతను,కార్తీకమాసం పవిత్రతను భక్తులకు వివరించారు. కి.పూ. 6వ శతాబ్దంలో ఈ ఆలయం వెలసిందని శ్రీ కృష్ణవతారం లో కపిల మహర్షి సముద్ర తీరం వెంట అటుగా వెళుతుండగా ఆ ప్రదేశం నచ్చి భూలోకంలో తనపేరుతో పుణ్య క్షేత్రం ఏర్పాటు జరగాలని సంకల్పించి సూర్యాస్తమయం నుంచి కోడికూసే సమయంలోపల 101 లింగాలు ప్రతిష్టించాలని తపస్సు చేసారు. తపశక్తి ఫలించి 100 లింగాలు తెచ్చి అమర్చగా తాను అనుకున్నట్లు 101లింగాలు అమర్చితే జ్యోతిర్లింగాలలో కపిల తీర్థంగా ఒక పుణ్య క్షేత్రం అయ్యి ఉండేదని ఒక లింగం అమర్చక పోవడంతో ఒక లింగం అప్పుగా మిగిలి ఉండడం తో అప్పు కొండగా వెలిసిందని కాలక్రమేనా అది అప్పి కొండగా పిలవబడుతుందని నాగరాజు శర్మ తెలిపారు. 95 లింగాలు భూ గర్భంలో ఉండగా మిగిలిన 5లింగాలు బయట ఉన్నాయని వాటిలో ప్రధాన లింగం సోమేశ్వరుడు గా వెలసినది తెలిపారు. శివలింగాన్ని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు విశ్వాసం అని తెలిపారు. కార్తీక మాసంలో శివారాధన చేసి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని భక్తులకు సూచించారు.

# బాలిక హాస్టల్‌కు రాంకీ ఫౌండేషన్ ఐరన్ షెల్ఫ్‌లు, వంట పాత్రల వితరణ..

**అగనంపూడి, నవంబర్, 04, ప్రభాతవార్త**



పరవాడ లో ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహానికి రామ్ కి ఫౌండేషన్ వారు 5 ఐరన్ సెల్ఫులు, వంట పాత్రలు, స్టవ్, గ్రైండర్ ను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఫార్మసిటీ లిమిటెడ్ డి జి ఎం గిరిధర్ బక్షి గారు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని అలాగే మన హాస్టల్ విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని చెప్పారు. రామ్ కి ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులతో పాటు రామ్ కీ ఫౌండేషన్ కూడా బీసీ, ఎస్సీ హాస్టల్ కు అవసరమైన మేరకు సహాయం చేస్తుందని చెప్పారు. గత సంవత్సరం హాస్టల్ నుండి చదువుకొని పదో తరగతి నందు హాస్టల్ వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుజాత గారు మాట్లాడుతూ గతంలో కూడా రామ్ కీ ఫౌండేషన్ వారు ఫ్యాన్లు, ట్యూబులైట్ లు, ఎల్ఈడి బల్బులు అందజేశారని అంతేకాకుండా పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కొన్నిలింగ్ కూడా నిర్వహించారని ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నందుకు రామ్ కీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ ఉద్యోగులు శ్రీనివాస్, రాజేశ్వరి పాల్గొన్నారు.

# కోత విధించిన జీతాలను

## తిరిగి ఉద్యోగులకు చెల్లించాలని వినతి



**విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త**

2024 అక్టోబర్‌లో కోత విధించిన జీతాలను తిరిగి చెల్లించాలని, ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సోమవారం నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ యూనియన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వలె ఒకే రకమైన విద్యార్హతలు,నియామకపు విధానాలు డిఎస్సి, ఆర్ఓఆర్ మెరిట్ ఆధారంగా నియమించబడిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు మేమంతా నేటికీ కనీస వేతనాలు (మినిమం టైం స్కేలు) కూడా అమలుకు నోచుకోలేదు,చాలి చాలని జీతాలతో వైద్యఆరోగ్య శాఖలో ఉన్నతాధికారులు న్యాయం చేస్తారనే నమ్మకంతో విధులు నిర్వర్తిస్తున్నామని వివరించారు. ఈ నెల అక్టోబర్ 2024 జీతాలు ఎఫ్ఆర్ఎస్ ఆధారంగా పాక్షికంగా చెల్లింపులు చేశారని వాపోయారు. దీనివలన చిరుద్యోగులైన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు వచ్చే అతి తక్కువ జీతాలలో భారీస్థాయిలో వేతనాలు కోత విధించడం వలన ఉద్యోగులందరూ తీవ్ర ఆందోళనకు గురౌతున్నామని వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులకు నెట్ సమస్యతో FRS ఒకోసారి లేట్ అయ్యే పరిస్థితులు ఉన్నాయని, పబ్లిక్ హాలిడేస్ లలో FRS అటెండెన్స్ వేయాలనే సంకేతాలు, షిఫ్ట్ డ్యూటీలలో, వీక్లీ ఆఫ్, డే ఆఫ్ మొదలగు సందర్భాలలో FRS నమోదు చేయకపోవడం వలన ఉద్యోగులకు అబ్సెంట్ నమోదు అవుతుందని తెలిపారు. అప్లికేషన్ కొన్ని మారుమూల ప్రాంతాల్లో సరైన రీతిలో పనిచేయడం లేదు,నెమ్మదిగా లోడ్ అవుతోంది, కొన్నిసార్లు ముఖాన్ని గుర్తించలేకపోవడం.కావున FRS-APPలో సంబంధించిన చేర్పులు మార్పులు చేయాలనీ, FRS - APPలో ఉన్న లోపాలను పూర్తిస్థాయిలో సవరించిన తదుపరి FRS ఆధారంగా జీతాలు చెల్లింపులు అమలుకు కృషి చేయాలని,ఈ నెల అక్టోబర్ 2024లో కోత విధించిన జీతాలను తిరిగి ఉద్యోగులకు చెల్లించాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

# లింగ్విస్టిక్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిన శామ్‌సంగ్ ఇన్‌స్టిట్యూట్

**విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త**

శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్‌స్టిట్యూట్ ఇండియా బెంగుళూరులోని గార్డెన్ సిటీ యూనివర్సిటీ తో కలిసి 'శామ్‌సంగ్ స్టూడెంట్ ఎకోసిస్టమ్ ఫర్ ఇంజనీర్డ్ డేటా' ల్యాబ్‌ని ఏర్పాటు చేసి, విద్యార్థుల అభ్యాసకులకు ఏఐ/ఎంఎల్ డేటా ఇంజనీరింగ్ ప్రపంచంలోకి ప్రవేశించేందుకు ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. ల్యాబ్‌లో జీసీయూ లోని విద్యార్థులు ఫ్యాకల్టీ సభ్యులు ఎస్ ఆర్ ఐ బి లోని సీనియర్ ఇంజనీర్‌తో సహజ భాషా అవగాహన, స్పీచ్ మరియు టెక్స్ట్ రికగ్నిషన్ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న అత్యాధునిక సాంకేతిక రంగాలపై ఉమ్మడి ప్రాజెక్ట్‌ల ద్వారా అనుభవాన్ని పొందుతారు. శామ్‌సంగ్ ఇప్పటికే నాలుగు సీడ్ ల్యాబ్‌లను - రెండు ల్యాబ్ కర్ణాటకలో రెండు ల్యాబ్‌లు తమిళనాడులో ప్రారంభించి, ఏఐ డేటా సంబంధిత ప్రాజెక్ట్‌లలో 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులను నిమగ్నం చేసింది.

# ప్రపంచ స్ట్రోక్ దినంపై అవగాహన : డాక్టరు కుప్పిలి సురేష్ బాబు

**మధురవాడ, నవంబర్, 04, ప్రభాతవార్త**



మెదడులోని ఒక ప్రాంతానికి రక్తాన్ని సరఫరా చేసే నాళాలు మూసుకుపోవడం వలన ఈ స్ట్రోక్ వచ్చును .అయితే సకాలంలో చికిత్స అందిస్తే వ్యక్తులు మరణించే అవకాశం చాలా తక్కువ. స్ట్రోక్ లేదా మెదడు పోటు ను రెండు రకాలుగా చెప్పవచ్చు. రక్తనాళాలు చిట్లడాన్ని హెమరేజిక్ స్ట్రోక్ అని ,రక్తనాళాల్లో క్లాట్స్ లేదా గడ్డ లు ఏర్పడడాన్ని ఇస్కిమిక్ స్ట్రోక్ అని ఉంటారు. ప్రస్తుత కేసుల్లో హెమరేజిక్ స్ట్రోక్ 15 శాతం అయితే ,ఇస్కిమిక్ స్ట్రోక్ 85 శాతం ఉంటుంది అని శాస్త్రజ్ఞులు అంచనా .అయితే సమాజ సేవలో భాగంగా ది పి ఎ%శ% పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు స్ట్రోక్ అవగాహనలో భాగంగా మాట్లాడుతూ పక్షవాతం వచ్చిన వ్యక్తికి శరీరంలో అవయవాలు పని చెయ్యవు. మెదడులో రక్త ప్రసరణలో తేడాలు వచ్చినప్పుడు బట్టి ఈ పక్షవాతం వచ్చును. ఒకప్పుడు 50 సంవత్సరములు పై బడిన వారికి వచ్చిన ఇప్పుడు ఇప్పుడు 30 నుండి 50 సంవత్సరముల మధ్య లో ఉన్నవారికి కూడా వస్తుంది .మన శరీరంలో ప్రతి భాగానికి రక్త ప్రసరణ అవసరము ఎందుకంటే శరీర భాగాలలో వచ్చే రక్తంలో ఆక్సిజన్, పోషకాహారాలు ప్రతి భాగానికి ఎంతో అవసరము అలాగే మెదడుకు రక్త ప్రసరణ కూడా ఎంతో అవసరము .స్ట్రోక్ లక్షణాలు ఏమనగా - రక్తనాళాల లోపలి భాగాలలో కొలెస్ట్రాల్ గడ్డలుగా చేరడం వలన లోపలి భాగము దెబ్బతింటుంది. ఆకస్మాత్తుగా చెయ్యి కాలు పనిచేయకపోవడం ,మాట ముద్దగా నత్తిగా రావడము, ముఖము ఒకవైపు వంకరగా ఉండటం, స్పృహ కోల్పోవడము, చూపు తగ్గడం, అయోమయ స్థితిలో ఉండటం, శరీరం నియంత్రణ తప్పడము ,ఇలా ఏ రకంగా సమస్యలు వచ్చినా ఇవి పక్షవాతం అని గుర్తించి వైద్యుల్ని వీలైనంత త్వరలో సంప్రదించాలి .పక్షవాతం అనేది మెదడులోని రక్త సరఫరా ఆగిన చోటును బట్టి ఆధారపడి ఉంటుంది. పక్షవాతము చాలా ప్రమాదకరమైన జబ్బు. మెదడులో కణాలు ఒకసారి నశించాయి అంటే ఆ నష్టం శాశ్వతంగా ఉంటుంది. పక్షవాతం వలన కాళ్ళు చేతులు చచ్చుబడి పోతే అవి సాధారణ స్థితికి రావడం అసంభవము. స్ట్రోక్ చిన్నది అయితే దాని వలన మోచేయి కాళ్ళు కొద్దిగా ప్రభావితమవుతాయి .అదే పెద్ద స్ట్రోక్ అయితే రోగికి ఒకవైపు భాగమంతా పనిచేయకపోవడం, మాట్లాడే సామర్థ్యం తగ్గడం, అదృష్టవశాత్తు ఇంకొంతమందికి స్ట్రోక్ తరువాత కొన్ని కణాలు కొన్ని కొన్ని గంటలు లేదా నిమిషాలలో తిరిగి రక్తప్రసరణ జరుగును దీనిని మినీ స్ట్రోక్ ఉంటారు. దీనివలన మెదడు పూర్తిగా దెబ్బతినగా పోవడం వలన స్ట్రోక్ హెచ్చరిక చిహ్నాలు కొన్ని నిమిషాలు లేదా గంటలలోనే తెలుసుకోవచ్చును. కారణాలు ఏమనగా - అధిక రక్తపోటు ,మధుమేహము, గుండె జబ్బులు, పొగ త్రాగడం, అల్కహాలు, మత్తు పదార్థాల వాడటం, స్థూలకాయము ,అతి బరువు ,గురక వ్యాధి ,శారీరక శ్రమ లేకపోవడం, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, కొంతమందిలో జన్యుపరంగా, కొన్ని ప్రమాదాల వలన మెదడులో ఇన్ఫెక్షన్ లేదా ట్యూమర్స్ వలన వచ్చును. స్ట్రోక్ రాకుండా ఏం చేయాలి అనగా - స్ట్రోక్ ఒకసారి వచ్చిన వారికి మరల రావచ్చును .ఒకసారి వచ్చిన వారికి వైద్యులు మందులు రాసి ఇస్తారు, కానీ కొంతమంది బాగుంది కదా అని ఆ మందులు ఆపేస్తారు, మరికొంత మంది బాగాలేదని మందులు మానేస్తారు, అసలు మొదటి సారి కూడా రాకుండా ఉండాలి అంటే మధుమేహం రక్తపోటును అదుపులో పెట్టుకోవాలి ,శారీరక శ్రమ చేయాలి, నిద్ర నిద్ర కనీసం ఆరు గంటలు ఉండాలి, కొంతమందికి నిద్రలో గురక వచ్చి నిద్ర మత్తుగా పట్టదు, కానీ ఇది వారికి తెలియక పోవడం వలన పగలు అయ్యేసరికి మగతగా తూలుతూ ఉంటారు.నిర్ధారణ వైద్య పరీక్షలు ఏమనగా - సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ ,ఈ సీ జి పరీక్ష, నర్వ్ కండక్షన్ స్టడీ పరీక్ష. నివారణ చికిత్స ఏమనగా - బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారిలో ప్రాణాలు కాపాడడంలో ప్రతి నిమిషం కూడా విలువైనదే, మొదటి స్ట్రోక్ లక్షణాలు గుర్తించిన మొదటి గంట లోపు కనీసము నాలుగున్నర గంటల లోపు ఆసుపత్రికి చేరితే ప్రాణాపాయం తోపాటు వైకల్యం నుండి కూడా కాపాడవచ్చును. పై విధంగా డాక్టర్ సురేష్ స్ట్రోక్ పై అవగాహనను తెలియజేశారు.

# 55వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**జగదాంబ, నవంబర్, 04, ప్రభాతవార్త**



55వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎల్లమ్మ వీధిలో వార్డు సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు మహిళ అధికారప్రతినిధి దా"తతలపాక సుజాత ఆధ్వర్యంలో జరిగినది సభ్యత్వ నమోదు కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ఒ% నజీర్, నియోజకవర్గం నాయకులు శ్రీ వెల్లంకి భరత్ గార్లు హాజరై సభ్యత్వ నమోదు ప్రారంభించారు కార్యక్రమంలో జి.వీరబాబు, ఇ.ఈశ్వరావు, కె.బాలకృష్ణ, మహేష్, జి.నాగరాజు, జె.ప్రకాష్, ఎల్.శ్రీకాంత్, పి.చంద్రరావు, డి.శేషగిరి,ఎం.అప్పలనాయుడు, ఎస్ చిన్నారెడ్డి, డి.లీలావతి, సి హెచ్,రమా, పాల్గొన్నారు

# చంద్రమౌళీశ్వరునికి అభిషేకాలు

**జగదాంబ, నవంబర్, 04, ప్రభాతవార్త**



టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఆలయ ఈవో జివి రమాభాయి సారధ్యంలో కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు జి భార్గవ శర్మ తెల్లవారుజామున 4 గంటల నుండి ఉమాచంద్రమౌళీశ్వర స్వామి వారికి అభిషేకములు అర్చనలు ఘనంగా నిర్వహించారు . స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కె మస్తాన్ రెడ్డి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ సేవకులు సుకుమార్ , లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు .



అమర్నాథ్ తస్మాత్ జాగ్రత్త : గండి బాబ్జి

వివరాలు 8లో..



ఘనంగా వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనూరాధ జన్మదిన వేడుకలు

వివరాలు 8లో..



## విపిఎ, డిసిఐ ఆధ్వర్యాన ఘనంగా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2024 ముగింపు వేడుకలు



విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఎ) మరియు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) సంయుక్తంగా విజిలెన్స్ అవగాహనా

8 లో

## ఘనంగా కార్తీక మొదటి సోమవారం



శోభాయమానంగా శివాలయాలు బారులు తీరిన భక్తులు

- మిగతా 8లో..



# నక్కపల్లికి మహర్దశ

- మెగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు స్టీల్ కంపెనీలు గ్రీన్ సిగ్నల్
- మొత్తం పెట్టుబడులు రూ.1.4 లక్షల కోట్లు
- మొదటి దశలో రూ.70 వేల కోట్లు
- అందుబాటులో వీసీఐసీ భూములు





**అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ఊపందుకుంది. జిల్లాలో అచ్యుతాపురం, రాంబిల్లి, పరవాడ మండలాలు ఇప్పటికే పారిశ్రామికంగా పరుగులు పెడుతున్నాయి. తాజాగా వీటి సరసన నక్కపల్లి మండలం కూడా చేరింది. కూటమి ప్రభుత్వం రాకతో ఈ మండలానికి మహర్ధశ పట్టిందనే చెప్పాలి.**

నక్కపల్లి, (అనకాపల్లి), నవంబరు 4, ప్రభాత వార్త : గతంలోనే తెలుగు దేశం ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి 4500 ఎకరాల భూములు సేకరించింది. ఈలోగా ప్రభుత్వం మారడం, వైసీపీ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో సేకరించిన భూములు నిరుపయోగంగా మారాయని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేసేవారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలం పారిశ్రామికంగా అన్ని విధాలా అనుకూలంగా ఉండడంతో పెట్టుబడులు పెట్టడానికి పెద్ద పెద్ద కంపెనీలు ఆశక్తి పరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అందించిన ఆహ్వానానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయి. విశాఖపట్నం, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లోని నక్కపల్లి క్లస్టర్లో భారీ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు రంగం సిద్ధం అయింది. సుమారు 1.4 లక్షల కోట్ల రూపాయలతో స్టీల్ ప్లాంట్ నిర్మించడానికి భారత్ కు చెందిన ఆర్సెలర్ మిట్టల్, జపాన్కు చెందిన నిప్పన్ స్టీల్ కంపెనీలు ముందుకు వచ్చాయి. కొద్ది రోజుల్లోనే ఈ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశమై, మిగిలిన అంశాల గురించి చర్చిస్తారని సమాచారం. లాంఛనాలన్నీ పూర్తయితే వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో శంకుస్థాపన జరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నక్కపల్లి మండలంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయాన్ని శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సీఎం చంద్ర బాబు ప్రకటించడంతో ఊ ప్ శ గా నా లం ఎ టూపంచలై నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాగా 70 వేల కోట్ల తో తొలిదశ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 2200 ఎకరాల భూమి కావాలని, 2029 నాటికి పూర్తి చేస్తామని మిత్తల్ కంపెనీ ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. ఈ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి అయితే సుమారు 80 వేల మందికి ఉపాధి దొరుకుతుంది.



## సీఎంను కలిసిన ఈఎన్‌సి వైస్ అడ్మిరల్

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

ఈస్టర్ నావెల్ కమాండ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెద్దార్కర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిశారు. నేవీ డే కార్యచరణ కోసం చర్చించారు. సైనికులు తమ విన్యాసాలను తిలకి ఏంచేందుకు సీఎంను ఆహ్వానించారు. నేవీ ఆధ్వర్యంలో భద్రతా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు.



## వచ్చిన ఫిర్యాదు మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై 193 వినతులు సమర్పించిన ప్రజలు



వివరాలు 8లో..

## జాతీయస్థాయి సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్ర జట్టుకు ఇద్దరు ఎంపిక



విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా కి చెందిన ప్రదీప్ మరియు రాజ్ కుమార్ అనుఇద్దరు ఫుట్బాల్ క్రీడాకారులు జాతీయ సీనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ తలపడే ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ జట్టుకు ఎంపికయ్యారని విశాఖపట్నం జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ చినబాబు తెలియజేశారు వీళ్లు ఈనెల 15 నుంచి అనంతపూర్ ఆర్డిటి గ్రౌండ్లో జరగబోయే సంతోష్ ట్రోఫీ కోసం జరిగే పోరులో ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ టీమ్ కు ఆడుతున్నందుకు విశాఖపట్నం జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ హర్షం తెలియజేశారు

## మాల్దీవుల ప్రజాప్రతినిధులు కలెక్టర్‌తో భేటీ



పంచాయతీ రాజ్, స్వయం సహాయక సంఘాల పనితీరుపై పరిశీలన, అభిప్రాయాల వెల్లడి

- మిగతా 8లో..



## గ్రామాలకు అత్యవసరమైన ఐదు అంశాలపై దృష్టి సారించండి

జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాడేరు, నవంబర్, 04, ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజలకు నిత్యావసరాలైన త్రాగు నీరు, సాగు నీరు, విద్య, వైద్యం, రహదారుల ఏర్పాటుపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సమీక్షలో ఇంచార్జి మంత్రి

8 లో..

## విద్యా రంగానికి.. అధిక ప్రాధాన్యం

కె.జి.బి.వి. వసతి గృహాన్ని ప్రారంభించిన గంటా



విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో రూ. 2 కోట్లతో నిర్మించిన కె.జి.వి.బి. వసతి గృహాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.జి.వి.బి. విద్యార్థినులు, సిబ్బందితో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం

...8లో

# అమర్నాథ్ తస్మాత్ జాగ్రత్త : గండి బాబ్జి

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాటలను ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడారు. సచివాలయంలో ఐటీ మంత్రి ఛాంబర్ లో నీరు కారుతుందని చెబుతున్న మాజీ మంత్రి ఎందుకు బాగుచేసుకోలేకపోయారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు సచివాలయంకు వెళ్ళారా అని ప్రశ్నించారు. స్టార్ హోటల్స్ లో సమావేశాలు నిర్వహించి ప్రజా ధనాన్ని వైసీపీ మంత్రులు వృధా చేశారు. ప్రజా ధనాన్ని ఖర్చు చేసి ఋషికొండ లో భవనాలు ఎందుకు కట్టారో ఎవరికి అర్థం కావడం లేదు. చంద్రబాబు ప్రజలు కోసం కట్టిన ప్రజా వేదికను జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చేశారు. జగన్ 11 లక్షల కోట్ల అప్పులు చేశారు. అమర్నాథ్ మంత్రి గా ఉండి ఎన్ని పరిశ్రమలు తెచ్చారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు విజయసాయిరెడ్డి ని వేసుకొని మరల ఉత్తరాంధ్ర లో పెత్తనం చేలాయించాలని చూస్తున్నారు.వైసీపీ ని వదిలి అనేక మంది బయటకు వస్తున్నారు. అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు. అమర్నాథ్ మంత్రిగా ఉన్న సమయంలో ఎంత దోచుకున్నారో అందరికి తెలుసు. మాజీ మంత్రి అమర్నాథ్ కు బెంగుళూరులో ఉన్న భవనాల ద్వారా నెలకు కోటి రూపాయలు అద్దె రూపంలో వస్తుంది అని చెప్పారు.అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు రాష్ట్ర ప్రజలు వైసీపీ ని 11 సీట్లుకే పరిమితం చేసిన నాయకులకు బుద్ధి రావడం లేదు అని ఎద్దేవా చేశారు జగన్ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాం లో అనేక దొంగ జీఓ లు ఇచ్చారు వాటన్నిటిని సీఎం చంద్రబాబు బయటకు తీస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్ కోసం ఏమి చేశారు. విశాఖ ఉక్కు కోసం ఒక్కసారి అయిన కేంద్రం తో మాట్లాడారా అని ప్రశ్నించారు రైల్వే జోన్ కు భూమి ఇస్తే ఎందుకు కార్యాలయానికి శంకుస్థాపన చేయించలేకపోయారు. విశాఖ ఉక్కు పరిశ్రమ సమస్య పరిష్కారం చేయాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు అని ఉద్ఘాటించారు. ఒకటవ తేదీకే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాము. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ ని వీడడానికి సిద్ధంగా ఉన్నారు అఖరికి ఆ పార్టీ లో జగన్ ఒక్కడే మిగిలిపోతాడు అని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు గొలగాని వీరా రావు, పురుకుటి నారాయణ పాల్గొన్నారు.

# వచ్చిన ఫిర్యాదు మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలి

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### పీజీఆర్ఎస్ లో వివిధ సమస్యలపై 193 వినతులు సమర్పించిన ప్రజలు

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త



వచ్చిన ఫిర్యాదు మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలు సమర్పించే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ముందుగా గత వారం ప్రజలు సమర్పించిన వినతులపై అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. నిర్ణీత కాలంలో ఫిర్యాదులను పరిష్కరించాలని, మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అవసరమైతే జిల్లాస్థాయి అధికారులు ఫిర్యాదుదారులతో మాట్లాడాలని, పూర్వాపరాలు తెలుసుకొని సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని చెప్పారు. పీజీఆర్ఎస్ పై పక్కాగా ఆడిట్ నిర్వహించాలన్నారు.

**వివిధ సమస్యలపై పీజీఆర్ఎస్ కు 193 వినతులు**

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 193 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 61, జీవీఎంసీకి చెందినవి 53, పోలీసు శాఖకు సంబంధించి 11, ఇతర శాఖలకు సంబంధించి 68 ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, డిప్యూటీ కలెక్టర్లు ... పి. శ్రీలేఖ, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు

# అనూరాధ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, నవంబర్, 04, ప్రభాతవార్త



వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, మాడుగుల జెడ్పీటీసీ అనూరాధ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తన కుమార్తె జన్మదిన వేడుకలు దగ్గరుండి పర్యవేక్షించారు. అనూరాధ తల్లిదండ్రులు కేక్ కట్ చేసి కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల ఎంపీపీ రెడ్డి మోహన్, లంకవానిపాలెం సర్పంచ్ వేపాడ దొరబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాడుగుల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనూరాధ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం

### కె.జి.బి.వి. వసతి గృహాన్ని ప్రారంభించిన గంటా



(మొదటి పేజీ నుంచి)

వింత పోకడలతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. 2019లో టీడీపీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన భవనాన్ని కూటమి ప్రభుత్వ హయాంలో తిరిగి తానే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కె.జి.బి.వి.లో విద్య, వసతి సౌకర్యాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పద్మనాభం మండలం టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, కనిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, లీలావతి, సత్యనారాయణ, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ భీమిలి ఇంచార్జ్ కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

**జనవరి నాటికి గుంతలు లేని రోడ్లు**

జనవరి నాటికి గుంతలు లేని రాష్ట్రం లక్ష్యంగా చేపట్టిన "గుంతలు లేని ఆంధ్రప్రదేశ్" పనులను నాణ్యతతో రాజీ పడకుండా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. పద్మనాభం గ్రామంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రోడ్లను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఆర్థిక ఇబ్బందులున్నా మౌలిక సదుపాయాల కల్పనకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామని, అందులో భాగంగానే రాష్ట్రంలో గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు.

## వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి 7న ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త



వినికిడి సమస్యతో బాధపడుతున్న వారికి ఈ నెల 07న ఉదయం 10 గంటలకు విశాఖపట్నం జిల్లా కెజిహెచ్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద డిజబిలిటీ జిల్లా బాలల సత్వర శాలలోని ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ పి జగదీశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెవుడు నివారణ , నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం (ఎన్ పి పి సి డి ) లో భాగంగా దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ ద్వారా ఉచిత పరికరాలు పంపిణీ కోసం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు . ఈ క్యాంపునకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ , రేషన్ కార్డు జిరాక్స్ , రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, సదరన్ సర్టిఫికెట్ , గతంలో వినికిడి పరీక్ష చేయించుకున్నట్టుగా ఆడియోగ్రాఫ్ రిపోర్ట్ తప్పక తీసుకురావాలని సూచించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలే

### విశాఖ సిటీ పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు 77 ఫిర్యాదులు

### నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి

విశాఖ క్రైం, నవంబర్, 04, ప్రభాతవార్త



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 77 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని 77 మంది నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ ఫిర్యాదును సీపీ స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవడతాయని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# మాల్దీవుల ప్రజాప్రతినిధులు కలెక్టర్‌తో భేటీ

### ఏపంచాయతీ రాజ్, స్వయం సహాయక సంఘాల పనితీరుపై పరిశీలన, అభిప్రాయాల వెల్లడి

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పర్యటనలో భాగంగా పలువురు మాల్దీవుల ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో భేటీ అయ్యారు. విజ్ఞానయాత్రలో భాగంగా విశాఖపట్నం జిల్లా పెందుర్తి, తదితర ప్రాంతాల్లో పర్యటించిన వారు పలు పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించారు. పంచాయతీరాజ్ విధానాలు, స్వయం సహాయక సంఘాల పనితీరు, నిర్వహణ, పొదుపు, ఇతర ఆదాయ మార్గాల గురించి అడిగి తెలుసుకున్నారు. పెందుర్తి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి మాల్దీవుల ప్రజాప్రతినిధులు అక్కడి పరిస్థితులను గమనించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అందే సేవలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వ్యవస్థలకు, ప్రజలకు మధ్య ఉండే అనుబంధాల గురించి అవగాహన పెంచుకున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి పలు అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో కలెక్టర్, ఇతర అధికారులతో వారంతా భేటీ అయ్యారు. జిల్లా పర్యటనలో గుర్తించిన అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈసందర్భంగా జిల్లాలోని పరిపాలనాపరమైన అంశాలు, విధానాలు, పద్ధతుల గురించి మాల్దీవుల ప్రజాప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. పలు అంశాలపై వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో డీపీఓ శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఎ. అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మొదటి సోమవారం

### శోభాయమానంగా శివాలయాలు - బారులు తీరిన భక్తులు

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాలు వేకువ జాము నుండే కిటకిటలాడాయి. భక్తులు తమ మొక్కలను తీర్చుకునేందుకు ఆలయాల వద్ద బార్లు తీరారు. ఆలయాల వద్ద ఉన్న ధ్వజస్తంభాల దగ్గర , ఆలయాల మెట్లపై దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయాల్లో వేకువ జాము నుండే ఆలయ అర్చకులు శివునికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. నగరంలో ప్రధాన శివాలయాలు అన్నీ కూడా ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనం కోసం బార్లు తీరారు. ఎక్కడ ఎవరికి ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులు కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ వర్గాలు చర్యలు చేపట్టాయి. కొన్ని ఆలయాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు తమ వంతు సహకారాన్ని అందజేశారు.


# గ్రామాలకు అత్యవసరమైన ఐదు అంశాలపై దృష్టి సారించండి

(మొదటి పేజీ నుంచి)

గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. మన జిల్లాలో ఉన్న మూడు ఐటిడిఎల ఫరిధిలో ఉన్న ప్రాజెక్ట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలను ముఖ్యంగా నీటి వనరులు నీటి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ ఆసుపత్రులలో డాక్టర్లను నియమించినప్పటికీ వారు ఉండటానికి ఇష్టపడటం లేదని, వారికి వసతి సౌకర్యాలు లేవని, అదనంగా కొత్త అంబులెన్సులను కేటాయిస్తే మృతదేహాలను వారి గ్రామాలకు తరలించడానికి వినియోగించాలని మంత్రి దృష్టికి తీసుకు రాగా మంత్రి స్పందిస్తూ 35 అంబులెన్సులు, వంద ఫీడర్ అంబులెన్సులు మంజూరు అయ్యాయన్నారు. స్థానికంగా ఉన్న డాక్టర్లను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేసారు. అరకు ఎంపి డా. తనూజా రాణి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బి పాజిటివ్ బ్లడ్ అవసరమైనప్పటికీ సరిపడినంత నిల్వలు లేవని, సికిల్ సెల్ అనీమియలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సికిల్సెల్ అనీమియా వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి కార్డులు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, వారికి అందించే ఐదు వేల రూపాయల ఫించన్ ను పదివేలకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీషాదేవి మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే అందరు ఎఎన్ఎంలు జిల్లాకు వస్తారని స్పష్టం చేసారు. అదేవిధంగా ఇటీవల వరదలకు పాడైన 43 కిలోమీటర్ల సీలేరు రహదారి నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047ను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తాగు నీరు సరఫరాకు అవసరమైన నీటి వనరులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దార్, సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రి, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గనైజర్ సైబర్ క్రైం కేసులో మరో 16 మంది నిందితులు అరెస్ట్

విశాఖ క్రైం, నవంబర్, 04, ప్రభాతవార్త



ఇటీవలే ఆన్‌లైన్ ఆర్గనైజ్డ్ క్రైం కేసును విశాఖ పోలీసులు ఇటీవలే చేజించి ప్రదాన నిందితులను అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ కేసులో సోమవారం 16 మంది నిందుతులను అరెస్ట్ చేసినట్టు విశాఖపట్నం నగర సిపి శంఖబ్రత బాగ్చీ తెలిపారు. గిరిష్ అండ్ గ్యాంగ్ నడిపిన ఈ దందాలో కొన్ని వేల మంది ఆర్థికంగా నష్టపోయారు..13 రాష్ట్రలలో వీరిపై కేసులు నమోదయ్యాయన్నారు. వీరి వద్ద నుండి 478 మ్యూల్ బ్యాంక్ అకౌంట్ లతో మోసాలకు పాల్పడినట్టు గుర్తించి వాటిని సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ స్కామ్ లకు టెలికాలర్స్ గా వున్నా 11 మంది అమ్మాయిలు కూడా అరెస్ట్ ఐన వారి లిస్ట్ లో వుండటం విషయమన్నారు. టెలిగ్రాం, ఇతర సోషల్ మీడియాల ద్వారా ఈ మోసాలకు తెర లేపారని.. అందుకే ఎవ్వరైనా అపరిచితులతో సోషల్ మీడియా వేదికగా వివరాలు పొందుపరచవద్దని, మోసానికి గురి కావద్దని తెలిపారు.

# గుర్తు తెలియని వాహనంతో ఢీ

విశాఖ క్రైం, నవంబర్, 04, ప్రభాతవార్త

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒక వ్యక్తి గాయాలపాలయ్యాడు. దీనికి సంబంధించి పోలీసులు పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మరికవలస ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 4 వ తేదిన 2 గంటల సమయంలో ద్విచక్ర వాహనం పై వెళుతున్న రిపోర్టర్ వడ్డాడి సత్యం వాహనాన్ని గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొనడంతో సత్యం చెయ్యి విరిగి తీవ్రంగా గాయాలపాలయ్యాడు. దీంతో పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## విపిఎ, డిసిఐ ఆధ్వర్యాన ఘనంగా

## విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2024 ముగింపు వేడుకలు

(మొదటి పేజీ నుంచి)

వారోత్సవాలు- 2024 ముగింపు వేడుకలను నవంబర్ 4న పోర్ట్ పరిపాలనా భవనంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. సీబీఐ ఎస్పీ శ్రీ మురళీ రాంభా, ఐపీఎస్, ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకు నిర్వహించిన విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సంవత్సరం " దేశం యొక్క శ్రేయస్సు కోసం సమగ్రత మరియు సంస్కృతి" అనే థీమ్ తో నిర్వహించారు. సత్యనిష్ట, పారదర్శకత మరియు అవినీతిరహిత సమాజం సృష్టించడం ద్వారా భారతదేశ స్థాయిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలు, ఎలోక్యూషన్, క్విజ్, వ్యాస రచన మరియు విక్రేతల సమావేశం వంటి కార్యక్రమాలను నిర్వహించింది. పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేసారు. పి.ఎస్.ఎల్. స్వామి, ఐఓఎఫ్ఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మరియు ఇతర విభాగాధిపతులు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోర్ట్ కార్యదర్శి శ్రీ టి వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు అందజేశారు.

## స్కిల్ సెన్సెస్ సర్వేకోసం ప్రజల వద్దకు వచ్చే

# ఎన్యుమరేటర్లకు సహకరించండి

### జీవీఎంసీ జోన్ -6 జెడ్సీ బి ఆర్ ఎస్ శేషాద్రి

గాజువాక, నవంబర్, 04, ప్రభాతవార్త



స్కిల్ సెన్సెస్ సర్వేకోసం ప్రజల వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలని జీవీఎంసీ గాజువాక జోన్ -6 జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి ప్రజలను కోరారు. గాజువాక జోనల్ కార్యాలయంలో స్కిల్ సెన్సెస్ సర్వేలో భాగంగా సోమవారం విశాఖ జిల్లాలో సర్వేచేబట్టబోయె ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్సీ శేషాద్రి మాట్లాడుతూ స్కిల్డెవలప్మెంట్ శాఖామంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రంలోని 15 నుండి 59 వయస్సు మధ్య గల వ్యక్తులకు సంబందించిన విద్యా అర్హతలు, ఉద్యోగ అనుభవం,వారి మేరుగైన ఉద్యోగ ఆ సక్తులను సేకరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ను నైపుణ్యాభివృద్ధి గా తీర్చిదిదేందుకు స్కిల్ సెన్సెస్ సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే గుంటూరు జిల్లా మంగళగిరి,తాటికొండ నియోజక వర్గంలోని తుళ్ళూరు మండలం పరిదిలో స్కిల్ సెన్సెస్ సర్వేను పైలట్ ప్రాజెక్ట్ చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఏపీ లో అన్ని జిల్లాలో నవంబర్ 2వ వారంలో ప్రారంభం కాబోతున్న స్కిల్ సెన్సెస్ సర్వేలో భాగంగా విశాఖ జిల్లాలో సర్వేచేబట్టబోయె ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్కిల్ సెన్సెస్ సర్వేకు సంబందించి జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా జాయింట్ కలెక్టర్, నోడల్ ఆఫీసర్, డి ఎస్ డి ఓ,డిఇ ఓ లు కో ఆర్డినేటర్గాను మండల పరిదిలో ఎం పి డి ఓ పట్టణ ప్రాంతం మండలాల్లో మున్సిపల్ కమీషనర్ నోడల్ ఆఫీసర్గా వ్యవహరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సచివాలయాన్ని యూనిట్గా తీసుకుని సదరు సచివాలయ జనవాసాలను క్లస్టర్లగా విభజించుకుని ఒక్కో క్లస్టర్కు ఒక ఎన్యుమరేటర్ను నియమించుట ద్వారా సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్కు నిర్థష్ట కుటుంబాలను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. ఈ మొత్తం సర్వే కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ,ఎం డి, సి ఇ ఓ గణేష్ కుమార్ ఐ ఏ ఎస్ నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. రాష్ట్రంలో యువతలోనున్న నైపుణ్యాలను గుర్తించి వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో అందుబాటులో ఉన్న మానవ వనరులకు,పరిశ్రమలకు కావల్సిన అర్హత కలిగిన మానవవనరులను మధ్య అంతర్యాన్ని తగ్గించే భృహత్తర కార్యక్రమమే ఈ స్కిల్ సెన్సెస్ సర్వే అని సర్వే సందర్భంగా సంబందిత ప్రజల వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించడ0 ద్వారా ఆంధ్రప్రదేశ్లోని నైపుణ్యాభివృద్ధిని కొనసాగించడంలో ప్రజలందరు సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ ఓ లు దుర్గాప్రసాద్,గంగాధర్, జీవీఎంసీ అధికారులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఉమారామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో

# కార్తీక సోమవార పూజలు

గాజువాక, నవంబర్, 04, ప్రభాతవార్త



గాజువాక, ఉడాకోలనీ డబుల్ రోడ్డులో గల శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. జగన్నాధరావు, ఆలయ అర్చకులు పూజ్యం విష్ణుశర్మ, పూర్ణయ్య, సభ్యులు ఇందల పైడిబాబు తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# 'శ్రీ కృష్ణ కథాకేళిస'కి జనం బ్రహ్మారథం

### ఎన్ఎండీప 24వ వార్షికోత్సవంలో కూచిపూడి నృత్యనాటకం

### సంస్థ ప్రిన్స్‌పల్ నాట్యశ్రీ కేవీలక్ష్మికి శిష్యుల పుష్పాభిషేకం



జగదాంబ, నవంబర్, 04, ప్రభాతవార్త

కూచిపూడి నృత్యనాటకం జన నీరాజనాలందుకుంది. గీటురాయి వంటి జాతీయ, అంతర్జాతీయ నృత్యోత్సవాల నిర్వహణకు పేరొందిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ 24వ వార్షికోత్సవం సోమవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో బ్రహ్మాండంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ ప్రిన్స్‌పల్ 'నాట్యశ్రీ' కేవీ లక్ష్మి నృత్యపరికల్పనలో విద్యార్థినులు రసవత్తరంగా ప్రదర్శించిన 'శ్రీ కృష్ణ కథాకేళిస ఆబాల గోపాలాన్నీ కట్టిపడేసింది. నంది పురస్కార గ్రహీత భారతీభూషణ రాంభట్ల నృసింహ శర్మ ఈ కథాంశం గంటన్నర నిడివిలో శ్రీ కృష్ణుడి జననం నుంచి మధుర వెళ్లి కంసుడ్ని వధించం వరకూ ఉన్న కీలక ఘట్టాలను సాక్షాత్కరింపజేసింది. కూచిపూడి అగ్రహారంలో భాగవతుల సంప్రదాయాన్ని అనుసరించి గణపతి స్తుతి అంశంతో ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. గానలోల... అంటూ సాగే గీతానికి రసరమ్యభావాలొలికించే గోపికలు లయబద్ధంగా నృత్యం ప్రదర్శించడంతో కథనంలోకి ప్రేక్షక హృదయాలను శృతి చేశారు. దేవకి రంగ ప్రవేశం ఆ తర్వాత పసిపిల్లల్ని పైశాచికంగా వధించిన విధానాన్ని తెలుసుకుని ఆమె హృదయం తల్లడిల్లిపోతుంది. వసుదేవుడు పసిబిడ్డను చాకచక్యంగా నందుడికి అప్పగించడంతో కథనం చెరసాల నుండి గోకులంలోకి వెళ్లడం అక్కడ ఆటపాటలతో వెన్నదొంగ, చిలిపి చేష్టలతో చిన్నికృష్ణుడి అల్లర్లు గోపికల్ని ఆటపట్టించడాలు భలే ముచ్చటగొలిపాయి. పసితనంలో స్థన్యమివ్వడానికి పాలతల్లిలా మారువేషంలో వచ్చిన పూతన సంహారంలో కృష్ణలీలల పర్వం ఒక గగుర్పాటు కొందరికి ఉలికిపాటు కలిగిస్తుంది. గోపికల ఫిర్యదు మేరకు వెన్నదొంగను పాల బుగ్గల పసివాడైన కృష్ణణ్ణి రోలుకు తాళ్లతో కట్టేసిన తల్లి యశోద... అంత పెద్ద రోలును సనాయాసంగా దొర్లించుకుపోయి చెట్ల మధ్య ఇరుక్కని చెట్లను పెల్లించడంతో ఆ చెట్ల నుంచి శాప విముక్తి, మట్టి తినే కృష్ణణ్ణి దండించే క్రమంలో నోరు తెరచి చూడగా తల్లికి శ్రీ కృష్ణుడి విశ్వ రూప దర్శనం అద్భుతం. కళింగమధనం, గోవర్ధనగిరిని చిటికెనవేలితో అమాంతం ఎత్తేయడం, మథుర వెళ్లడం, కంసుణ్ణి వధించడంతో కథ సుఖాంతమౌతుంది ఇదీ టూకీగా శ్రీ కృష్ణ కథాకేళి. ఇందులో చిన్ని కృష్ణుడుగా ఈశా, యశోద గా భాగ్యశ్రీ బత్తిన సన్నివేశాలను పండించి ప్రేక్షక హృదయాలను దోచుకున్నారు కృష్ణుడిగా తేజశ్రీ బత్తిన అద్భుతమైన పాత్రపోషణం, రాధగా మౌనిక కట్టా నటనం, వీరిద్దరి మధ్యా ప్రణయ సన్నివేశాలు భలే రక్తికట్టాయి. కంసుడిగా, కాళింగుడిగా హారికా రెడ్డి ద్విపాత్రాభినయం చేశారు. పూతన పాత్రు శాంతి న్యాయం చేశారు. కేవీ లక్ష్మి నృత్యపరికల్పన, ఆయువుపట్టు వంటి దర్శకత్వ పటిమ నృత్యనాటకాన్ని తిలకించే ప్రేక్షకులు ఆద్యంతం సీట్లకు అతుక్కుపోయే అయస్కాంత శక్తిలా ఉంది. రాంభట్ల రచనా సామర్థ్యం బహుదా ప్రశంసలందకుంది. శాంతి సమకూర్చిన సంగీతం, మారుతి ఆహార్యం ప్రదర్శన స్థాయిని ఉన్నతంగా ఉంచాయి. ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు, ఎన్ఎండీఏ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ (గౌడ్) సభా నిర్వహణ హుందాగా ఉంది. జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థిను కూచిపూడి సంప్రదాయ గురుశిష్యపరంపరకు అద్దంపట్టేలా తమ నాట్యాచారిణి కేవీ లక్ష్మకి పాదాభిషేకం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. జూనియర్ విద్యార్థినులు ప్రదర్శించిన శ్లోకాలు, సంయుత, అసంయుత హస్తాలు వంటి నాట్యారంభ పాఠాలు ప్రేక్షకులల్లో నాట్యాభిలాషను పెంచేలా ఉన్నాయి. విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులతో ఆడిఓరియం కిటకిటలాడింది.

## జోన్-3 పరిధిలో స్కిల్ సెన్సెస్ సర్వేలో

# ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, నవంబర్, 04, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-3 పరిధిలో స్కిల్ సెన్సెస్ సర్వే కొరకు ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించడం అయినదని జోన్-3 కమిషనర్ కె.శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ ప్రపంచంలోను మరియు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాలలో మరియు స్కిల్డెవలప్మెంట్ శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలోని 15 నుండి 59 వయస్సు మధ్య గల వ్యక్తులకు సంబందించిన విద్యా అర్హతలు, ఉద్యోగ అనుభవం మరియు వారి మెరుగైన ఉద్యోగ ఆ సక్తులను సేకరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ను నైపుణ్యాభివృద్ధి గా తిర్చిదిద్దేందుకు చేపట్టిన బృహతర స్కిల్ సెన్సెస్ సర్వే జరుగునన్నారు. ఇప్పటికే గుంటూరు జిల్లా మంగళగిరి మరియు, తాటికొండ నియోజక వర్గంలోని తుళ్ళూరు మండలం పరిదిలో స్కిల్ సెన్సెస్ సర్వేను బపైలట్ ప్రాజెక్ట్ చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాలో నవంబర్ 2వ వారంలో ప్రారంభం కాబోతున్న స్కిల్ సెన్సెస్ సర్వేలో భాగంగా ఈ రోజ మన జిల్లాలో సర్వేచేబట్టబోయే ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్కిల్ సెన్సెస్ సర్వేకు సంబందించి జిల్లా కలక్టర్గారి పర్యవేక్షణలో జిల్లా జాయింట్ కలెక్టర్, నోడల్ ఆఫీసర్ గారు, %ఞాణఉ% మరియు %ఞజుఉ% లు కో ఆర్డినేటర్గాను మండల పరిదిలో %వీూణఉ% గారు పట్టణ ప్రాంతం మండలాల్లో మున్సిపల్ కమిషనర్ నోడల్ ఆఫీసర్గా వ్యవహరిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో సచివాలయాన్ని యూనిట్గా తీసుకుని సదరు సచివాలయ జనవాసాలను క్లస్టర్ గా విభజించుకుని ఒక్కో క్లస్టర్కు ఒక ఎన్యుమరేటర్ను నియమించుట ద్వారా సర్వే నిర్వహించబడుతుంది. ప్రతి ఎన్యుమరేటర్కు నిర్దిష్ట కుటుంబాలను మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం సర్వే కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి గారు మరియు MD & CEO Sri Ganesh Kumar, I.A.S నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. ఈ స్కిల్ సర్వే లో బాగంగా జోన్-III పరిధిలో ఉన్న 14 నుంచి 27వ వార్డుల సచివాలయం కార్యదర్శులకు, స్కిల్ డెవలప్మెంట్ ఏరియా కోర్డినేటర్లు అయిన కుమారి సుగుణ, శ్రీ రామకృష్ణ మరియు జోనల్ మాస్టర్ ట్రైనర్స్ ఆర్ నూతన కుమార్ రెడ్డి డి ఆనంద్ కుమార్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమం పూర్తి చేయడమైనదని జోనల్ కమీషనరు కె.శివప్రసాద్ తెలిపారు.

## గిరిజన సంక్షేశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఘన స్వాగతం



పాడేరు, నవంబర్4, ప్రభాతవార్త

జిల్లా ఇంచార్జ్ మంత్రి, గిరిజన సంక్షేమ, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఘన స్వాగతం లభించింది. సోమవారం పాడేరు పర్యటనలో భాగంగా ముందుగా గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ అమ్మవారి పాదాలను మంత్రి దర్శించుకున్నారు. మంత్రి పేరిట అమ్మవారిపాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో జిల్లా జాయింట్ కలక్టర్ డాక్టర్ ఎంజె అభిషేక్ గౌడ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, స్థానిక టిడిపి, జానసేన పార్టీ నేతలు వంపూరి గంగులయ్య, ఎంపీపీ ఎస్. రత్నకుమారి, బొర్రా నాగరాజు, బొర్రా విజయ రాణి, పొంగి పాండురంగ స్వామి,బాకురు వెంకట రమణ రాజు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## వాసవి క్లబ్ గవర్నర్ పదవికి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక నిర్వహించాలి



అనకాపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన వాసవీ క్లబ్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. క్లబ్ రూపొందించిన నిబంధనల మేరకు ఉన్నత పదవులు, ఎన్నికలు ఒక పద్ధతి ప్రకారం నడిచేవి. అయితే ఇందులో రాజకీయాలు చోటు చేసుకోవడంతో న్యాయం చేయాలంటూ వాసవి సేవకులు హైకోర్టును ఆశ్రయించడం విశేషం. అనకాపల్లి జిల్లా వాసవి ఇంటర్నేషనల్ గవర్నర్ పదవికి ఎన్నికలు నిర్వహించాలని, ఏకపక్షంగా నిర్ణయాలు సరికాదని అనకాపల్లి జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ శ్రీనాథ్ వెంకట మాధవ్ (మధు) ఉమ్మడి హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఆయన సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనకాపల్లి జిల్లా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో 73 ఇంటర్ క్లబ్బులు, 4300 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. ప్రతి ఏటా వాసవి క్లబ్ గవర్నర్ పదవికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ నిబంధనలు మేరకు వైస్ గవర్నర్ ను గవర్నర్ గా నియమిస్తూ రావడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోసం గత నెల అక్టోబర్ 13 వ తేదిన పాడేరు మోదకొండమ్మ ఆలయంలో నలుగురు దరఖాస్తు చేసుకొనగా వాసవి జిల్లా ఎన్నికల అధికారి శ్రీనాథ్ శ్రీను వాటిని ఆమోదించారని అన్నారు. 15వ తేదిన నలుగురిలో ఒకరైన కె సోమరాజు తన దరఖాస్తు వెనక్కు తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన ముగ్గురు దరఖాస్తులను హైదరాబాద్‌లో గల వాసవి ఇంటర్నేషనల్ హెడ్ ఆఫీసుకి పంపగా అక్టోబర్ 22వ తేదిన ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి అకారణంగా పసుమర్తి మల్లికార్జున రావు, శ్రీనాథ్ వెంకట మాధవ్‌ల రెండు దరఖాస్తులను తిరస్కరించి కె.పార్వతి (పూర్ణిమ) కు ఏకగ్రీవంగా వాసవి గవర్నర్ పదవి కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. ఈ విషయమై వాసవి ఇంటర్నేషనల్ ఎన్నికల అధికారి ఆగిరి వెంకటేష్ కు ఫిర్యాదు చేయగా మీ జిల్లా ఎన్నికల అధికారి మీకు వ్రాత పూర్వకంగా వివరణ ఇస్తారని సమాధానం ఇచ్చారన్నారు. వాసవి అర్బిట్రేషన్ కమిటీ చైర్మన్ ఏ వీ ఎస్ ఎన్ గుప్తాకి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారికి మెయిల్ చేసినా ఫలితం లేకపోయిందని, వాసవి గవర్నర్ పదవికి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించక తప్పలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి రూరల్ జోన్ ఛైర్మన్ టీఎస్ గుప్తా, వీ మల్లేశ్వరరావు, ఎన్ఎంవీ ప్రసాద్, జీఆర్ఎల్ నారాయణ, పి.అయ్యప్ప, పీ.భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివాలి విత్ మై భారత్



అరకులోయ, నవంబర్ 4, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విశాఖపట్నంకు చెందిన నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో దివాళి విత్ మై భారత్ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా నెహ్రూ యువ కేంద్రంతో కలిసి కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అరకు పరిసర ప్రాంతాల్లో వివిధ దుకాణాల ముందు పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారిలు మాట్లాడుతూ అందాల అరకులోయను అందంగా ఉంచాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అధ్యాపకులు ఎస్.అప్పారావు, ఎస్.సోంబాబు, యువతీ యువకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, నవంబరు 4, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి అధికారులను ఆదేశించారు. ప్రజలు తెలియజేసిన సమస్యల గూర్చి వివరాలను అధికారులను వెంటనే అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీచేసారు. అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కారం చూపాలని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, ఎస్డిసి సుబ్బలక్ష్మీ, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి ఎస్పీ తుహీన్ సిన్హా



ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త

పట్టణంలోని దీపావళి రోజు నుండి నాగుల చవితి రోజు వరకు శ్రీ శ్రీ భూలోకమాంబ అమ్మవారి పంచ రాత్రుల మహోత్సవాల సందర్భంగా సోమవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సింహ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎస్పీకి భూలోకమాంబ అమ్మవారి ఫోటోలు అందజేశారు. అనంతరం నాగుల చవితి రోజు నేడు పట్టణంలో జరగబోయే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సిబ్బందికి తగిన సూచనలు చేశారు అమ్మవారి కమిటీ సభ్యుల నుండి వివరాలను తెలుసుకున్నారు. సాయంత్రం 7:30కి ప్రోగ్రాములు ప్రారంభించి 11గంటలకు ముగించాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు. ప్రతి ప్రోగ్రాం దగ్గర సీసీ కెమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డి.ఎస్.పి సత్యనారాయణకు ఆదేశించారు పట్టణంలోని ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలని సిబ్బందిని తగిన స్థాయిలో నియమించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆలయ ధర్మకర్త పిల్లా రామకుమారి ఎస్పీకి నాగుల చవితి రోజు జరిగే ప్రోగ్రాముల గురించి పూర్తిస్థాయిలో వివరించారు విఐపిల కోసం ప్రత్యేక రహదారి ఏర్పాటు చేసినట్లు కూడా ఎస్పీ దృష్టికి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు ప్రోగ్రాములు అన్ని ఒకేసారి ప్రారంభమయ్యేటట్లు చూసుకోవాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు అనంతరం పట్టణంలో స్టేజ్ ప్రోగ్రాములు నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు డీఎస్పీ సత్యనారాయణ సీఐ ధనుంజయ్ రావుకు పూర్తిస్థాయిలో సూచనలు చేశారు ప్రోగ్రాములు ప్రారంభమైనప్పుడు నుంచి ముగించే వరకు కనుక అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. డిఎస్పీ సత్యనారాయణ, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, టౌన్ ఎస్ఐ సావిత్రి, రూరల్ ఎస్సై ఉపేంద్ర ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి: జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాడేరు, నవంబర్4, ప్రభాతవార్త

గిరిజన యువత ఉన్నతంగా చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యా రాణి పిలుపు నిచ్చారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎపి ఆర్ కళాశాలలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. మత్తు పదార్ధాలతో జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని దీనిని అందరూ గమనించాలన్నారు. తలిదండ్రులు చెప్పిన మాట విని మంచిగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించాలని మంత్రి సూచించారు. పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్ధులకు త్వరలోనే కాస్మోటిక్స్ అందజేస్తామన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలని మంత్రి అన్నారు. ఆడ పిల్లలను మాత్రమే కాదు మగ పిల్లలను సంస్కార వంతంగా పెంచాలని మంత్రి పేర్కొన్నారు. బాగా చదువుకుని జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు అధికారులు గా ఎదగాలన్నారు. మాలాగా రాజకీయ నాయకులు కావద్దని మంత్రి అన్నారు. శారీరకంగా దృఢంగా ఉండడానికి ఆటలు ఆడుకోవాలన్నారు. విద్యార్ధులు మొబైల్ ఫోన్లుకు దూరంగా ఉండాలని చెప్పారు.క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత పదవులు అదిరోహించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం ఎం.ఎల్.ఎ శిరీషా దేవి, ఐసిడిఎస్ పి.డి. ఎన్.సూర్యలక్ష్మి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద అన్న సమారాధన..



నక్కపల్లి, ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా మొదటి సోమవారం మండలంలోని ఉపమాక శివాలయానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారన్న నేపథ్యంలో ఆలయ కమిటీ గ్రామస్తులు పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## ఏకలవ్యలో విద్యార్థులు విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన పి.ఓ



రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల ఏకలవ్య పాఠశాలలో నూతనంగా నిర్మించిన విద్యార్థుల విశ్రాంతి భవనాన్ని సోమవారం ఉదయం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం ప్రారంభించారు. రాజవొమ్మంగి, అడ్డతీగల రెండు విభాగాలకు చెందిన 600 మంది విద్యార్థులకు ఉన్న విశ్రాంతి భవనం సరిపోక పోవడంతో అదనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. గత సంవత్సర విద్యాప్రగతిని ప్రిన్సిపాల్‌లు కృష్ణారావు, అరుణ్ పురోహిత్‌లను అడిగి తెలుసుకున్నారు. మెనోపై విద్యార్థులను అడగటం జరిగింది. తెలుగు, ఫిజిక్స్ ఉపాధ్యాయులు కొరత ఉందని ప్రిన్సిపాల్ కృష్ణారావు పి.ఓ దృష్టికి తెచ్చారు. ఎంపిక ప్రక్రియ త్వరలో భర్తీ చేయడం జరుగుతుందని పి.ఓ అన్నారు. ఉపాధ్యాయులు కోసం నిర్మించి ప్రారంభానికి సిద్ధమయిన నివాస గృహ సముదాయాలపై పి.ఓకు ప్రిన్సిపాల్ తెలుపగా, ఈనెలలో ప్రారంభిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత ప్రగతి ని సాధించాలని విద్యార్థులకు పి.ఓ సూచించారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఒక మహాయజ్ఞం లా నిర్వహించాలి : ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త

నియోజవర్గంలోని రాంబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సమావేశాన్ని ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు మహాయజ్ఞంలో జరగాలని తెలుగుదేశం పార్టీ సభ్యత్ నమోదు ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో జరపాలని సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుం దని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం ప్రతి కార్య కర్త పాటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని త్వరలో ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఎవరు అదే పరవద్దని తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు పెట్టిన పేరని సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వైద్య విద్య రంగంలో కూడా ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. లాలం భవాని భాస్కర్ మాట్లా డుతూ ఎలమంచి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉందని ప్రతి కార్యకర్త సమయం ఇచ్చి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ మొదటి స్థానంలో నిలవాలని కోరారు. మండల సీనియర్ నాయకులు రవిరాజు, సేనాపతి నాగేశ్వరరావు, ఎర్రిపల్లి చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, రవి రాజు వేగి రాము బద్ది రమణ అజయ్ గోవింద్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్‌తో "బోడపాటి"



నక్కపల్లి, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పిఠాపురం పర్యటనలో భాగంగా సోమవారం పిఠాపురం వచ్చిన ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు పాల్గొన్నారు. ఆయనతోపాటు పిఠాపురం నియోజకవర్గంలో పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## సత్వర న్యాయం అందిస్తాం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 30 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందా య న్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ప్రారంభం.. శివాలయాల్లో కార్తీక మాస పూజలు

కసింకోట, నవంబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోటలోని శివాలయం, బయ్యవరం తాళ్లపాలెం నర్సింగ పల్లి, వెదురుపర్తి, పల్లపు సోమవారం, ఏఎస్పేట తదితర గ్రామాల్లో గల శివాలయాల్లో సోమవారం కార్తీక మాస పూజలు భక్తులు, ప్రజలు జరిపారు. అభిషేకాలు, దీపారాధనలు జరిపారు. శివాలయాలలో మహిళలు అధికంగా పాల్గొని దీపారాధనలు చేశారు.

## ఉత్సవాలు వచ్చే భక్తులు కోసం ట్రాఫిక్ మళ్లింపు డి.ఎస్.పి సత్యనారాయణ



ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త

పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లోని పరవాడ డిఎస్పి కెవి సత్యనారాయణ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ భూలోకమాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచ రాత్రుల ఉత్సవాల సందర్భంగా నేడు ముగింపు సందర్భంగా అనకాపల్లి నుండి ఎలమంచిలి వచ్చే ప్రజలు వారి యొక్క వాహనాలను ఎలమంచిలి ఎంట్రెన్స్‌లో ఉన్న గోవిందు పెట్రోల్ బంక్ పక్కన ఉన్న చెరుకుల కాటా వద్ద ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని శ్రీ చైతన్య స్కూలు దగ్గర అందరికి చేసుకోవాలని సూచించారు. కొనివైపు నుండి ఎలమంచిలి వచ్చే ప్రజలు యొక్క వాహనాలను ఎలమంచిలి ఎంట్రన్స్ లో విజయలక్ష్మి పెట్రోల్ బంక్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు నేడు సాయంత్రం నాలుగు గంటల నుండి అచ్చుతాపురం వైపు నుండి ఎలమంచిలి వచ్చే ప్రజలు వారి వాహనాలను ఎలమంచిలి కలిపి పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న పెంకులు ఫ్యాక్టరీ దగ్గర ఖాళీ స్థలం నందు పార్టీ చేసుకోవాలని సూచించారు ఎస్ రాయవరం నుండి ఎలమంచిలి వచ్చే ప్రజలు వారి వాహనాలను ఎలమంచిలి రామచంద్రమ్మ గుడి వద్ద పార్కింగ్ చేసుకోవాలని సూచించారు నేడు ఉదయం 11 గంటల నుండి భారీ వాహనాలు ఎలమంచిలి ఊరిలోకి వచ్చుటకు అనుమతి లేదని హైవే మీదుగా అనకాపల్లి మళ్లించడం జరిగిందని సూచించారు ఉదయం 11 గంటల నుండి కంపెనీకి వెళ్లి బస్సులు లారీలు అచ్చుతాపురం మీదుగా అనకాపల్లి హైవే కి దారి మళ్లించడం జరుగుతుందని తెలిపారు. ముగింపు ఉత్సవాల రోజున సందేహస్పదమైన కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం తెలుపవలసిందిగా తెలియజేశారు ముఖ్యముగా ఉత్సవాలకు వచ్చే భక్తులు ప్రజలు తప్పనిసరిగా పార్కింగ్ నియమాలను పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పట్టణ ఎస్సై సావిత్రి రూరల్ ఎస్సై ఉపేంద్ర ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక మాసం మొదటి సోమవారంతో కిక్కిరిసిన శివాలయాలు

### శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి ఆలయంలోబారులు తీరిన భక్తులు

### -శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో మన్యంలో శివాలయాలు అన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. శివాలయాలన్నీ శివనామస్మరణతో హరహర మహాదేవ శంభో శంకర అంటూ ఆ పరమేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి శివుని ఆశీస్సులు పొందారు.పాడేరు పట్టణం పురాతన శివాలయం శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు సోమవారం ఉదయం నుంచే బారులు తీరారు. దీంతో శ్రీ ఉమా నీల కంటేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది.ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ ఉమా నీలకంటేస్వర ఆలయం లో భక్తులకు అహ్లాద కరమైన వాతావరణం ఉండటంతో పాటు పరమేశ్వరుని, శ్రీ వేంకటేశ్వర స్వామి,శ్రీ రాజరాజేశ్వరి,అయ్యప్ప స్వామి,సుబ్రమణ్యం స్వామి,త్రిమూర్తులు ఇలా పలు దేవుళ్ళ విగ్రహాలు కొలువుదీరి ఉండటంతో అధిక సంఖ్యలో భక్తులు ఈ ఉమా నీలకంటేశ్వర స్వామి దేవాలయానికి వస్తున్నారు. తొలి కార్తీక సోమవారం కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న స్వయంభూ శివాలయం, త్రిలింగ దేవాలయం ఇతర శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో జిల్లాలోని సముద్ర తీర ప్రాంత లకు, నదులకు విచ్చేసి పుణ్య స్నానాలు ఆచరిస్తారని దానికి అనుగుణంగా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్ర తీరం ప్రాంతాల వద్ద స్థానిక పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలతో పాటు యాత్రికుల రక్షణ కొరకు గజ ఈత గాళ్ళను నియమించామన్నారు. కార్తీక మాసం సందర్భంగా సముద్ర తీర ప్రాంతాలు మరియు ఇతర నదులు వద్ద పవిత్ర స్నానాలు ఆచరించడానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రత ఏర్పాట్లను చేశామన్నారు. పోలీసు శాఖ హెచ్చరికలు, సూచనలను పాటిస్తూ క్షేమంగా స్నానాలను ఆచరించాలని భక్తులకు సూచించారు. పోలీసు శాఖ నిబంధనలను పాటించకపోయినా, భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కార్తీక మాసంలో సోమవారాలు, ముఖ్య రోజుల్లో ఎక్కువ మంది భక్తులు శివాలయాలకు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు స్టేషను పరిధిలోని ముఖ్యమైన శివాలయాలను గుర్తించి, దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి దొంగతనాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అదే విధంగా కార్తీక మాసంలో వన భోజనాలు, పికినిక్స్ నిర్వహించే ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా చూడాలని, పెట్రోలింగు, బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఈవ్ టీజింగ్స్, చైన్ స్నాచింగ్స్, యువత మధ్య గొడవలు, కొట్లాటలు జరగకుండా చూడాలని, అన్ని ముందస్తు చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు.

## పాడేరులో ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు



పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఈరోజు పాడేరు మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సదరు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన కార్ర్యమంలో గ్రామ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పీఎస్ కుమార్,డీ సిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణారావు, లీడ్ బ్యాంకు అధికారి నాయుడు, సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షుడు నాగభూషణం పాల్గొన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ, వృద్ధుల సంరక్షణ, పోషణ భాధ్యతలు బిడ్డలు విస్మరిస్తే, వారి ద్వారా సంక్రమించిన ఆస్తులను తిరిగి పొందే హక్కును వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వృద్ధుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై వీధినాటకాల ద్వారా అవగాహన కల్పిస్తామని చెప్పారు. గ్రామ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పీఎస్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం సమాజంలో ప్రతీ ఒక్కరి భాధ్యత అని, వారిని భారంగా భావించకుండా వారి అనుభవాన్ని,జ్ఞానాన్ని ప్రస్తుత తరం నేర్చు కోవాలన్నారు. వృద్ధులు సంరక్షణ పట్ల కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలని,వారికి మంచి ఆహారం, దుస్తులతోపాటు వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 ను వినియోగించు కోవాలని కోరారు. డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ వృద్ధులు తరచుగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, సక్రమంగా మందులు వాడాలని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు పొందాలని సూచించారు. త్వరలోనే సదరం క్యాంప్ నిర్వహిస్తామని చెప్పారు. లీడ్ బ్యాంక్ అధికారి నాయుడు మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు నిర్వహణలో వృద్ధులకు పలు సూచనలు చేసారు. సైబర్ క్రైమ్‌పై వృద్ధులకు అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్స్ సంఘ అధ్యక్షుడు నాగభూషణం రాజు మాట్లాడుతూ బ్యాంక్ లలోనూ, ప్రభుత్వ కార్యాలయాలలో వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. బ్యాంక్‌లలో వృద్ధులకు ప్రత్యేక "క్యూలైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. వృద్ధులు,విభిన్న ప్రతిభావంతులు, సచివాలయ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, ఈవోఆర్డీ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కార్తిక సోమవారం



డుంబ్రిగుడ, నవంబర్ 04, ప్రభాతవార్త

మండలంలోని కురిడి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున వారి దేవాలయంలో సోమవారం రోజు ఉదయం కార్తీక పౌర్ణమి నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కార్తిక సోమ వారం పాటించే మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సందడి నెలకొంది. భక్తులందరూ పూజలు నిర్వహించారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I,THOTA NAGALAKSHMI W/o THOTA VENKATA PHANINDRA, previously called CHINTALAPUDI NAGALA KSHMI R/o.49-51-1/1/5, FNO.201, Sankalp Paradise Apts., Shanthipu ram, Vizag, now changed my name from CHINTALAPUDI NAGALAKSHMI to THOTA NAGALAKSHMI Henceforth I will be called as THOTA NAGALAKSHMI for all purposes. (Ro.No. 29642)

★ I, PRATHIPATI KOTA SATHEMMA D/O PRATHIPATI SUBBA RAO, previously called KAKARAPARTHI SATYAVATHI R/O D.NO.211, YSR COLONY, NIDADAVOLU, WEST GODAVARI, now changed my name from KAKARAPARTHI SATYAVATHI to PRATHIPATI KOTA SATHEMMA Henceforth I will be called as PRATHIPATI KOTA SATHEMMA for all purposes. (Ro.No. 29646)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## 6న పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం

పాడేరు,నవంబర్4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారికి ఈనెల 6న ఉదయం 10 గంటలకు పాడేరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ సి.జమల్ భాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెవుడు నివారణ నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం (ఎన్‌పిపిసిడి) లో భాగంగా దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ ద్వారా ఉచిత ప్రోగ్రమబుల్ హియరింగ్ పంపిణీ కోసం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంపుకు వచ్చేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గతంలో వినికిడి పరీక్ష చేయించుకున్న వారు ఆడియోగ్రాఫ్ రిపోర్ట్ తప్పక తీసుకురావాలని సూచించారు వివరాలకు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం మేనేజర్ వై.కిషోర్ కుమార్ (08935-293913) ను సంప్రదించాలన్నారు.

## సీలేరు రహదారికి మోక్షం

### తీరనున్న అంతర్రాష్ట్ర రహదారి కష్టాలు -46 కోట్లు మంజూరు త్వరలో ప్రారంభించనున్న రహదారి నిర్మాణ పనులు



గూడెంకొత్తవీధి నవంబర్ 4 ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా వందల గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి కల నెరవేరనుంది. అంతరాష్ట్ర రహదారి సీలేరు మీదుగా ఒరిస్సా తెలంగాణ రాష్ట్రాలను కలిపే ప్రధాన రహదారికి ఎట్టకేలకే మోక్షమొచ్చింది. 46 కోట్ల నిధులతో త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఆర్వి నగర్ నుండి పాలగడ్డ వరకు రహదారి పూర్తిగా పాడైపోవడంతో ఆ రహదారి మీదుగా ప్రయాణించే తెలంగాణ ఒరిస్సా దారకొండ సీలేరు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. అనారోగ్యం వస్తే ఆసుపత్రికి చేరాలంటే సుమారు నాలుగు గంటలు ప్రయాణం చేస్తేనే తప్ప మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. దీంతో రహదారి కష్టాలతో చాలా మరణాలే సంభవించాయి. ఇటీవల ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఉన్న గతుకుల రోడ్డు కాస్త పాడైపోవడంతో ప్రయాణానికి నరక అనుభవించేవారు. రహదారి నిర్మాణ విషయమై ఇటీవల పలు పత్రికలలో వెలువడిన కథనాలకు స్పందించిన అధికార ప్రజాప్రతినిధులు రహదారి నిర్మాణానికి 46 కోట్లు మంజూరు చేస్తున్నట్లు త్వరలో నిర్మాణ పనులు చేపడతామని మీడియాకు తెలిపారు. దీంతో అంతరాష్ట్ర రహదారి కష్టాలు తీరుతాయని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


యస్ బ్యాంక్ లిమిటెడ్

YES BANK

రిజిష్టర్డు ఆఫీస్ : యస్ బ్యాంక్ లిమిటెడ్, యస్ బ్యాంక్ హౌస్, ఆఫ్ వెస్టరన్ ఎక్స్‌ప్రెస్ హైవే, శాంతాక్రజ్ ఈస్ట్, ముంబాయి-400055.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ యస్ బ్యాంక్ లిమిటెడ్, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న దిగువ తెలిపిన బకాయిలను సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/హామీదారులను కోరుతూ క్రింద తెలిపిన డిమాండ్ నోటీసులను జారీచేసినారు.

ఋణగ్రహీతలు/ హామీదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ నోటీసుల ద్వారా ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను దిగువ తెలిపిన విధంగా యస్ బ్యాంక్ లిమిటెడ్, వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత పేరు: శ్రీ గుడ్ల అరుణ్ కుమార్ (ఋణగ్రహీత), శ్రీమతి గుడ్ల రేణుక దేవి (సహ-ఋణగ్రహీత)
ఋణ ఖాతా నెం.లు: 004688900000221
13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీసు తేది: 18.07.2024
బకాయి మొత్తం: (రూ.): తేది.18.07.2024 నాటికి రూ.70,16,467.00 పై (అక్షరాలా డెబ్బై లక్షల పదహారు వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)
స్వాధీనత తేది: 29.10.2024.
తనఖా ఉంచిన ఆస్తుల వివరములు: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం గ్రేటర్ మునిసిపల్ కార్పోరేషన్ - 530020, గొల్లలపాలెం, సెంట్రల్ జైల్ రోడ్డు, అల్లిపురం వార్డు, టిఎస్ నెం.1623 & 1624 లోని 108.20 చ॥గ॥ లేదా 90.46 చ॥మీ॥లు, అసెస్మెంట్ నెం.24599, డోర్ నెం.29-2-53/10, బ్లాక్ నెం.44 లోని ఆర్‌సిసి షాపులు విస్తీర్ణం 900 చ॥అ॥లు. హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బంక ఇల్లు, పోలమ్మ, తూర్పు: పాత జైలు రోడ్డు, పడమర: పిటాని టవర్స్.

దయచేసి గమనించండి ఏమనగా ముందు చెప్పబడిన చట్టంలోని అధికరణ 13(8) కింద అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా, మాచే అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకుని మా బకాయిలు చెల్లించిన సందర్భంలో సెక్యూర్డ్ ఆస్తి మాచే అమ్మబడదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తి యొక్క అమ్మకం లేదా బదిలీ కోసం మాచే ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు.

తేది: 29.10.2024, స్థలం: విజయవాడ సం/-(అధీకృత అధికారి), YES బ్యాంక్ లిమిటెడ్

## వేద విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో శివాలయాలకు అభిషేక సామాగ్రి పంపిణీ



ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త

పట్టణంలో కొత్తపేట శివాలయం, బైపాస్‌లో సోమస్కంద స్వామి దేవాలయం, శేషు గడ్డ శివాలయం లకు సోమవారం వేద విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఉచితంగా అభిషేక సామాగ్రి ఆయా దేవాలయాల అర్చకులకు అందజేశారు. ఈ శివారాధన కిట్లను ఎస్ ఎస్ ఎఫ్ ఉత్తరాంధ్రధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ చేతుల మీద అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ వేద విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దేవాలయాల్లో భక్తులకు హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామం పుస్తకాలు తో పాటు పలు పూజ సామాగ్రిలు కూడా అందజేయడం జరిగిందని, సనాతన ధర్మాన్ని కాపాడేందుకు జనాల్లో ధార్మిక కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ఈ విజ్ఞాన సమితి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.

## వైఎస్సార్ విగ్రహం ఆర్టీసీ బస్సులకు అడ్డంకిగా ఉండటంతో చైర్‌పర్సన్ రమాకుమారి ఆధ్వర్యంలో పరిశీలన

ఎలమంచిలి, నవంబర్ 04, ప్రభాతవార్త



పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద ఇన్ గేట్ బస్సులు వెళ్లే ప్రాంతంలో వైయస్సార్ విగ్రహం అడ్డంగా ఉండడం వల్ల బస్సులు తిరగక ఎక్స్ప్రెస్ బస్సులు పట్టణంలోకి రాలేదని గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవతో జన్మను కుదిరించడం జరిగింది. కొన్ని ఎక్స్ప్రెస్ చదివిసులు ఎలమంచి లోపలికి వస్తున్నాయి మరికొన్ని ఎక్స్ప్రెస్ సర్వీసులు రావాలని కోరగా ఇంకా ట్రాఫిక్ అడ్డంగా ఉంది దిమ్మ కుదించాలని అధికారులు సూచిస్తున్నారు దీనిపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అది తగ్గించాలని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు కానీ మున్సిపల్ అధికారులు వైసిపి వారి వత్తిడి అధికారులు ఏమీ అనకపోవడంతో ఎక్స్ప్రెస్ సర్వీసులు ఎలమంచిలి పట్టణంలోకి రాకుండా ఉన్నాయి దీనిని ఎమ్మెల్యే దృష్టికి ఆర్టీసీ అధికారులు స్థానిక ప్రజలు తిరిగి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు దీంతో సోమవారం ఉదయం ఆర్టీసీ ట్రాఫిక్ అధికారులు ఎలమంచిలి ట్రాఫిక్ అధికారులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కౌన్సిల్ సభ్యులు కూడా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దన్న పరిస్థితులను తెలుసుకునేందుకు ఆర్టీసీ కాంగ్రెస్ ప్రదేశాన్ని పరిశీలించారు మూడు శాఖల అధికారులతో రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఉన్న హైలాండ్ రోడ్డు వెడల్పులు కొలతలు వేసి అవసరాన్ని బట్టి రోడ్డు వెడల్పు చెయ్యాలా లేదా అన్నది నిర్ణయం తీసుకొని నాలుగు రోజుల్లో తెలియజేయాలని ఆదేశించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రస్తుతం అవుట్ గేట్ ప్రాంతంలో రోడ్డుకి ఇరువైపులా ఆక్రములు ఉన్నాయని వీటిని తొలగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇనికేటు వద్ద ఆర్టీసీ బస్సులు రాంగ్రోట్లో వస్తున్నాయని అలా కాకుండా ఇండికేటర్ను అవుట్ గెట్ గాను అవుట్ గెట్ గా మార్చాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వైయస్సార్ విగ్రహం కోడలి వద్ద ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి అంటూ స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారని ఆర్టీసీ డ్రైవర్లు కూడా పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చారని దీంతో సోమవారం అధికారులు మున్సిపల్ పాలకపక్షం సభ్యులు ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నామని రమాకుమారి తెలియజేశారు. ఎలమంచిలి పట్టణం అభివృద్ధి చెందుతుందని దీనికి తగ్గట్టుగా ఎలమంచిలి పట్టణం మధ్యలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఉన్నదని ఇది చాలా చిన్నగా ఉన్నదని దీనిని వేరొక ప్రాంతానికి తరలించినట్లయితే పెద్దగా ఆర్టీసీ కాంప్లెక్స్‌గా అవతరించి బస్సులు కూడా ఎక్కువగా వచ్చి ఆగడానికి అవకాశం ఉన్నాయని ఇక్కడ బస్సులు రాత్రిపూట రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతం ఆక్రమించి రోడ్డు మీదే బస్సులను నిలుపుదల చేస్తున్నారని దీని వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని దీనిని నివారించడం కోసం రెండు మూడు ఎకరాల్లో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే బాగుంటుందని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రమా కుమారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ అధికారి వరమరాజు, ఎలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ,మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, మున్సిపల్ కౌన్సిలర్లు సంతోష్ కోఆప్షన్ సభ్యులు దూది నరసింహ మూర్తి మున్సిపల్ అధికారులు డిఈ, మున్సిపల్ ఏఈ గణపతి రావు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు డాక్టర్ త్రినాథ్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే వైసీపీ నాయకులు ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌తో వాఘుద్వానికి దిగారు. మీరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఎవరిని అడిగి షాపులు నిర్మాణం చేశారని షాపులు నిర్మాణం చేయడం వల్ల బస్సులు అన్ని రైల్వే స్టేషన్‌కి వెళ్లే రోడ్డుపైనే నిలుపుదల చేస్తున్నారని దీనివల్ల అడ్డుగా ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆర్టీసీ అధికారులతో వాదించారు. మున్సిపాలిటీకి కనీసం ఆదాయం కూడా లేకుండా మీకు నచ్చినట్లు చేస్తున్నారంటూ అధికారులపై మండిపడ్డారు దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ స్పందిస్తూ మీరు నాలుగు రోజుల్లో ఏ విషయం తేల్చి చెప్పాలని రాజశేఖర్ రెడ్డి కూడలి వద్ద దిమ్మను కుదించకుండా రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రములను తొలగిస్తే సరిపోతుందంటూ తెలిపారు.

## శివన్నామ స్వర్ణంతో మారుమోగిన శివాలయాలు

ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త



కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పట్టణం లోని మండలంలోని పలు ప్రాంతాలలో దైవ క్షేత్రాలకు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆలయాలు మారుమోగుతున్నాయి. ఆలయ అర్చకులు శివునికి ప్రత్యేక రుద్రాభిషేకాలు మహా రుద్రాభిషేకాలు బిల్వార్చనలు నిర్వహించారు. పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు భక్తులు అధిక సంఖ్యలో కార్తీకదీపం వెలిగించడం జరిగింది. కార్తీకమాసం పరిష్కరించుకుని భక్తులు శివనామస్మరణతో మారుమోగింది తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శనానికి టు లైన్లో భక్తులు బారులు తీరారు శివాలయాలు ముందు కార్తీక దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో త్రిమార్తులు స్వామి ఆలయంలో, కొత్తపేట శివాలయంలో, శేషు గడ్డ వద్ద గల శివాలయంలో, బైపాస్ రోడ్డు వద్ద గల సోమస్కంద ఆలయంలో మండలంలోని ఏటికొప్పాక పులపర్తి గ్రామాలలో శివాలయాలలో భక్తులు పూజలు నిర్వహించారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధిపై హోం మంత్రి అనిత ప్రత్యేక దృష్టి

### ఈవో శ్యామలరావుతో చర్చ -శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి " అనిత "

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లిలోని ఉపమాక శ్రీకల్కి వెంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధిపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా సోమవారం టీటీడీ ఈవో శ్యామలరావు తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ముందుగా తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆలయంలోకి వెళ్లిన హోంమంత్రికి టిటిడి అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వదించారు. టీటీడీ అధికారులు శేష వస్త్రం కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను హోం మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ మేరకు టీటీడీ ఈవో శ్యామలరావును కలిసి ఉపమాక శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధిపై చర్చించారు. టీటీడీ ఈవో ఏ విధంగా స్పందించారో అనేదానిపై మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై హోంమంత్రి చర్చించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18-11-2015న టీటీడీలో భాగస్వామ్యమైన ఈ ఆలయానికి సంబంధించి స్వామివారి గర్భగుడి, ముఖమండపం ను పునరుద్ధరించాలని కోరారు. ప్రాచీన పుణ్యక్షేత్రమే కాకుండా దశావతారాలలో చివరిదైన శ్రీ కల్కి వేంకటేశ్వరస్వామిగా దర్శనమిచ్చే ఆలయాలలో ఇదే ఏకైక క్షేత్రమని హోంమంత్రి ఆలయ చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. ముఖమండపం, ఆస్థాన మండపం, రాజగోపురం, నడకదారి, మెట్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే గరుడాద్రి పర్వతంగా పిలిచే కొండ కింద భాగంలోని నారద మహాముని చేతులమీదుగా ప్రతిష్టించిన వేణుగోపాల స్వామి ఆలయంలో కొత్తగా మూడు రాజగోపురాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్డు, కళ్యాణమండపం, రోడ్ల విస్తరణ, అన్నదాన భవనం,గోశాల నిర్మాణం, గోవుల పోషణ, పుష్కరిణిగా పిలిచే బంధుర సరస్సు, దార్మికరీ, విశ్రాంతి గదులు,మంచినీటి వసతి, కేశఖండనశాల, పోటు నిర్మాణాలు చేపట్టి శ్రీవారి పారాయణదారులను నియమించి శ్రీకల్కి వేంకటేశుని పురాతన ఆలయానికి పూను: వైభవం తీసుకురావాలని హోంమంత్రి అనిత టీటీడీ ఈవో శ్యామలరావును కోరారు. స్పందించిన ఈవో శ్యామలరావు పూర్తిస్థాయిలో పరిశీలించి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం మార్చి 10వ తేదీన జరిగే స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా ఏదాది అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు.. శివన్నామ స్మరణతో మారు మ్రోగిన శివాలయాలు

నక్కపల్లి, ప్రభాతవార్త



కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని ఉపమాక శివాలయంతో పాటు పలు ప్రాంతాలలో దైవ క్షేత్రాలకు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆలయాలు మారు మ్రోగాయి. ఆలయ అర్చకులు శివునికి ప్రత్యేక రుద్రాభిషేకాలు మహా రుద్రాభిషేకాలు, బిల్వర్చనలు నిర్వహించారు. పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు భక్తులు అధిక సంఖ్యలో కార్తీకదీపం వెలిగించడం జరిగింది. కార్తీకమాసం పరిష్కరించుకుని భక్తులు శివనామస్మరణతో మారుమోగింది తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శనానికి టు లైన్లో భక్తులు బారులు తీరారు. శివాలయాలు ముందు కార్తీక దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. కార్తీకమాసం సందర్భంగా మండలంలోని ఉపమాకతో పాటు రాయుడుపేట వేంపాడు గుడిచర్ల జానకయ్యపేట పెద్ద తీనార్ల గ్రామాల్లో ఉన్న శివాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## 8న నక్కపల్లి మండల పరిషత్ సమావేశం..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల ఎనిమిదో తేదీన మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొవాలని కోరారు.

## నీటి తరలింపుకు అడ్డుకట్టు వేయండి.. అధికారులకు వినతి పత్రాలు



నక్కపల్లి,ప్రభాతవార్త

మా గ్రామంలో నీటి నిల్వలు దెబ్బతింటున్నాయని తక్షణమే అక్రమ కొళాయిల ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని ఆ నీటి నిల్వలను కాపాడాలని కోరుతూ ఆ గ్రామస్తులు మండలంలోని తాసిల్దార్, ఎండిఓ, ఎలక్ట్రికల్ ఏఈలకు వేరువేరు వినతి పత్రాలను సోమవారం అందజేశారు. సర్పంచ్ పళ్ళ నాగరత్నం, భర్త చిన్నబ్బాయితో పాటు మాజీ సర్పంచ్ ఎంకన్నతో పాటు పలువురు గ్రామస్తులు మండల స్థాయి అధికారులు కలిశారు. ఈ మేరకు నక్కపల్లి మండలం ఎన్.నర్సాపురం గ్రామానికి చెందిన గట్టెం గణేష్ అనే వ్యక్తి తన భూమిలో మోటారు బోరుబావి వేయించి దాని ద్వారా వస్తున్న నీటిని మా గ్రామానికి సమీపంలో గల హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ ఉద్యోగులు ఉంటున్న కంపెనీ ప్రక్కనే రాజయ్య పేట వెళ్ళే దారిలో గల హాస్టల్‌కు నెలకు లక్షా ఇరవై వేలు రూపాయలకు పైగా నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు.



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 2016 సంవత్సరం నుండి అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా సరఫరా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారని దీనివల్ల గ్రామంలో ఉన్న బోర్లు నీటి నిల్వలు లేకుండా పోతున్నాయని అధికారులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీరు సరఫరా చేయ డానికి ఉపయోగించే బోరుబావి ని గతంలో ప్రభుత్వం జలసిరి పథకం ద్వారా వ్యవసాయం కొరకు మం జూరు చేసిందని అటువంటిది ప్రస్తుతం వ్యాపారం చేసుకుంటున్నారని ఎండిఓ తెందుకూరు సీతారామ రాజు, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి లకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు, అంతే కాకుండా ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకం ద్వారా విద్యుత్‌ను 2014సంవత్సరంలో ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన సోలార్‌ను తన స్వంత ప్రయోజనాలు కొరకు వాడుకుంటున్నారని అన్నారు. దీని ద్వారా హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ వద్ద లక్షల రూపాయలు తీసుకుని ప్రభుత్వం ద్వారా రాయితీ లు పొంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని తక్షణమే విచారణ జరిపించి ఆ నీటి సరఫరాను నిలుపు దల చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమంగా హెటిరోడ్రగ్స్ కంపెనీకి నీరును అమ్ముతున్న దానిపైన, ప్రభుత్వం ద్వారా రాయితీలు పొందుతూ వాటిని దుర్వినియోగం చేస్తున్న దానిపైన గట్టెం గణేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నీటి వ్యాపారాన్ని, అక్రమంగా ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్ పొందుతూ దానిని దుర్వినియోగం చేస్తున్న దానిని వెంటనే అరికట్టాలని కోరారు. స్పందించిన అధికారులు విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు ఉన్నారు.

## సర్పంచులకు అధికారులు గౌరవం ఇవ్వండి- అధికారులకు వైకాపా సర్పంచులు వినతి



నక్కపల్లి, ప్రభాతవార్త

సర్పంచులకు ఉండే అధికారాలను వారు అనుభవించే విధంగా మండల స్థాధికారులు వ్యవహరించాలి తప్ప ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు అధికారాలకు విలువ ఇస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి నిధులు విషయమై వారి ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావుల ఆధ్వర్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయనను కలిసిన పలువురు సర్పంచులు వారికి సంబంధం లేకుండా ఎన్ఆర్‌జిఎస్ తోపాటు ఇతర పంచాయతీ నిధులు కూడా ఇతర వ్యక్తులకు అప్పచెప్పడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ విధంగా పంచాయతీ నిధులు ఇతర వ్యక్తులకు అప్పజెప్పడం వలన సర్పంచ్ల ఆగౌరవ పరిచిన వారు అవుతారని వారన్నారు. పంచాయతీల తీర్మానాలు లేకుండా ఈ విధంగా పనులు నిర్వహిస్తారని అందుకు సంబంధించిన ఎస్టిమేషన్ ఏ విధంగా చేస్తారని దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచించాలి కోరారు. తక్షణమే సర్పంచులు కల్పించాల్సిన అధికారాలు వారికి సంబంధించిన నిధులు వారు ఖర్చు చేసే విధంగా కృషి చేయకపోతే జిల్లా కలెక్టర్ కలుస్తామని అధికారులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా చాలా గ్రామాల్లో ఫోటో కాల్ కూడా పాటించడం లేదని ఇది చాలా దారుణమైన వీసం రామకృష్ణ అన్నారు. ఎండిఓ ను కలిసిన సర్పంచ్‌లో తల్లా భార్గవ్, పొడగట్ల వెంకటేశ్వర్లు, చంద్రరావు, వెదురు రమణ, కోమర్తి కన్నారావు, ఎంపిటిసి గంట తిరుపతిరావు, గొర్ల గోవిందు, గొర్ల అప్పలరాజు, గొర్ల నరసింహ మూర్తి, అల్లు వెంకటరమణ, ముకుంద రాజుపేట శ్రీను, పళ్ళ చిన్నబ్బాయి, కర్రీ శీను, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మండల కో- ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, బీసీ సంఘం నాయకులు గొర్ల బాబురావు, గొడుగుల బంగార్రాజు తదితరులు ఉన్నారు.

## అన్ని గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తాం

### రూ.46 కోట్లతో సీలేరు రోడ్డు అభివృద్ధి -రూ.1800 కోట్లతో 1300 గ్రామాలకు రోడ్లు -గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి

పాడేరు, నవంబర్ 4,ప్రభాతవార్త



ఏజెన్సీలో ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మించి డోలీ మోతలను నివారిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యా రాణి పేర్కొన్నారు. సోమవారం పాడేరు మండలంలో పర్యటించి బంగారు మెట్ట గ్రామంలో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇంచార్జి మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ రూ.46 కోట్లతో సీలేరు రోడ్డును అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలో మళ్లీ వచ్చి సీలేరు రోడ్డు పనులను ప్రారంభిస్తానని మంత్రి అన్నారు. రానున్న రెండేళ్లలో రూ.1800 కోట్లతో 1300 గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారని అన్నారు. నాలుగవ సారి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున పేదలకు మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా సరఫరా చేయడానికి సి.ఎం. నిర్ణయం తీసుకున్నారని అన్నారు. దీపావళి కానుకగా అర్హులైన లబ్దిదారులకు దీపం పథకం 2.0 పథకంలో ఉచిత గ్యాస్ పంపిణీని ప్రారంభించారని చెప్పారు. డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి మహిళల గౌరవం పెంచారని పేర్కొన్నారు. మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తోందని స్పష్టం చేసారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సినిమాల్లో హీరో, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామ పంచాయితీలో గ్రామ సభలు నిర్వహించి రాజకీయాల్లో హీరోగా నిలిచారని అన్నారు. ప్రతీ మండలం లోను ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు నేరుగా కాస్మోటిక్స్ అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలను పెంచుతామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతానికి మరో 35 అంబులెన్సులు మంజూరు చేస్తామని ముఖ్య మంత్రి చెప్పారని అన్నారు. గిరిజన గ్రామాలకు సోలార్ విద్యుత్తు సదుపాయం కల్పించడానికి ప్రభుత్వం అలోచన చేస్తోందన్నారు. కాఫీతో సహా అన్ని రకాల గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ దీపం పథకం పేదలకు వరమని అన్నారు. 3 లక్షల రేషన్ కార్డుదారుల్లో 2.39 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 1.47 లక్షల మందికి దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. దీపం పథకం 2.0 కింద అక్టోబరు 29 నుండి ఉచిత గ్యాస్ రిజిస్ట్రేషన్ ప్రారంభించామన్నారు. ఉచిత గ్యాస్ రిజిస్ట్రేషన్కు కంగారు పడవద్దని ఆధార్ సెంటర్లను రెట్టింపు చేస్తామన్నారు. జిల్లాలో 1300 గ్రామాలకు రోడ్లు లేవని విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లామని చెప్పారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లన్నారు. ప్రతీ ఆడ బిడ్డకు ఉచిత గ్యాస్ అందిస్తారన్నారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ దీపం పథకం పెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కు తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఏడాదికి మూడు సిలెండర్లను సరఫరా చేస్తుందన్నారు. మహిళకు అడవివి వెళ్లి కట్టెలు తెచ్చుకుని వంటలు చేసే కష్టాలు తీరాయన్నారు. అనంతరం 12 మంది లబ్దిదారులకు దీపం పథకం 2.0 కింద ఉచిత గ్యాస్ సిలెండర్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎంపిపి సొనారి రత్నకుమారి, సర్పంచ్ మీనాక్షి ఎంపిటిసి బానుమతి స్థానిక నేతలు వంపూరి గంగులియ్య, బొర్రా నాగరాజు, బొర్రా విజయ రాణి, దొన్ను దొర, మాజీ ఎంపిపి ఎస్ వివి రమణ మూర్తి, పాంగి రాజారావు, కురసా ఉమా మహేశ్వరరావు, పాడేరు తాహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, జిసిసి డి.ఎం.లు డీ.సింహాచలం, దేవరాజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా విధుల్లోకి చేరిన ఇద్దరు విఆర్వోలు..తహశీల్దారు ఏ.సత్యనారాయణ

రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో రెండు పంచాయతీలకు ఇద్దరు విఆర్వోలు నూతనంగా విధుల్లోకి చేరినట్లు తహసీల్దారు అల్లు సత్యనారాయణ సోమవారం తెలిపారు. దూసరపాము విఆర్వోగా కనిగిరి మురళీకృష్ణ, లబ్బర్తి విఆర్వోగా అన్నిక శ్రీనివాస్ విధుల్లోకి చేరారని తహసీల్దారు వివరించారు.

## పాడేరు -వడ్డాది ప్రధాన తారురోడ్డు గుంతలు పూడ్చే పనులను ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, మంత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాడేరు పర్యటనలో భాగంగా పాడేరు -వడ్డాది అర్ అండ్ బి ప్రధాన రహదారిలో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన గుంతలు పూడ్చే పనులకు ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, ఈశ్వరితో కలిసి ప్రారంభించారు.ముందుగా సుంద్రుపుట్టు పెట్రోల్ బంకు నుంచి పనులకు మంత్రి కొబ్బరి కాయకొట్టి, తారురోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి తారు రోడ్డు నిర్మించే యంత్రం డ్రైవింగ్ సీట్లో కూర్చొని కొంతసేపు నడిపారు.మంత్రితో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మాజీ మంత్రి శ్రావణ్, ఈశ్వరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెసి, పాడేరు ఐటిడిఎ పీఓ అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఆర్ అండ్ బి ఈఈ బాల సుందరబాబు, టిడిపి నాయకులు బొర్రా నాగరాజు, విజయరాణి, జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య, దివ్యలత, పద్మ, బిజెపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుదలకు శిక్షణ ఉపయోగకరం : ఎం.ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణ దొర

రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త



విద్యా ప్రమాణాలు మెరుగుదలకు ఉపాధ్యాయులు పొందిన శిక్షణ చాలా ఉపయోగకరమని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర అన్నారు. ఆరు రోజులు పాటు కొనసాగిన సులభతర బోధనపై శిక్షణా కార్యక్రమాలు సోమవారంతో ముగుసాయి. విద్యలో వెనుక బడిన సి, డి, గ్రేడుల విద్యార్థులకు ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం కలిపి రెండు గంటలు పాటు అదనపు బోదన చేసి వారు కూడా ప్రథమ స్థాయికి చేరేలా చూడాలని యం.ఇ.ఓ అన్నారు. తెలుగు, గణితం అంశాలపై శిక్షణను ఇచ్చిన కె.ఆర్.పి.లు మఠం చంద్ర శేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, గుమ్మడి రమేష్, ఈకా గోపి లను యం.ఇ.ఓ. కె.వి.వి.సత్యనారాయణ దొర, ఉపాధ్యాయులు సన్మానించారు. మండలంలో 200 మంది ఉపాధ్యాయులు రెండు విడతల్లో శిక్షణను పొందారని ఎం. ఇ.ఓ తెలిపారు. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓ లు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, కె.ఆర్.పిలు మఠం చంద్రశేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, గుమ్మడి రమేష్, ఈకా గోపి, సి.ఆర్పీలు శ్రీనివాస్, విష్ణు వర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణ రెడ్డి, యం.ఇ.ఓ కార్యాలయ సిబ్బంది ఉష, సుజాత, అటెండర్ యేసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన టి రామకృష్ణ

రంపచోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త



రంపచోడవరం మండలం నూతన తాసిల్దారుగా టి.రామకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నూతన తాసిల్దార్‌గా టి.రామకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శివ సీనియర్ అసిస్టెంట్ జిలాని, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు మర్యాదపూర్వకంగా నూతన తాసిల్దార్లను కలవడం జరిగింది.

## 6 నుండి జలఉత్సవ్ కార్యక్రమాలు : ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త

ఈనెల ఆరో తేదీ నుండి 20 తేదీ వరకూ జల ఉత్సవ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. నీతి ఆయోగ్ సూచనలు మేరకు కేంద్ర ప్రభుత్వం దేశంలో గల 20 రాష్ట్రాల్లో 20 జిల్లాలను ఈకార్యక్రమానికి. ఎంపిక చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంపిక అయ్యిందన్నారు. త్రాగునీరు, సాగునీరు వినియోగంలో నీటి విలువలను తెలుపడానికి 15 రోజులు పాటు రూరల్ వాటర్ సప్లైస్ శాఖ, డ్వామా, విద్య, వైద్యం, వెలుగు, చిన్నతరహా నీటి పారుదల శాఖల అధికారులు పాల్గొని ప్రతీ కుటుంబానికి నీటివిలువలను తెలపడం, ప్రజలు భాగస్వామ్యంతో నీటిని పొదుపుగా వినియోగించడంపై వారి బాధ్యతలను తెలియజెప్పడం జరుగుతుందని అన్నారు.అన్ని యాజమాన్య పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు ఐక్యంగా నీటి పొదుపుపై ర్యాలీలు కూడా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపీడీఓ సూచిస్తున్నారు.

## ప్రొఫైలింగ్ యాప్‌పై ఎస్‌హెచ్‌జిలకు శిక్షణ

ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త



పట్టణములోని మెప్మా ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్‌ను మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ సోమవారం మెప్మా కార్యాలయంలో ప్రారంభించారు ఎలమంచిలి నర్సీపట్నం రిసోర్స్ పర్సన్స్ లకు సీఆర్పీ లకు సీఈఓలకు వర్క్ షాప్ నిర్వహించి శిక్షణ ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాస్థాయి సంఘంలో ఉన్న సభ్యులకు నిర్దిష్టమైన డేటా కోసం ప్రొఫైల్ యాప్‌ను వినియోగించుకోవాలని పిడి సూచించారు ప్రభుత్వం అందించిన పథకాలు సక్రమంగా చేరుకోవాలంటే డేటా ప్రొఫైలింగ్ ఎంతో అవసరం డేటా ఆధారంగా ఎలాంటి పథకాలు ఎవరెవరికి అందజేయాలి అనే విషయంపై స్పష్టత వస్తుందని ప్రస్తుతం ఉన్న డేటాను ప్యూరిఫై చేసి ఈ నెలా కొరకు డేటా మొత్తం సిద్ధం చేయడానికి అర్పిలకు ఆదేశించారు. అనంతరం ట్రైనింగ్‌లో తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఆర్పి ద్వారా పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొని యాప్‌ను పరిశీలించారు. డిఆర్పి శ్రీనివాస్ యాప్‌పై పూర్తి వివరాలను శిక్షణ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంసి వరలక్ష్మి సీఎం పద్మావతి సిఓలు రమాదేవి ఉమా ఆర్‌పిఎస్‌ఆర్‌పిలు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ప్రత్యేక పూజల్లో అయ్యప్ప భక్తులు



అరకులోయ, నంబర్ 4, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని శివాలయాల్లో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అయ్యప్ప భక్తులు కూడా శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. వేకువ జామునే భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు తలంటు స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపిస్తున్నారు. కాగా కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాలుభక్తులతో రద్దీగా మారాయి. శివనామస్మరంతో శివాలయాలు మారుమోగాయి.

## రాష్ట్రస్థాయి షాట్ ఫుట్ పోటీలకు గిరి విద్యార్థిని ఎంపిక



ముంచంగిపుట్టు 4, ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల -2 లో 9వ తరగతి చదువుతున్న కిరసాని.నజ్ మిన్ రాష్ట్రస్థాయి షాట్ ఫుట్ పోటీలకు ఎంపికయింది. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి షాట్ ఫుట్ పోటీల్లో నజ్ మిన్ ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో ఈనెల 5వ తేదీన ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థిని నజ్ మిన్ అర్హత సాధించింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నజ్ మిన్‌కు శిక్షణ ఇచ్చిన పీడీ అశోక్ కుమారి, పిఈటి నీలకంఠములకు గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు రజిని, ప్రధానోపాధ్యాయులు ఎంవి.ఎస్. ప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు. నజ్‌మిన్ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి మంచి బహుమతులు కైవసం చేసుకుని గిరిజన ప్రాంతానికి పేరు తేవాలని ఆమె విజయంతో తిరిగి రావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

### ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఎంపీడీవో సాయిహర్ష

ముంచంగిపుట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త



విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మంచి విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్థానిక ఎంపీడీవో శ్రీ సాయి హర్ష అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-2లో మండలంలో గల పలు పాఠశాల ఉపాధ్యాయులకు టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ శిక్షణ తరగతులు సోమవారంతో ముగియడంతో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎంపీడీవో శ్రీ సాయి హర్ష ఉపాధ్యాయులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు తెలుగు భాషలో విద్యార్థులను ఉద్దండులుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. తెలుగు భాషలో విద్యార్థులకు సామర్థ్యం మెరుగుపడాలని, గణితంలో సంఖ్య భావనతో పాటు చతుర్విధ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు సైతం బోధన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులకు ఉపయోగకరంగా బోధన చేయాలని మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి డిఆర్పీలు సూర్యనారాయణ, దాసయ్య, కామేశ్వరరావు,యూటీలు భాస్కర రావు, తిరుపతి లతోపాటు మండలంలో పలు పాఠశాలకు చెందిన 140 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బుర్కనకోట పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలి




చింతూరు నవంబర్ 4 ప్రభాతవార్త

చింతూరు మండలం చిడుమూరు బురకనకోట మధ్య పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిసం సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం ముర్రం పిడకయ్య, అధ్యక్షతన జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం మండల కార్యదర్శి సిసం సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్నామని ప్రచారం చేస్తూ మౌలిక సమస్యలు ప్రజా అవసరాలను నిర్లక్ష్యం చేసిందని ఫలితంగానే నేడు గ్రామీణ ప్రాంతంలో కనీస అవసరాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిసాదించాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ఆదివాసీలకు జీవో నెంబర్ 3 అమలుకు ఇచ్చిన హామీని డీఎస్సీ ప్రకటనకు ముందే ప్రకటించాలని అన్నారు బుర్రకనకోట గ్రామంలో నేటికీ అనేక సమస్యలు పేర్కొనిపోయి ఉన్నాయని ప్రభుత్వం సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా గా ఉన్న సందర్భంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులు ప్రభుత్వ భవనాలు తప్ప గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని తక్షణమే మంచినీటి మోటర్‌ను రిపేరు చేయించి పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు చిడుమూరు నుండి భద్రాచలం రోడ్డుకు ఉన్న బీటీ రోడ్డు పాలవాగుపై లో లెవెల్ వంతెన ఏర్పాటు చేయడం వరదల సమయంలో పూర్తిగా ధ్వంసం అవడం ప్రయాణానికి ఇబ్బంది అవుతుందని రాత్రి సమయాల్లో అవసరాలకు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని సచివాలయానికి కనీసం మోటార్ సైకిల్ కూడా తిరిగే సౌకర్యం లేక ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారని అన్నారు తక్షణమే పాలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ మహాసభలో గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా గుర్రం పిడకయ్య ఎన్నికయ్యారు. పార్టీ మండల కమిటీ సభ్యురాల ముర్రం రంగమ్మ మాజీ సర్పంచ్ మడకం శేషయ్య, గ్రామ శాఖ సభ్యులు కొరస ఎర్రయ్య, పాయం ముత్తయ్య, పెనుబల్లి వెంకయ్య, ఎంపీటీసీ లక్ష్మి, శాంతమ్మ, కుంజ శ్రీను, ముర్రం గంగరాజు కొరస రవి, మడకం సురేష్, పూసం కృష్ణంరాజు, సోడ్ దుర్గారావు పాల్గొన్నారు.

## పంట నమోదు రసీదులను రైతులకు ఇవ్వండి : ఇన్‌ఛార్జ్ ఏ.ఓ చక్రధర్

రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త



పంటల నమోదుపై రసీదులను రైతులకు అందించాలని రాజవొమ్మంగి మండల ఇన్‌చార్జి వ్యవసాయాదికారి చక్రధర్ సచివాలయాల వ్యవసాయ సహాయకులు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ మండలంలో గల అన్ని గ్రామ పొలాల్లో సేకరించిన మట్టి నమూనాలను మండల కార్యాలయానికి చేర్చితే వాటిని పరీక్షలు నిమిత్తం విశాఖపట్నం తరలించడం జరుగుతుందని అన్నారు. వరి పంట పక్వదశకు వస్తున్న నేపథ్యంలో ఎంపిక చెందిన 78 పంట కోత ప్రయోగ ప్రాంతాల్లో సిద్ధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ఏ.ఓ చక్రధర్, ఏ.ఇ.ఓ దుర్గాభవాని, సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రదీప్ కుమార్, రామరాజు, శివకుమార్, భరద్వాజ్, కోటేశ్వరరావు, సతీష్, ప్రసాద్, నూకరత్నం, ప్రియదర్శిని పాల్గొన్నారు

## గుడ్ లక్ ప్రవల్లిక : ఎస్ఐ తారకేశ్వరరావు

### బాల్ బ్యాట్మెంటన్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



గొలుగొండ నవంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైన బి ప్రవల్లికను కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు గుడ్ లక్ చెబుతూ అభినందించారు. ఏఎల్ పురం హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న ప్రవల్లిక ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా ఎస్ఐ విద్యార్థిని ప్రోత్సహిస్తూ ఫైబర్ బ్యాట్ బాల్ తో పాటు రవాణా ఖర్చులకు నగదు బహుకరించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి ఏ ఎల్ పురం గ్రామానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో అన్నమయ్య జిల్లాలో జరిగే అండర్ 14 బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న ప్రవల్లికను ఈ సందర్భంగా అభినందించారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దూసరపాములో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త

సోమవారం దూసరపాము గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల క్లస్టర్ ఇంచార్జ్, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంఛార్జి, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, యూనిట్ ఇంఛార్జి, ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాస్, బూత్ ఇంఛార్జి కొశిరెడ్డి రామకృష్ణ, జోకా పెద్దకాపు, డి.శివ, విల్లా రామిరెడ్డి, కామరాజు, సత్తిబాబు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి : "కొప్పిశెట్టి"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో బాధ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం వేంపాడు గ్రామంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి గింజాల లక్ష్మణరావు అధ్యక్షతన టిడిపి శ్రేణుల సమావేశం జరిగింది. కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సభ్యత్వం. ముమ్మరంగా నమోదు చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడి నప్రతీ కార్యకర్తకు పార్టీ ద్వారా న్యాయం జరుగుతుందన్నారు టిడిపి సభ్యత్వం పొందితే ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయలు మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు అంది స్తారని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, టిడిపి నాయకులు పల్లా రాంబాబు, కొంద్రు కనకారావు, కల్లేపల్లి వరహాల రాజు, వెంకటపతిరాజు, అయినంపూడి రవిరాజు, శ్రీను రాజు, తిరుమల రాజు అప్పలరాజు, ఎరుపల్లి అప్పలరాజు, సురకాసుల పెద్ద గోవిందు, శంకర్రావు, కాళ్ళ శ్రీనివాసరావు, పిక్కి గంగరాజు, పిక్కి సత్తయ్య, పల్లా నాగరాజు పాల్గొన్నారు.

## అరకులోయ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన డిఐజి గోపీనాథ్ జెట్టి

అరకులోయ, నవంబర్ 4, ప్రభాతవార్త



అరకులోయ పోలీస్ స్టేషన్‌ను సోమవారం విశాఖ రేంజి డిఐజి గోపీనాథ్ జెట్టి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ రికార్డ్స్‌ను పరిశీలించారు. కాగా అరకులోయ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఐజికి స్థానిక ఎస్ఐ గోపాల్‌రావు పలు అంశాలను వివరించగా, డిఐజి పలు సలహా సూచనలు చేశారు. రానున్న మూడు నెలలు అరకులోయకు టూరిస్ట్ తాకిడి ఎక్కువగా ఉంటుందని, టూరిస్ట్‌ల సేఫ్టీ మీద జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. అలాగే గంజాయి, నాటుసారా వలన కలిగే దుష్ట ప్రయోజనాలను మండలంలోని ప్రజలందరికీ రెగ్యులర్‌గా విలేజ్ విసిటింగ్ చేసి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అరకులోయలోని అన్ని హోటల్స్, రిసార్ట్స్, షాప్స్‌లలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, అలాగే మండలంలోని అన్ని ప్రధాన జంక్షన్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసు కోవాలని సూచించారు. అరకులోయలో ప్రాంతంలో ఎటువంటి జూదం, వ్యభిచారం, కాయిన్ బిజినెస్ వంటివి జరగకుండా చూడాలని అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారి మీద కఠినచర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్నా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

## గ్రామదీపికలకు ఉల్లాస్ కార్యక్రమముపై శిక్షణ

### నిరక్షరాస్యత నిర్మూలన - గంజాయిరహిత సమాజం



చింతూరు నవంబర్ 04 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడియస్ ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అల్లూరి జిల్లా వ్యాప్తంగా గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా చేయటంతో పాటు నిరక్షరాస్యత నిర్మూలనకోసం ఈ కార్యక్రమము ద్వారా కృషిచేయనున్నారు.అందులో భాగంగా సోమవారం చింతూరు యంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమములో సిడిపివో విజయగౌరి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవల్లో పనిచేస్తూ ఇంకా ఎవరైనా నిరక్షరాసులు ఉంటె వారిని అక్షరాస్యులుగా తయారుచేయటానికి చర్యలు తీసుకోవటం,అంగన్‌వాడి సెంటర్ ద్వారా వారికి అక్షర జ్ఞానం నేర్పించటానికి కృషి చేయటం జరుగుతుందని తెలిపారు.గ్రామ స్థాయిలో జరిగే ప్రతి అంశం గ్రామదీపికల దృష్టిలోకి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఒరిస్సా సరిహద్దులను ఆనుకొని ఉన్న అల్లూరి జిల్లాలోని అనేక గ్రామాల్లో యువత గంజాయి మత్తుకు భానిసలు అవ్వటం,డబ్బు ఆశచూపటంతో రవాణాలో పాలుపంచుకోవటం,గంజాయి కేసుల్లో ఇరుక్కొని జీవితాలు సర్వనాశం చేసుకోవటం సర్వసాధారణంగా మారిందని,గంజాయి మత్తు ఆరోగ్యం ఎలా దుష్ప్రభావం చేస్తూందో వివరించారు.దీనిని అదుపుచేయటానికి గ్రామస్థాయి నుంచే భీజం పడాలని చూస్తున్న జిల్లా కలెక్టర్ గంజాయి వల్ల వచ్చే అనర్ధాలపై ప్రభుత్వంలో పనిచేసే గ్రామస్థాయి చిరు ఉద్యోగులు కూడా అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో గ్రామదీపికలకు ఏర్పాటుచేసిన ఉల్లాస్ కార్యక్రమము ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.గ్రామస్థాయిలో గ్రామ దీపికలు గంజాయి వల్ల వచ్చే అనర్ధాలను వివరించి యువత వాటికి దూరంగా ఉండేలా కృషిచేయాలని కోరారు.

## ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణికి సరస్వతి విగ్రహం బహూకరణ

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి,స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య సరస్వతి విగ్రహం బహుకరించారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాడేరు విచ్చేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్రమం,గుంతలు పూడ్చే కార్యక్రమం, అధికారులతో సమీక్ష సమావేశం, అనంతరం దరఖాస్తుదారులతో ఫిర్యాదులు స్వీకరించడం మొదలగు కార్యక్రమాల నిమిత్తం పాడేరు విచ్చేసిన అల్లూరి జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి జ్ఞాపికను జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య సరస్వతి విగ్రహం బహుకరించారు. గంగులయ్య తెలుపుతూ సరస్వతి విగ్రహం బహుకరుస్తున్న తరుణంలో గిరిజన ప్రాంతంలో సరస్వతి కుసుమాలు విరజల్లెలటట్లు ఈ విగ్రహం చూసినప్పుడల్లా మీరు గుర్తుచేసుకుంటూ గిరిజన ప్రాంతం యొక్క విద్యాభివృద్ధికి కృషి చెయ్యాలని మంత్రిని గంగులయ్య కోరారు. కూటమి నాయకులు జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ, అధికార ప్రతినిధి బొనుకుల దివ్యలత, ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గొర్లె వీరవెంకట్ పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, జీ.మాడుగుల మండల అధ్యక్షులు మాసాడ భీమన్న, గౌరవ అధ్యక్షులు తెరవాడ వెంకటరమణ పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్,కార్యనిర్వహణ సభ్యులు తాంగుల రమేష్, గూడెం మండల అధ్యక్షులు కోయ్యం బాలరాజు, పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాల భూపాల్, మండల నాయకులు సుర్ల సుమన్, కుంచే దేవేంద్ర ప్రసాద్, ముదిలి. సుబ్బారావు, బీరం నాయకులు తల్లే త్రిమూర్తులు, చరణ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి



గొలుగొండ నవంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతు సంఘం సభ్యులు మేక సత్యనారాయణ డిమాండ్ చేస్తూ పాత కృష్ణాదేవి పేట గ్రామ సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని సూపర్ సిక్స్ పేరుతో పేర్కొన్న పథకాలను అర్హులకు అందించాలని కోరారు. అలాగే రైతులకు ఇస్తానన్న 20 వేల సాయాన్ని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మికులు సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు పాత కృష్ణదేవపేట గ్రామ సచివాలయంలో వినతులతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. రైతు సంఘ నాయకులు మేక సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు పరచాలని అలానే ఖరీఫ్ సీజన్లో. రూ.20వేల పెట్టుబడి సాయం రైతులకు ఇచ్చి ఆదుకోవాలని ఉత్తరాంధ్రలో 21 వేలకు పైగా చెరువులు ఆక్రములకు గురయ్యాయి అన్నారు. కనీసం మరమ్మతులు నోచుకోలేదని చెరువులను పునర్జీవానికి దృష్టి చాలించాలన్నారు. ఉత్తరాంధ్రాకి ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఐ. సెక్రెటరీ. సాపిరెడ్డి బాబ్జి, గల్లా సన్యాసిరావు, చైతన్య మాస్టారు, బాబురావు, గొలుగొండ మండల సిపిఐ మండల కార్యదర్శి మేక భాస్కరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూలోకమాంబ పంచరాత్రుల మహోత్సవాలు సందర్భంగా నిబంధనలు పాటించాలి : డిఎస్పి కెవి సత్యనారాయణ

ఎలమంచిలి నవంబర్ 04 ప్రభాతవార్త



పట్టణములోని భూలోకమాంబ పంచరాత్రుల మహోత్సవాల్లో భాగంగా సోమవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భూలోకం ఆలయం దగ్గర పరవాడ డిఎస్పి కెవి సత్యనారాయణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు అసలు కమిటీ సభ్యులకు మీ అమ్మ నిబంధనలు పాటించి కార్యక్రమాలు నిర్వహించాలని ఎటువంటి అశ్లీలత నృత్యాలు ప్రదర్శన నిర్వహించరాదని కమిటీ పెద్దలకు తెలియజేశారు స్థానిక రాజేష్ ఎంటర్ప్రైజెస్ పిల్లా వీర నాయుడు ఐటీసీ సంస్థ మంగళ దీప్ 3ఎన్1 అగరబత్తి డిఎస్పి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు డిఎస్పి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చిత్రపటాలను బహుకరించారు. పట్టణ ఎస్సై సావిత్రి పాల్గొన్నారు.

## ఆదివాసిల ఆవేదన దీక్షలను" విజయవంతం చేయండి

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త



2024- డిఎస్సీలో షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులన్నీ స్థానిక ఆదివాసీ అభ్యర్థులచే మాత్రమే భర్తీ చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందనీ భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసీ జేఏసీ అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,ప్రధాన కార్య దర్శి బోయపల్లి సింహాచలం పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మన్యంలోని అన్ని జిల్లాల మండల కేంద్రాల్లో "తేదీ 5 నుండి 6 వ తేదీ వరకు 48గంటల "ఆదివాసీల ఆవేదన దీక్ష "ను చేపట్టడం జరుగుతుందని గిరిజన ఉద్యోగుల సంఘం, ఎజేఏసి పిలుపు ఆదివాసీ మేధావులు ప్రజాసంఘాలు, నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, అఖిల భారత గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొని ఆదివాసీ లకు 100శాతం ఉద్యోగ రిజర్వేషన్ సాధించుకోవడానికి తమ వంతు పూర్తి సహకారం అందించి ఈ దీక్షలు విజయవంతం చేయాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, బోయపల్లి సింహాచలం కోరారు.

## రావణాపల్లిలో సిసి రోడ్ల నిర్మాణ పనులు



గొలుగొండ నవంబర్ 4 ప్రభాతవార్త

రావణా పల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. సూపర్ సర్పంచ్ కొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు సోమవారం నిర్వహించారు. పంచాయతీకి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో సిసి రోడ్ నిర్మాణం చేస్తున్నామని సత్యనారాయణ తెలిపారు. ఈ పనులను డిఇ ఈశ్వరరావు పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా పనులు నిర్వహించేలా మోనిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఎన్ఆర్‌జిఎస్ ద్వారా ఈ రోడ్ల నిర్మాణం జరుగుతుందని మండలంలో సుమారుగా అన్ని గ్రామాల్లో సిసి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యే అని ఆయన అన్నారు. గోలుగొండ మండలం, రవణపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్ వేయించడం జరుగుతోంది.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు



రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త

కార్తీక మాస మొదటి సోమవారం రోజున భక్తులతో శివాలయాలు తెల్లవారుజాము నుండే కిక్కిరిసి పోయాయి. రాజవొమ్మంగి, కిర్రాబు, లబ్బర్తి, గొబ్బిలమడుగు, వాతంగి, అమ్మిరేకుల, జడ్డంగి గ్రామాల్లో ఆలయాలన్నీ శివ పంచాక్షరీ మంత్రంతో మారుమ్రోగాయి. శతాబ్దచరిత్ర గల ఏకరాతి గృహాల్లో కొలువుదీరిన జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయంలో తెల్లవారుజాము నాలుగు గంటలు నుండే మడేరు వాగులో స్నానాలు చేసిన భక్తులు పూజలను ప్రారంభించారు. వేదపండితులు జలసూత్రం సాంబశివరావు భక్తులతో జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, బిల్వపత్ర పూజలను చేశారు. శివదీక్ష స్వాములు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాన్ని ఏర్పాటు చేసి అందించారు. జడ్డంగి గ్రామానికి చెందిన కంచెపు బుల్లిరాజు, రాంబాబు సోదరులు భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేసారు.

## టోల్ ప్లాజా వద్ద మహిళా అఘోర ప్రత్యక్షం..

నక్కపల్లి ,ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు -కాగిత టోల్ ప్లాజా ఒక మహిళ అఘోర కారులో ప్రత్యక్షమవడంతో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.! ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల ప్రత్యక్షమైన ఈ మహిళ అఘోర ఒక్కసారిగా కారులో ఇక్కడ ప్రత్యక్షమవ్వటం ఆ చుట్టూ ఉన్న వారందరూ అఘోరాలు చూసేందుకు అక్కడికి చేరుకున్నారు. ముందుగా విజయవాడ నుంచి తుని మీదుగా విశాఖపట్నం వైపు వెళుతున్న ఆ మహిళా ఘోర టోల్ ప్లాజా వద్ద ఫీజు చెల్లించే విషయంలో ప్రశ్నించగా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పడంతో ఆ కారును విడిచిపెట్టి అనంతరం టోల్ ప్లాజా వద్ద కారు నిలిపి చేసి టోల్ ప్లాజా యాజమాన్యంతో కొంతసేపు చెల్లించాల్సిన ఫీజు అడిగారన్న విషయంపై నిలదీసేందుకు ఆఫీస్ వద్దకు వెళ్లారు. పరిస్థితి గమనించిన సెక్యూరిటీ గేటు వేయడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ ఎక్కువగా నిలిచిపోవడంతో ఇది గమనించిన సీఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమెతో మాట్లాడి కారులో ఎక్కించి అక్కడి నుంచి పంపించారు.

## సిపిఎం తొలితరం పార్టీ సభ్యుడు కెచ్చెల కోటిరెడ్డి మృతి

వి.ఆర్.పురం, నవంబర్ 4,ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని కల్తూనూరు గ్రామ వాసి, సిపిఎం తొలితరం పార్టీ సభ్యుడు కెచ్చెలకోటిరెడ్డి (78) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు కోటిరెడ్డికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. కోటిరెడ్డి భద్రాచలం మాజీ ఎమ్మెల్యేలు ముర్ల ఎర్రారెడ్డి, కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలకు అనంగ శిష్యుడు కోటిరెడ్డి మృతి పట్ల శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు గుండిపుడి లక్ష్మణ్ రావు, కమ్మిచిచ్చు సత్యనారాయణ విచారం వ్యక్తం చేశారు. కోటిరెడ్డి అంత్యక్రియలు కల్తునూరులో మంగళవారం పార్టీ శ్రేణులు, కుటుంబసభ్యుల నడుమ జరుగనున్నాయి.

## కురిడి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఎంఇవో సుందరరావు



డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 04ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు ఎంఇవో ఎస్.సుందరరావు సూచించారు. సోమవారం ఆయన కురిడి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల బోధన, ఇయర్ ప్లాన్స్, లెసన్ ప్లాన్, టీచర్స్ డైరీ, తరగతి పరంగా కాల నిర్ణయక పట్టిక, విద్యార్థుల నైపుణ్యం, వర్క్ బుక్స్ కరెక్షన్స్, పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డ్స్, మధ్యాహ్న భోజన పథకం మెనూ చార్ట్, మన బడి - మన భవిష్యత్తు పనులు, పాఠశాలకు సంబందించిన ఫెసిలిటీస్ తదితర అంశాలపై పరిశీలించారు. 3,4,5 తరగతుల పిల్లలకు ఉక్త లేఖనం చేసి వారి ప్రగతిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి మెరుగు పర్చడానికి తెలుగు, ఆంగ్లంలో భాషా పదజాలం అభివృద్ధికై పఠనం, భాషణం, లేఖనం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు మొదలగు సామర్థ్యలను సాధించేందుకు పాఠ్య ప్రణాళికలు రూపొందించి వివిధ రకాల బోధనా పద్ధతులను అనుసరించి ఆట -పాటలతో జట్టు కృత్యాలు, వ్యక్తిగత కృత్యాలు లేదా మొత్తం తరగతి కృత్యాలు చెంచడం మరియు స్థానిక పరిసరాల వనరుల (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)ను ఉపయోగించి ఆదర్శ విద్యా బోధన చేయడం ద్వారా బోధనా అభ్యసన ఫలితాలు వేగంగా సాధించగలమని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి ఎస్. సుందరరావు సూచించారు.

## గ్రామాలలో ప్రభుత్వమిచ్చిన నిధులతో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

### బిజెపి అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకర్



గూడెంకొత్తవీధి నవంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో అన్ని గ్రామాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అరుకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అల్లూరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుక్కెరి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలో అన్ని పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని కొన్ని గ్రామాలలో విద్యుత్ దీపాలు అమర్చి, మరి కొన్ని గ్రామాలలో అమర్చకుండా మామా అనిపించి చేతులు దులిపేసుకున్నారని ఇంకా అనేక గ్రామాలలో విద్యుత్ దీపాలు లేక గ్రామాలలో రాత్రివేళ సంచరించడానికి గ్రామస్తులు భయపడాల్సి వస్తుందన్నారు. రాత్రి సమయాలలో పాములు ఇతర విషపూరితమైనవి సంచరిస్తూ కాటు వేసే ప్రమాదం ఉందని వీధిలైట్లు ఏర్పాటుతో ప్రమాదానికి దూరం కావచ్చన్నారు. ఇంకా కొన్ని గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని, కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధి కోసం పంచాయితీ అభి వృద్ధి కోసం వినియోగించాలని లేకుంటే కూటమి నాయకులు దానిపై కఠినంగా చర్యలు తీసుకోక తప్ప దని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ప్రతి గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారో లేదో పర్య వేక్షించాలన్నారు. వీధి దీపాల పేరిట ఎక్కడ మోసం జరగటానికి వీలు లేకుండా చూడాలని ప్రభుత్వ అధికారులను ఆయన కోరారు.

## ముంచంగిపుట్టు ఎస్సైగా జె. రామక్రిష్ణ



ముంచంగిపుట్టు నవంబర్ 4 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు నూతన ఎస్సైగా జె. రామక్రిష్ణ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సీలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఆయన ముంచంగిపుట్టు వచ్చారు. ప్రస్తుతం ముంచంగిపుట్లో ఎస్సైగా పనిచేస్తున్న కె. రవీంద్ర సీలేరు ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జయ రామక్రిష్ణ సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తామని మండల ప్రజలు ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అందరికీ న్యాయబద్ధంగా న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అందుకు మండల ప్రజలు వివిధ పార్టీల నాయకులు వర్గ బేధాలు లేకుండా అందరూ సహకరించాలని ఆయన కోరారు. మండలంలో రాత్రి సమయంలో గస్తీని ముమ్మరం చేసి దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు చేపడతామన్నారు అందుకు ప్రజల సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా రాత్రి సమయాల్లో అనవసరంగా రోడ్లపై తిరగరాదని, అత్యవసర సమయాల్లో తప్ప అర్ధరాత్రి ఎవరు బయటకు రావద్దని మండల వాసులను ఆయన కోరారు. నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన జె.రామక్రిష్ణని స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగిచ్చాలు ఇచ్చి సాధారణంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు స్థానిక ఏ.ఎస్ఐ తిరుపతిరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడు "అడ్డూరి" పుట్టినరోజు వేడుకలు..

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ శ్రేణులు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కేక్ కట్ చేయించారు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి, మీసాల ఉమామహేశ్వరరావు, కక్కిరాల సురేష్ పెద్దిరెడ్డి రమేష్ అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కోసూరు శ్రీను, కొప్పిశెట్టి వీరబాబు, పెదకాపు ,దేవరపు లోవరాజు, వైబోయిన వెంకటరమణ, అజీమ్, లంకా సత్తిబాబు, గెట్టం గణేష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రపంచ రికార్డుకు సన్నద్ధమవుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు

### బాలమేదావుల ప్రపంచ రికార్డుల వేడుక -10వేలు విద్యార్థులు 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠనం

విశాఖపటనం, నవంబర్ 4, ప్రభాతవార్త

శ్రీచైతన్య ప్రస్థానం సామాన్య విద్యార్థులను సైతం విశ్వవిజేతలుగా తీర్చిదిద్దుతూ ఐఐటి జేఈఈ, ఏఐఈఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ, అంర్జాతీయ పోటీ పరీక్షలలో నెం1 ర్యాంకులు సాధిస్తూ విద్యారంగంలో అగ్రగామిగా ప్రపంచ రికార్డులను సైతం సాధించింది. ఇప్పుడు సరికొత్త ప్రపంచ రికార్డు సాధించేందుకు సమాయత్తమవుతోంది. శ్రీచైతన్య ఉన్నత ప్రమాణాలతో విద్యనిందిస్తు అనేక రికార్డులను సాధించి ఎన్నో మైలు రాళ్లను అధిగమించింది. ఇప్పుడు గణితంలో బాల మేధావుల ప్రపతిభా పాటవాలను విశ్వవ్యాప్తం చేసేందుకు సంకల్పంచి ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు, ఈకార్యక్రమాన్ని విజయవంతంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యుకెతో కలిసి పనిచేస్తున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా శ్రీచైతన్య భారీ స్థాయి విజయాలను అందించడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్యాను అందించడం, శ్రీచైతన్యసాధించబోయే రికార్డులతో విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే లక్ష్యాన్ని కూడా పెట్టుకుంది. యుకె సంస్థ అసాధారన మానవ సామర్ధ్యాలను గుర్తించి శ్రేష్టత వైపు ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ఇతరులు స్ఫూర్తి పొందేందుకు వేదికగా పనిచేస్తుంది.శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులు అసాధారణ సామర్థ్యాలను వినూత్న అభ్యాస విధానాలను ప్రదర్శిస్తు మూడు ప్రత్యేక ప్రపంచ రికార్డులను నెలకొల్పాయి. 2018లో 2.5-5 సంవత్సరాల వయస్సు గల వంద మంది విద్యార్థులు 100దేశాల మ్యాప్‌లను పఠించి భౌగోళిక అవగాహనలో అద్భుతమైన ఫీట్ సాధించారు.2022లో 601 మంది విద్యార్థులు 118 అంశాలను పఠించి, 10రాష్ట్రాలలో పరమాణు చిహ్నాలతో కూడిన ఆవర్తన పట్టికను ప్రదర్శించారు. 2023లో 2,033 మంది విద్యార్థులు 100నిమిషాల్లో 1 నుంచి 100 వరకు గుణకార పట్టికలను పఠించారు. ఇది శ్రీచైతన్య 100 రోజుల అంకితభావంతో కూడిన శిక్షణకు నిదర్శనం.ఈ ప్రక్రియ రియల్ టైమ్‌లో జరుగుతుంది. ఫైనల్ జడ్జిమెంట్ నవంబర్ 6,2024 సాయం త్రం తుది తీర్పు వెలువడే అవకాశం ఉంది. ఇది ప్రపంచ రికార్డును తక్షణంగా ప్రామణికరిస్తుంది. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు 10వేల మంది విద్యార్థులకు తమ మద్దుతు, శుభాకాంక్షలు తెలిపారు.

## కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకున్న మేయర్ దంపతులు


ఆరిలోవ, నవంబర్ 4, ప్రభాతవార్త



కార్తీక్ మాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని నగర మేయర్ గొలగాని హారివెంకట కుమారి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కార్తీకమాసం మొదటి సోమవారం పురష్కరించుకొని స్థానిక 12వ వార్డు పెదగదిలిలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో వేకుమజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని శివున్ని దర్శించుకున్నారు. నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మేయర్ దంపతులు మహాశివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు వారి చేతులు మీదుగా తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయం అధ్యక్షులు బంగారయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గీతం విద్యార్థుల ఇంజనీరింగ్ ప్రతిభ

### స్వయంగా రూపొందించిన వాహనంతో విజయం



విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

ఇంజనీరింగ్ అభ్యసించే సమయంలో పొందిన సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి స్వయంగా తయారు చేసుకున్న మోటార్ వాహనంతో జాతీయ స్థాయిలో జరిగిన సామర్థ్య పరీక్షల పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ సత్తాను చాటి ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. గీతంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి అనుబంధంగా గల సొసైటీ ఆఫ్ ఆటో మోటివ్ ఇంజనీర్‌స లో సిహెచ ఉదిత్‌కుమార్, వి యశ్వంత్, వి యు ఎస్ పవన్ యశ్వంత్, కె సాయి రాజ స్వాన్, వై.శ్రీకాంత్‌రెడ్డి ఎ ఎస్ మురారి, కె మోహనిన్స పి శ్రీకాంత్ కె వరుణ్, ఎస్ అచింతా సభ్యులుగా ఉన్న గీతం విద్యార్థులు ఇటీవల నోయిడాలోని బుద్ధ ఇంటర్నేషనల్ సర్క్యూట్ లో జరిగిన ఇండియన్ కార్టింగ్ కేస్-2024 పోటీలలో పాల్గొని దేశంలోని 55విశ్వవిద్యాలయాల జట్లతో పోటీ పడి ఈ ఘనతను సాధించారు విద్యార్థులలో సృజనాత్మక శక్తి, సాంకేతిక పరిజ్ఞానం స్వయంగా తయారు చేసే వాహనం సామర్థ్యం వంటివి గుర్తించి ప్రోత్సహించడానికి గత పది సంవత్సరాల నుంచి జాతీయ స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. గీతం అటోమేటివ్ క్లబ్ సభ్యులుగా ఉన్న విద్యార్థులు వాహనం ఇంజన్ నుంచి తయారీలో ఉపయోగించే చిన్న చిన్న బోల్టు వరక స్వయంగా ఎంపిక చేసికుని వాహన డిజైనింగ్ ప్రకారం వెల్డింగ్ పనులు సహితం నిర్వహించి నాలుగునెలల ప్రణాళికతో టీమ్ టైరెంట్స్ ఇవి పేరిట వాహనాన్ని తయారు చేసుకోవడం విశేషం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుల పర్యావేక్షణలో రూపొందించిన తమ వాహనంతో జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించారు. విద్యార్థులప్రతిభను గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె రామరావు స్టూడెంట్ లైఫ్ ఎల్ అభిషేక్ అబినందించారు. విద్యార్థులు భారత ప్రభుత్వ వికసిత భారత్ 2047 లక్ష్యాలుగా అనుగుణంగా వినూత్న ఆలోచనలతో మరిన్ని విజయాఉ సాదించాలన్న అకాంక్షను వ్యక్తం చేశారు.

## భూమి సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు



రామభద్రపురం, నవంబరు 4 ప్రభాతవార్త

భూమి సమస్యలు పరిష్కారం కోసం ఈ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడమైందని తహశీల్దార్ సులోచనరాణి అన్నారు. సోమవారం జరిగిన ఈ సదస్సులో ముందుగా గ్రామ ప్రజలు తమ తమ భూమి హక్కు పత్రాలు వినతి పత్రాలు సమర్పించారు. ప్రతి భూమి సమస్యను తప్పనిసరిగా పరిష్కారం చేస్తామని ప్రజలకు చెప్పారు. ముందు భూమి రీ సర్వేలో జరిగిన తప్పులన్ని సరిగా సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఉప సర్పంచ్, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరావు, సర్వేరు శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శివలింగం ఏర్పాటు

శృంగవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త :



ఎస్.కోట బ్రహ్మకుమారీస్ ఆద్యాత్మిక ఆధ్వర్యంలో మండలంలోని భర్తాపురంలో గ్రామంలో శ్రీ కల్యాణ ప్రసన్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల దర్శనార్థం శివలింగం ఏర్పాటు అలాగే చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎస్.కోట బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జి బి.కె.శైలజ, సిస్టర్ జ్యోతి, ఆలయ కార్యనిర్వాహకులు జై విష్ణు, హోమియోపతి వైద్యులు వి.నాగ సత్యనారాయణమూర్తి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

కురుపాం, నవంబరు 4 ప్రభాతవార్త

మోటారు సైకిల్ వాహనాలను ముమ్మరంగా కురుపాం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సోమవారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ములగూడ జంక్షన్ వద్ద ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబందించిన ఆధారాలు, లైసెన్స్ పరిశీలించారు. లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ పి.నారాయణరావు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వాహనాలకు సంబందించిన వివరాలు దగ్గరే ఉండాలని, సేఫ్టీ రూల్స్ తప్పకుండా పాటించాలని, వాహనాలు నడిపినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్.ఐ అన్నారు. ఆయనతో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జరజాపుపేటలో అలరించిన'రేలా రే రేలా' కళాకారులు

నెల్లిమర్ల,నవంబరు 4 ప్రభాతవార్త :



నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో జరుగుతున్న గైరమ్మ, నందెమ్మ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రేలా రే రేలా కార్యక్రమం అందర్ని అలరించింది. 'చందు ఎ టు జెడ్ ఈవెంట్స్ బ్యానర్‌పై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఈవెంట్ ఆర్గనైజర్, గాయకుడు మల్లపురెడ్డి చంద్రశేఖర్‌తో పాటు శృంగవరపుకోటకు చెందిన గాయకుడు నాయుడు, మల్యాడ కు చెందిన ఈశ్వర్ జానపద పాటలు పాడుతూ అందర్ని అలరించారు. రణస్థలానికి చెందిన స్వాతి, నవ్య, గుంకలాం నకు చెందిన రాశి, మల్యాడకు చెందిన కోకిల, నృత్యం చేసి అందర్ని అబ్బుర పరిచారు.వీరికి మహేష్ డప్పు వాయిద్య సహకారం అందించారు. గాయకులను , కళాకారులను గైరమ్మ, నందెమ్మ ఉత్సవ కమిటి ప్రతినిధులతో పాటు గ్రామ పెద్దలు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఒకటో వార్డు కౌన్సిలర్, టిడిపి మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు తదితరులు ఘనంగా సత్కరించారు.

## మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయించండి టీచర్స్

సాలూరు, నవంబరు 4 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న 1998 డిఎస్సీ ఎంటిఎస్ టీచర్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని కలిసి తమని రెగ్యులర్ చేయాలని వేడుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంటిఎస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ కొల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంత్రి సంధ్యారాణికి తమ సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ తాము 25 ఏళుళ సర్వీసును కోల్పోయామని, ఎంటిఎస్ టీచర్స్ పేరుతో అరకొర వేతనంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అంతేకాకుండా ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేదని అలాగే ప్రభుత్వపరంగా వైద్య సేవలు కూడా పొందే వీలులేకుండా పోయిందని మంత్రికి వివరించారు. దీంతో స్పందించిన మంత్రి తప్పకుండా విద్యాశాఖమంత్రి లోకేష్, సీఎం చంద్రబాబు దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని స్థానిక విలేకర్లకు తెలిపారు.



## బడిదేవరమ్మను కాపాడుకుందాం

పార్వతీపురం, నవంబర్ 4 ప్రభాతవార్త :

బడిదేవరకొండ తవ్వకాలను ఆపాలని, మనల్ని కాపాడి అమృత మూర్తిని తవ్వే హక్కు ఏ ఒక్కరికి లేదని బడిదేవరకొండ పరిరక్షణ కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో బడిదేవరకొండ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్రకు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొండ తవ్వకాలకు మన ప్రాంతంతో సంబంధం లేని కొంతమంది పెత్తందారులు, భూస్వాములు క్వారీ యజమానికి అనుమతుల లైసెన్స్ ఇవ్వడంతో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కొండని తవ్వుకుపోవడం అన్యాయమని దీనిని వెంటనే ఆపాలని అన్నారు. కొండ పార్వతీపురం మండలానికి జీవనాధారంగా నిలుస్తుందని, అది కొండ మాత్రమే కాదని వర్షించి మనకు సాగునీరిచ్చే అమ్మని, మనల్ని కాపాడే అమృత మూర్తిని కాపాడుకునే బాధ్యత స్థానిక ప్రజల, గిరిజనులందరిదని అన్నారు. ఇప్పటికే పలుమార్లు కొండ తవ్వకాలు అక్రమణని ఇటు అధికారులకు అటు ప్రజాప్రతినిధులకు విన్నవించుకుంటున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండి పడ్డారు. గతంలో అనుమతులను రద్దు చేసిన ప్రభుత్వాలే నేడు అనుమతులు ఇవ్వడం విడ్డూరమని ఇచ్చిన లీజు లైసెన్స్‌లు రద్దు చేయకుంటే పాదయాత్ర అనంతరం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బుధవారం ఉదయం 11 గంటలకు పాతబస్టాండ్ నుంచి పాదయాత్ర ప్రారంభమై వెంకంపేట మీదుగా వెళుతూ కరణాలములగ వరకు పలు గ్రామాలలో పర్యటించి సభ చేపట్టడం జరుగుతుందని ఈ పాదయాత్రకు మం యావత్ ప్రజానీకం అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.శ్రీనివాసునాయుడు, అఖిత భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.నర్సింగరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.మన్మధరావు, గిరిజన సంక్షేమ సంఘం కన్వీనర్ పి.రంజిత్‌కుమార్, ఎఐటియుసి నాయకులు ఆర్.వి.ఎస్ కుమార్, భాష, చదువులు సంరక్షణ కమిటీ నాయకులు వంగల దాలినాయుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బంటు దాసు, రైతు కూలీ సంఘం జిల్లా కమటీ సభ్యడు ఎస్.విశ్వేశ్వరరావు అఖిల భారత గ్రామీణ ఉపాధి కార్మిక సంఘం పాల్గొన్నారు.

## జీడి రైతులకు పంట బీమాతో లబ్ది

మెరకముడిదాం, నవంబరు 4 ప్రభాతవార్త

వాతావరణ పరిస్థితుల ప్రభావంతో జీడి పంట దిగుబడి తగ్గుతున్న నేపథ్యంలో జీడి పంటకు ఇన్సూరెన్స్ చేసుకుంటే జీడి రైతులు నష్టపోకుండా ఉంటారని చీపురుపల్లి ఉన్యానశాఖ అధికారి సి.హెచ్.చంద్రశేఖరరావు అన్నారు. ఎకరా జీడి పంటకు రైతు వాటా ప్రీమియం 1500 రూపాయలు చెల్లిస్తే ఇన్సూరెన్స్ గరిష్టి లబ్ది 30 వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ లబ్ది పొందాలంటే ప్రతి ఒక్క రైతు ఎస్.బి.ఆదార్, నకలు, బ్యాంకు ఖాతా, వ్యవసాయ ఉద్యానశాఖాధికారుల నుంచి పంట నిర్ధారణ ధృవీకరణ పత్రం అవసరమన్నారు. మండలంలో ఉన్న ప్రతి ఒక్క జీడి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## ప్రతీ విద్యార్థి స్వీయ ప్రేరణ ఉన్నత లక్ష్యాలు అలవరుచుకోవాలి

గరివిడి, నవంబరు 4 ప్రభాతవార్త




ప్రతి విద్యార్థి స్వీయ ప్రేరణ ఉన్నత లక్ష్యాలను అలవరుచుకోవాలని బ్రహ్మకుమారి హేమలత అన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం గరివిడి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ అంశంపై మోటివేషన్ ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హేమలత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి సెల్ఫ్ మోటివేషన్ ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధన దిశగా పురోగమించాలని కోరారు. విదా ్యర్థులు యోగా ధాన్యం పట్ల ఉత్సుకత చూపాలని సూచించారు. మానసిక ప్రశాంతత ద్యానం ద్వారా సాధ్యమన్నారు. సానుకూల దృక్పదంతో పురోగమించాలని ఉద్బోధించారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. తల్లిదండ్రులు ఆశలు, ఆశయాలు సాధనకు పాటుపడాలన్నారు. విద్యార్థుల విజయాలుకి సంబందించిన అంశాలతో కూడిన వీడియోలు, లఘు చిత్రాలు ఈ సందర ్భంగా ప్రదర్శించారు. బ్రహ్మకుమారి వైష్ణవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాదిపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శివుని ఆశీస్సులు అందరికీ లభించాలి

చీపురుపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త

శివుని ఆశీస్సులు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ లభించాలని చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వలిరెడ్డి శ్రీనివాస దంపతులు స్థానిక శివాలయంలో సోమవారంనాడు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారం శుభాకాంక్షలు శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు కోరుకున్నారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా చీపురుపల్లి వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర దేవస్థానంలో ప్రజలందరూ బాగుండాలని శివుని ఆశీస్సులు సమృద్ధిగా ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆ పరమ శివునికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అతనితో పాటు ప్రభాత్‌కుమార్, డబ్బాడ ఆనంద్, కూర్మ కిరణ్, గణపతి పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా కళాశాలలో ఫ్రెషర్స్‌డే

బొబ్బిలి, నవంబరు 4 ప్రభాతవార్త :




స్థానిక ఇందిరా డిగ్రీకళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ బలగ అప్పలనాయడు మాట్లాడుతూ విద్యార్దులు ఉన్నత భావాలతో చదువుకొవాలని ఉత్తమ విద్యతోపాటు ఉన్నత శిఖరాలు అదిరోహించాలని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కరస్పాండెంట్ కర్రి సత్యనారాయణ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్నారంటే అన్ని పోస్టింగ్‌లకు అర్హత చెందుతారు. ఇప్పుడు మీ భవిష్యత్ మీ మీద ఆధారపడి ఉంటుంది మీరు ఇప్పుడు కష్టపడి చదివితే మీ జీవితంతో పాటు మీ పరిసరాలలో ఉన్న వ్యక్తులు కూడా ప్రభావితం చెందుతారన్నారు. ఈ కార్యక్రంలో విద్యార్దులతో పాటు కళాశాల చైర్మన్ ప్రసాదురావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

లక్కవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త

కార్తీక మాసం ప్రారంభం సోమవారాన్ని పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విజయనగరం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం ఎల .కోట మండలంలో కొట్యాడ, తలారి, దాసులపాలెం, ఖాసాపేట గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. దీపం అంటే వివరించారు. ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానమని మట్టి ప్రమిదలను వాడతారన్నారు. రెండు వత్తులు అనగా జీవాత్మ ఆత్మల కలయికకు గుర్తుగా వత్తులు వెలిగించే నిప్పును గురువు ఇచ్చే జ్ఞానానికిఇ గుర్తు పేర్కొన్నారు. గురువు ఇచ్చే జ్ఞానానికి గుర్తు పేర్కొన్నారు. త్రైత సిద్ధాంత ప్రబోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు శంకరరావు, ప్రసాద్, సి.విఎస్.నాయుడు, వంశీ, చరణ్‌తేజ, రాజప్పుడు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన చిట్టిగెడ్డ వంతెన

మక్కువ, నవంబర్ 4 ప్రభాతవార్త



మార్కొండపుట్టి నుంచి నంద, తుండ గ్రామాలకు ప్రదాన రహదారిపైన మార్కొండపుట్టి సమీపంలో చిట్టిగెడ్డపైన వంతెన శిథిలావస్థకు చేరింది. ఇదివరకే మరమ్మతులకు గురైన వంతెన వీరడ వలస నుంచి కదిరివలసకు, కవిరిపల్లి నుంచి బట్టివలసకు నూతనంగా రహదారులు మంజూరయ్యాయి. ఈ రహదారులను నిర్మించడానికి మెటిరియల్ సమకూర్చటానికి బారీ వాహనాలు ఈ వంతెన గుండా బట్టివలస మీదుగా మెటిరియల్ని తరలిస్తున్నారు. పలుమార్లు చిట్టిగెడ్డ వంతెనపై పలు కథనాలు వెలువడినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. ఈ వంతెన దెబ్బ తినడం వల్ల సుమారు 20 గిరిజన గ్రామాలకు పూర్తిగా రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఈ భారీ వాహనాలు తిరిగినప్పటి నుంచి బట్టివలస నుంచి శంబర గ్రామానికి వెళ్ళి బిటి రోడ్డు పూర్తిగా బారీ వాహనాల వల్ల దెబ్బతింది. బట్టివలస నుంచి శంబరకు వేసిన బీటిరోడ్డు కాలం చెల్లక ముందే నాసిరకంగా నిర్మించారని పలువురు అంటున్నారు. పంచాయతీరాజ్ అధికారులు చొరవ తీసుకుని దెబ్బతిన్న బీటి రోడ్లను బాగు చేయాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన : ఎస్.ఐ రమేష్‌నాయుడు

గరుగుబిల్లి, నవంబరు 4 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ దరిస్తే ప్రమాదాలు జరిగే సమయంలో ప్రాణపాయం నుంచి రక్షణ పొందవచ్చని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి.రమేష్‌నాయుడు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ రహదారి జంక్షన్‌లో సోమవారం హెల్మెట్ వాకడంపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రమేష్‌నాయుడు మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకున్న అనంతరం క్లిప్పును ఖచ్చితంగా ఉపయోగించాలని అటువంటప్పుడే రోడ్డు ప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడవచ్చని తెలిపారు. అదేవిధంగా మోటారు వెహికల్ చట్టంలోని నిబందనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి.రాము, మందరాడ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసిపి నేత గంటా సతీష్


### నెల్లిమర్ల నియోజక వర్గ సమన్వయకర్తగా నియామకం

నెల్లిమర్ల, నవంబరు 4 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీకి చెందిన వైసిపి నాయకుడు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) అనుచరుడు గంటా సతీష్ వైసిపికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. అమరావతిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి చీఫ్ షర్మిలా సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. సతీష్ మెడలో పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోనికి షర్మిలా సతీష్‌ను ఆహ్వానించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ సమన్వయకర్తగా బాధ్యతలను అప్పగించినట్లు ఆయన ఇక్కడి విలేకర్లకు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిక కార్యక్రమంలో షర్మిలాతో పాటు పార్టీ రాష్ట్ర పరిశీలకుడు పాలక్‌వర్మ, డిసిసి అధ్యక్షుడు విద్యా సాగర్, జిల్లా ఇన్‌చార్జ్ ఉమాశంకర్, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రాయల సురేష్ తదితరులు ఉన్నారు.గతంలో సతీష్ సుమారు పది సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. 2006-11 మధ్యలో ఆ పార్టీ తరపున నెల్లిమర్లలో వార్డు మెంబర్‌గా కూడా వ్యవహరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని, వచ్చే స్థానిక ఎన్నికల సమయానికి గ్రామ స్తాయిలో పార్టీ పూర్వవైభవానికి కృషిచేస్తానని అన్నారు

## పాడి రైతులను ఆదుకోవాలి



శృంగవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త

పాల ధరలు పెంచి పాడి రైతులను వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో పాడి రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం నాయకులు రాంబాబు, సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల విశాఖ డైరీ తగ్గించిన ఆవుపాలు ధరలు వెంటనే పెంచాలని పాడి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిబాబు, గిరిజన సంఘం జిల్లా నాయకులు జె.గౌరీష్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

బొబ్బిలి, నవంబరు 4 ప్రభాతవార్త :




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థినే గెలిపించాలని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు ఓటర్లను కోరారు. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సోమవారం సాయంత్రం బొబ్బిలి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొబ్బిలి నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివారావు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయబోయే అభ్యర్థిని గెలిపించుకుందామని ఎంపిటిసిలకు జడ్పీటీసీలకు వార్డు కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, బొబ్బిలి పురపాలక సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## నేడు కంచమ్మ తల్లి జాతర



మెరకముడిదాం, నవంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో కొండ లావేరు, బాడాం, భగీరథపురం, పరిసర గ్రామ ప్రజల ఇలవేల్పు అరాధ్యదైవం కంచమ్మ తల్లి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతీయేటా నాగుల చవితి పండుగ రోజు ఈ జాతర జరుగుతుంది. ఈ జాతరకు మండలంలోని భక్తులే కాకుండా పరిసర మంలాలైన తెర్లాం, దత్తిరాజేరు, గరివిడి, చీపురుపల్లి మంలాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి : సిఐ



రామభద్రపురం, నవంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మాదక ద్రవ్యాలు వినియోగం, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తున్నామని స్థానిక సిఐ నారాయణరావు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల తనిఖీ ఉంటుందని అందులో భాగంగాలోనే రికార్డులు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మండల పరిధిలో అన్ని గ్రామాల్లో యువతకు మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడం, గంజాయి నల్లమందు వంటి మాదక ద్రవా ్యలు అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో బెల్ట్‌షాపులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్య్కమంలో స్థానిక ఎస్.ఐ వెలమల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారులు పల్లె నిద్ర చేయాలి

పార్వతీపురం, నవంబర్ 4 ప్రభాతవార్త



జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు గురువారం వసతి గృహాలను సందర్శించి అక్కడ స్థితిగతులను తెలుసుకోవాలని, రాత్రికి అక్కడే బస చేయాలని జిల్లా కలెక్టర ఎ.శ్యామ్ ప్రసాద్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీఓఞ సమావేశాన్ని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆశుతోష్ శ్రీ హస‌్తవతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులకు అప్పగించిన మండలాల్లోని వసతి గృహాలను ఈ గురువారం సందర్శించి, అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. ఈ రోజు రాత్రి అదే వసతి గృహంలో నిద్ర చేసి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. వసతి గృహాల సందరశనలో విద్యార్థులు అందుతున్న విద్యా ప్రమానాలు, నాణ్యమైన పోషక ఆహారంతో పాటు కిచెన్ గార్డెన్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గురువారం రాత్రి బస అనంతరం శు క్రవారం రోజున అదదే గ్రామాన్ని సందర్శించాలని ఆదేశించారు. ఆ గ్రామంలో బహిరంగ మలవిసర్జన పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేలు మంజూరు చేస్తున్న సంగతిని ప్రజలకు వివరించాలన్నారు. ఇందులో గ్రా సచివాలయ సిబ్బందిని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆశుతోస్ శ్రీవాస్త, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్‌లను ఎలా నిలుపుదల చేస్తారు

గరుగుబిల్లి, నవంబరు 4 ప్రభాతవార్త



అర్హులమైనప్పుడు మా పెన్షన్లను ఎలా నిలుపుదల చేస్తారు. ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్‌లు మండల అధికారులు నిలుపుదల చేసిన నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామానికి చెందిన పలువురు పింఛన్ దారులు మండల అధికారులను నిలదీశారు. మండల పరిధలోని బురద వెంకటాపురం గ్రామానికి సంబందించి పింఛన్లపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో మంల అధికారులు ఇటీవల విచారణ చేపట్టారు. అయితే కొంత మందికి పింఛన్లు అందజేసినప్పటికీ మరి కొంతమందికి పింఛన్‌లను ఎంపిడివోతోపాటు, వెల్ఫేరెసిడెంట్ నిలుపుదల చేశారని గ్రామానికి చెందిన మరడాన శ్రీరాములునాయుడు పేర్కొన్నారు. అదేవిధంగా బొత్ససత్యంనాయుడు బొత్స పెంటంనాయుడు, లక్ష్మణరావు, ఇందిరమ్మ తదితరులు మాట్లాడుతూ పింఛణ్లకు అనర్హులని పేర్కొంటూ ఎంపిడివో కార్యాలయం నుంచి తమకు నోటీసులు అందజేశారని అయితే విచారణ నిర్వహించకుండా రాజకీయ కారణాలతో పింఛణ్‌లను నిలుపుదల చేశారని ఇది ఎంతవరకు సమంజసమని వారు పేర్కొన్నారు. ఈ మేరకు పింఛన్లు ఇవ్వకుండా నిలపుదల చేసిన మంల అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతంఉదని వారు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి

లక్కవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త



జిల్లాలో సోమవారం నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నియమావళి అమలులోకి వచ్చిన కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నికల నియమావళిని అదికారులు పాటించాలని ఎంపిడిఓ అప్పారావు అన్నారు. సోమవారం మంల అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నిక ఈ నెల 28న జరుగుతుందని అంతవరకు ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాత్ర ఉండకూడదని అధికార రపతి పక్ష నాయకుల కటౌవుట్లు ఉండకూవదని రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేయాలని ఎంపిడిఓ సూచించారు. నియమావళి ఉల్లంఘించే అధికారులు నాయకులపై చర్యలు ఉంటాయని కాబట్టి అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు, ఈవోపిఆర్‌డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయానికి లక్ష 116 విరాళం



చీపురుపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త

చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణం నిమిత్తం చీపురుపల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ సోమవారం లక్ష 116 రూపాయలను విరాళంగా అందజేశారు. ట్రస్టు సభ్యుడు అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దిలీప్ కుమార్, ధనుకా స్వాములకు, ఇప్పిలి తరుమల, ముల్లు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓటర్ల వివరాల ప్రదర్శన

నెల్లిమర్ల, నవంబరు 4 ప్రభాతవార్త



ఈ నెలలో జరుగునున్న జిల్లా స్తానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలను పురస్కరించుకుని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓటర్ల వివరాలను స్థానిక నగర పంచాయితీ నోటీసు బోర్డులో కమీషనర్ కె.అప్పలరాజు సోమవారం వేలాడదీశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల,నవంబరు 4 ప్రభాతవార్త



కార్తీక మాస తొలి సోమవారాన్ని పురస్కరించుకుని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు కుటుంబ సమేతంగా శ్రీశైలం భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. అంతకుముందు దేవస్థానం అధికారులు,అర్చకులు సాంప్రదాయ బద్దంగా బంగార్రాజుకు పూర్ణకుంబంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, జనపాల రవి ఉన్నారు.

## నైపుణ్య గణన సర్వేపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం




**కంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నైపుణ్య గణన సర్వేను పక్కాగా నిర్వహించేందుకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంను మండలంలో గల అందరు సచివాలయం ఉద్యోగులతో నిర్వహించి ఈ సర్వే ప్రతీ ఇంటికి నిర్వహించాలని దీని వలన యువతకు వారి యొక్క విద్య మరియు నైపుణ్యత ఆధారంగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున దీనిని పక్కాగా ఎవరిని విడిచి పెట్టకుండా సర్వే నిర్వహించాలని వి.తిరుమలరావు, ఎంపీడీఓ తెలిపారు. ఈ సర్వేను ఎలా నిర్వహించాలో టి.తేజేశ్వరరావు స్కిల్ హబ్ కోఆర్డినేటర్, పి.జగదీష్ డిజిటల్ అసిస్టెంట్, బి.రమేష్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎంఓటిలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రసాదరావు, ఎపిఎం (ఇందిరా క్రాంతి పథకం),పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఓఏలు పాల్గొన్నారు.

## వరి పంట తెగులు పొట్ట దశలోనే నివారణ

**వీరఘట్టం, నవంబర్ 4 ప్రభాతవార్త**



వరి పంటలో వెన్నులు ఎక్కువగా వచ్చి తాలు గింజలుగా కంకి ఉండి పొడవడం ఎక్కువగా పొట్ట దశలోనే జరుగుతాయని దీన్ని రైతులు గమనించి వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని బై కె.వి.కె. నుంచి ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ ధ్రువ, అగ్రోణమి సైంటిస్ట్ డాక్టర్ ఎస్.స్రవంతి, పెథాలజీ సైంటిస్ట్ డాక్టర్ అమృతవీణ అన్నారు. మంగళవారం మండలంలోని సంత నర్సిపురం గ్రామ సమీపంలోని వరి పంటలను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఎంటియు 1318 రకంలో ఎర్ర వెన్నులు ఎక్కువగా వచ్చి తాలు గింజలుగా కంకి ఉండిపోవడం వారు గమనించారు. పానికల్ మైట్ మరియు షీత్ రాట్ తెగులు గుర్తించారు. దీని నివారణకు పొట్ట దశలో ప్రొఫెపోఫోస్ 2 ఎంఎల్/లీటరు మరియు ప్రోపైకానాజోలు 1 ఎంఎల్/లీటర్ కలిపి కొట్టాలని తెలిపారు. మరియు కంకిపైకి వచ్చే దశలో స్పిరనోమేసిఫిన్ 2 ఎంఎల్/లీటర్+ నాటివో 80 గ్రాములు ఎకరాకు కలిపి కొట్టాలని తెలిపారు. ఈ రకంలో ఉదృతి ఎక్కువ ఉన్నందున రైతులు ముందుగానే గమనించుకుని 13 18 రకమునకు తప్పనిసరిగా పై సూచనలను పాటించి రెండు దపాలు పిచికారి చేసుకోవాలని డాక్టర్ ధృవ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఏడీఏ కె.రత్నకుమారి వీరఘట్టం వ్యవసాయ శాఖ అధికారి, జక్కు సౌజన్య, ఎ.ఈ ఓ.కృష్ణకాంత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో మహా రుద్రాభిషేకం

**కొత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**



కార్తీకమాస మొదటి సోమవారం పర్వదినాన మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామ పంచాయతీలు మెట్టూరు బిట్ 1 మరియు బిట్ 2 (కృష్ణాపురం)లలో గల శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మశ్రీ అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ జోస్యుల గోవిందశర్మ, ఆలయ అర్చకులు పద్మారావు స్వామి పర్యవేక్షణలో 108 మంది దంపతులతో శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా సోమవారం కార్తీక మాస పూజలు ఘనంగా జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. కార్తీక మాస మొదటి సోమవారం పూజల్లో పాల్గొన్న భక్త దంపతులకు నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం విశేషం. అలాగే మొదటి కార్తీక సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు.

## రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల

**వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే కూన**



**ఆముదాలవలస, నవంబర్ 4 ప్రభాతవార్త**

ఆముదాలవలస నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు 2.93 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. జూలై 2024లో అకాల వర్షాలు కారణంగా పలు చోట్ల రోడ్లు గోతులు ఏర్పడి మరమ్మతులకు గురయ్యాయి. దీంతో పాటు కొన్ని చోట్ల వరదల కారణంగా రోడ్లు పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు కావడంతో మరమ్మతులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో మరమ్మతులు పూర్తి చేసి ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రహదారులు, భవనాల శాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : టెక్కలి రూరల్ సీఐ శ్రీనివాసరావు

**సంతబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**



సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టెక్కలి రూరల్ సీఐ కె.శ్రీనివాసరావు అన్నారు. సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంట్లవరం గ్రామంలో సైబర్ నేరాలు పట్ల ప్రజలకు అవగాహ కల్పించారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ వాడకం విపరీతంగా పెరిగిందని, దీన్ని ఆధారంగా చేసుకుని కొందరు నేరగాళ్లు రెచ్చి పోతున్నారని అన్నారు. యువత, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా ఈ మోసాల బారిన పడుతున్నారని తెలిపారు. వాట్సాప్ లింకుల ద్వారా ఆశలు చూపడం, సిమ్‌కార్డ్ అప్‌డేషన్ చేయాలని చెప్పడం, ఏటిఎం, పాన్‌కార్డ్, క్రెడిట్‌కార్డ్ వంటి వివరాలు కోసం ఫోన్లు చేస్తే వాటిని తిరస్కరించాలని సూచించారు. లోన్లు ఇచ్చే యాప్స్ నుంచి దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు చిక్కకుండా పిల్లలు వాడే మొబైల్‌లో పేరెంటల్ కంట్రోల్ ఆన్ చేయాలని చెప్పారు. సోషల్ మీడియం యాప్‌లో ప్రైవసీ సెట్టింగులు ఆన్ చేసి పెట్టుకోవాలని అన్నారు. అన్‌నోన్ యాప్స్ వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని, ప్లేస్టోర్‌లో ఉన్న యాప్స్ మాత్రమే ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. స్క్రీన్ షేరింగ్ యాప్‌లు మంచి కోసం మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే ధైర్యంగా ఉండాలని సూచించారు. స్టేషన్‌లో ఫిర్యాదుల చేయాలని కోరారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలనుకుంటే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ విషయమై ప్రతి గ్రామంలో పర్యటించి కాలేజీ, పాఠశాలలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి ఎస్.ఐ సింహాచలం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలు పరిశీలన



**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**

మండలం తిలారు రైల్వే పరిధిలో పలు సమస్యలు సంబంధిత ఎఎన్‌తో పాటు మరికొంతమంది రైల్వే సిబ్బంది సోమవారం పరిశీలించారు. తిలారు అండర్‌పాస్‌లో బిటి రోడ్డు నిర్మాణం, ఇటీవల వర్షాలకు గండి పడిన పెద్దచెరువు, అలాగే గవరమ్మపేట నుంచి పేటపాడు వరకు రోడ్డు నిర్మాణం తదితర పనులను పరిశీలన చేశారు. ఇటీవల కోటబొమ్మాళి మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ ఢిల్లీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి, రైల్వే శాఖామంత్రిలను కలిసి ఇచ్చిన పలు వినతులపై వారు స్పందించి పరిశీలించారు. ఈ మేరకు రామకృష్ణ వారికి పలు సమస్యలు వివరించారు.

## ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 10 వినతులు

**సీతంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త**

సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 10 వినతులు వచ్చినట్లు ఏపీఓ చిన్నబాబు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ రామలక్ష్మి, జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ, డీఈ సింహాచలం, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మూడు బహుమతులు కైవసం చేసుకున్న షన్ముఖ మాస్టర్

**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**




యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సోమవారం నిర్వహించిన జిల్లా సాంస్కృతిక పోటీలలో మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు షన్ముఖ మాస్టర్ మూడు బహుమతులు కైవసం చేసుకున్నారు. టీచర్ 2040 ఏడీ నాటికకు మొదటి బహుమతి, అభ్యుదయ గీతాలలో రెండవ స్థానం, మిమిక్రీలో రెండవ స్థానం మొత్తం మూడు బహుమతులు గెలుపొంది సత్తా చాటారు. అలాగే పౌరాణిక పద్యాలలో రెండవ బహుమతి పొందిన ఆర్.నీలం, జానపద నృత్యంలో మొదటి బహుమతి పొందినర బి.చిన్నారావు మాస్టర్‌లను కోటబొమ్మాళి యుటిఎఫ్ శాఖ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మండల మహిళా అధ్యక్షురాలుగా వరలక్ష్మి

**సీతంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త**

మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా కె.వరలక్ష్మి ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మండల మహిళా సమైక్య సమావేశ మందిరంలో నిర్వహించిన మహాజన్ సభలో ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా కొండ గొర్రె సావిత్రి, కోశాధికారిగా రోజారమణి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఏపీడీ అభినందించారు.

## రాష్ట్ర అవతరణను మరువడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు

**ఉచిత గ్యాస్ అంటూ 50లక్షల కుటుంబాలకు మొండిచేయి -రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతి భద్రతలు -మాజీ స్పీకర్ మరియు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం**

**ఆముదాలవలస, నవంబర్ 4 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నవంబర్ 1వ తేదీన చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా మరువడం బాధాకరమని మాజీ స్పీకర్ మరియు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ సర్కార్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రస్తుత రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున జిల్లా కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసేందుకే నాయకులు కరువయ్యారన్నారు. ఇది ప్రభుత్వం యొక్క పూర్తి బాధ్యత రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలలో తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకం అని చెప్పి తీరా ప్రభుత్వం వచ్చాక ఆ పథకానికి తూట్లు పొడిచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా గ్యాస్ సిలెండర్లు ఇవ్వాలని తమ్మినేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా ఓఈణించాయన్నారు. గత నాలుగు నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పోయి రెడ్‌బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో రాజ్యమేలుతుందన్నారు. నంద్యాల జిల్లాలో 8 ఏళ్ల బాలిక హత్య, వైఎస్సార్ జిల్లాలో యువతిపై లైంగిక దాడి అనంతరం పెట్రోల్ పోసి తగలబెట్టడం, గుంటూరు జిల్లాలో యువతిపై అత్యాచారం, ఇటీవల పలాసలో ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక దాడులు వంటివి రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనడానికి నిదర్శనమన్నారు. గత వైసీపీ సర్కార్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 18 దిశా పోలీస్ స్టేషన్లు, 12 మహిళా కోర్టులు, 13 ఫోక్సో కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజకీయ కక్షతో ఈ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేయడం తగదన్నారు. దీపావళి పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై కరెంటు చార్జీల భారం మోపిందన్నారు. 2014-19 సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయకత్వంతో అప్పటి ప్రభుత్వం చేసిన అప్పులు, బకాయిలు కలిసి 86,215 కోట్లు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు చార్జీలు పెంపుతో అప్పటి ప్రజానీకం రోడ్లపైకి వచ్చిన విషయాన్ని మరువకూడదన్నారు. బషీరబాగ్ ఉదంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఇప్పటికైనా పెంచిన చార్జీలు తక్షణమే ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## రైతుల భూములను రికార్డుల్లో మార్చేశారు



**ఆముదాలవలస, నవంబర్ 4 ప్రభాతవార్త**

రైతుల భూములను ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో చేర్చడంపై స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళంలో కలెక్టర్‌ను కలిసి బూర్జ మండలం లచ్చయ్యపేట గ్రామరైతు భూములను రీసర్వేలో ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో చూపడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 2023లో చేసిన రీస్వేలో 146 మందికి పైగా రైతుల భూములను ప్రభుత్వ భూమి గయాలుగా చూపించారని కాని సదరు భూములకు ఆ భూములు వారి పూర్వీకుల నుంచి కొందరికి రిజిస్టర్ మూలంగా కొందరికి సంక్రమించాయని తెలిపారు. 1995లో గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో భూసర్వే చేసి సదరు సర్వేలో రైతుల భూములను వారి పేరున నమోదు చేశారని రీసర్వేకుముందు వరకు ఆ భూములు వారి పేరున 1బి, అడంగల్ కూడా వచ్చేవని, ఇవేవీ పరిగణనలోకి తీసుకోకుండా రీసర్వే అనంతరం రిజిస్ట్రేషన్లు నిలిపి వేశారని కలెక్టర్‌కు తెలిపారు. జిల్లాస్థాయి అధికారితో విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. గాంధీతో పాటు సెయిరిగాపు నీలకంఠం, గిరాడ జగన్మోహన్‌రావు, కొంచాడ మన్మధరావు, సెయిరిగాపు సీతంనాయుడు, సెయిరిగాపు జన, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ డైరెక్టర్ శాంతారాం

**వీరఘట్టం, నవంబర్ 4 ప్రభాతవార్త**



నాయీబ్రాహ్మణ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైద్యం శాంతారాంకు ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్‌గా పదివిని కట్టబెట్టినందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సోమవారం కుటుంబ సభ్యులు కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నాయీబ్రాహ్మణులకు ఇంతటి అవకాశం కల్పించినందుకు జీవితాంతం తమ కులమంతా రుణపడి ఉంటామని అలాగే భక్తుల అభిరుచి మేరకు చక్కటి వాతావరణంలో దర్శించుకునే విధంగా రూపకల్పన చేయడమే కాకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా తామంతా కృషి చేస్తామని సీఎంకు విన్నవించారు.

## ఐటిడిఏ పీఓ ఆధ్వర్యంలో గిరిజన దర్బార్

**మెళియాపుట్టి, నవంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని వెలుగు కార్యాలయం ఉపాధి హామీ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి గిరిజన దర్బార్ నిర్వహించి వినతులను స్వీకరించారు. ఈ గ్రీవెన్స్‌లో మండలంలోని పలువురు గిరిజన ప్రజలు అదే విధంగా టెక్కలి డివిజన్‌కు సంబంధించిన పలు గ్రామాల్లో సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి వినతిపత్రాలు ద్వారా తీసుకు వెళ్లారు. రహదారులు, త్రాగునీరు అదే విధంగా ఇళ్ల పట్టాలు పోడు పట్టాలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, పారిశుధ్య పనులు నిర్వహించాలని పీఓ దృష్టికి తీసుకు వెళ్లారు. గత కొన్ని సంవత్సరాలుగా గిరి శిఖర గ్రామాల్లో ఉన్న ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు తీసుకు వెళ్లాలని గిరిజన సంఘాలకు చెందిన పలువురు నాయకులు ఆయన దృష్టికి వినతిపత్రాల ద్వారా తీసుకు వెళ్లారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు చట్ట ప్రకారం పూర్తిస్థాయిలో పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి



**శ్రీకాకుళం, నవంబర్ 4 ప్రభాతవార్త**

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ చట్ట ప్రకారం పూర్తిస్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రజల నుంచి 65 ఫిర్యాదులు స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజా ఫిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సందర్భంగా నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తానని భరోసా కల్పించారు.

## హరనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**

కార్తీకమాసంలో మొదటి సోమవారం సందర్భంగా కోటబొమ్మాళి మండలంలోని శివాలయాల్లో భక్తులు ఓంకారం, హరనామస్మరణతో మార్మోగాయి. స్థానిక ఉమా మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున 3 గంటల నుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు రద్దీని చూసి దేవాదాయశాఖ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్తపేటలో గల శివకేశవ పంచాయతన క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు బి.గౌరీశంకర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అలాగే జర్జంగి, కురుడు శివాలయాల్లో మొదటి సోమవారం సందర్భంగా భక్తులతో రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అలాగే సుబ్బారావుపేట, చవితిపేట, చిట్టేవలస, దంత, లఖందిడ్డి, యలమంచిలి తదితర గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు అభిషేక పూజలతో శివనామస్మరణ చేశారు.

# శ్రీకాకుళం వార్త



## నిందితులపైన హత్యానేరం కేసులు నమోదు చేయాలి

**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**



దళితులైన అప్పలరాజు, దమయంతిలపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన నిందితులందరిపైనా హత్యానేరం కేసులు నమోదు చేయాలని జిల్లా దళిత సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. మండలం కిష్టుపురం గ్రామం దళితులపై ఆధిపత్య కులాలకుచెందిన పెత్తందారులు దాడిలో గాయపడిన బాధిత కుటుంబాలను కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రిలో జిల్లా దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించి దాడికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అప్పలరాజు, దమయంతిలపై ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడిచేయడాన్ని దళిత సంఘాల జేఏసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కిష్టుపురం దాడి ఘటనకు రాజకీయం చేయడం ద్వారా కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుందని ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన ధర్మాన ప్రసాద్ పేరును ఎఫ్ఐఆర్‌లో తొలగించడం, బాధితుడు స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యం వహించిన సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని దర్యాప్తు అధికారికి కోరారు. ఘటన జరిగి వారం రోజులు కావస్తున్నా నిందితులను అరెస్ట్ చేయకపోవడంతో పల రకాల కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెత్తందారులు పెట్టిన తప్పుడు కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్ల గోపి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాణా శ్రీను, సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాశి గణేష్, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బైరి ధనరాజ్, మహాజన్ సోషలిస్ట్ పార్టీ నాయకులు తిరుమల, మాజీ జిల్లా అధ్యక్షులు లోపింటి నారాయణరావు, లోపింటి తేజ, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

**సీతంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త**

ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఆదివాసి ఉద్యోగ నియామకం స్థానిక అభ్యర్థులకు అవకాశం కల్పించవల్సి ఉందన్నారు. జీఓ నెంబర్ 3 పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ బిడ్డిక శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి బిడ్డిక ఉమామహేశ్వరరావు, ధర్మారావు, ఉమామహేశ్వరరావు, కె.సుబ్బారావు, రామ్మోహన్‌రావు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీల వసతి గృహానికి కొరవడిన ఆసక్తి

**సీతంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతాల్లో మాతా శిశు మరణాలు తగ్గించి సుఖ ప్రసవాలు జరగాలనే ఉద్దేశ్యంతో సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో గర్భిణీల వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. అయినప్పటికీ గర్భిణీలు వసతి గృహంలో చేరడానికి ఆసక్తి కనబర్చడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక వైటీసీలో ఆగస్టు 30న గర్భిణీల వసతి గృహాన్ని ప్రారంభించారు. 16 మంది గర్భిణీలు ఉండే విధంగా వసతి గృహాన్ని నెలకొల్పారు. రక్తహీనత, వాహన సదుపాయం, రహదారి సక్రమంగా లేని గ్రామాలకు గిరిజన గర్భిణీలకు నెల రోజుల ముందు వసతి గృహంలో చేర్చి వీరికి మూడు పూటలా భోజన సౌకర్యం, 24 గంటలు వైద్య సిబ్బంది పర్యవేక్షణ ప్రతి రోజు డాక్టర్లు తనిఖీ, అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ కల్పించే విధంగా వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. గడచిన 65 రోజుల కాల వ్యవధిలో 62 మంది గర్భిణీలు వసతి గృహంలో చేరగా వీరిలో 50మంది వరకు డెలివరీలు జరిగాయి. మరో నలుగురు ఎవరికి చెప్పా పెట్టకుండా ఇంటిబాట పట్టారు. అయితే కొండ శిఖర ప్రాంతాల నుంచి వచ్చిన వారు వసతి గృహంలో ఉండడానికి అయిష్టత వ్యక్తం చేయడం వలన గర్భిణీలు లేక వసతి గృహం వెలవెలబోతున్నాయి. వీటిపై అధికారులు దృష్టి సారించి పూర్తిస్థాయిలో వసతి గృహం నిర్వహణ జరిగే విధంగా చూడవల్సిన అవసరం ఎంతైనా ఉందని గిరిజనులు స్పష్టం చేస్తున్నారు.

## జూదం ఆడుతుండగా ఐదుగురు అరెస్ట్



**జలుమూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని తిలారు ఆర్ఎస్ సమీపంలోని టేకు తోటలో జూదమాడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై అశోక్‌బాబు ఆదివారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో భాగంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారి వద్ద నుంచి రూ.8060లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్.సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి డిడి



**లక్కవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త :**

మండలంలోని ఎస్.సి బాలుర వసతి గృహాన్ని ఎస్.సి వెల్ఫేర్ డిడి పి.రామానందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్‌తో సమావేశం వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో గల 30 సంక్షేమ హాస్టల్ ఉన్నాయని వాటిలో విద్యార్థులు సంఖ్య బాగానే ఉందన్నారు. వీటి మరమ్మతులకు మౌలిక వసతుల కల్పనకు ప్రపోజల్స్ సిద్ధం చేశామన్నారు. మంజూరు కాగానే పనులు మొదలవుతాయన్నారు. పిల్లలకు దుప్పట్లు ప్లేట్లు ప్రభుత్వ నిబంధన ప్రకారంగా పంపిణీ చేశామని అన్నారు.


**ఇండియన్ బ్యాంక్**

**నరసన్నపేట బ్రాంచ్**
కేరాఫ్ : కామేశ్వరి కాంప్లెక్స్, ఎల్ఐసి ఆఫీస్ క్రింద, కాలేజ్ రోడ్డు ఎదురుగా, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421

**(Appendix IV) స్వాధీనత ప్రకటన**

**రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఇండియన్ గ్రేస్ మెన్స్ వేర్, ప్రొప్రయిటర్ : శ్రీ సింగారపు కృష్ణారావు,** ఫ్లాట్ నెం.2, 1వ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, శ్రీదేవి నగర్ కాలనీ, సత్యనారాయణ కాంప్లెక్స్, కేరాఫ్ : గాడ్స్ గ్రేస్ ట్రెండీ & ట్రెడిషనల్స్, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421, **మరియు హామీదారు & తనఖాదారు : శ్రీమతి జరజాన నీలవేణమ్మ (అలియాస్ సింగారపు నీలవేణమ్మ) భర్త: అప్పలరాజు,** డి.నెం.1-150, పెద్దదూగం, జలుమూరు, శ్రీకాకుళం - 532474, వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.8,70,608/-** (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై వేల ఆరు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥నవి., నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 07-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది & **ఎక్నాలెడ్జ్‌మెంట్ తేది 23.08.2024.**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.30-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,02,097/-** (అక్షరాల తొమ్మిది లక్షల రెండు వేల తొంబై ఏడు రూపాయలు మాత్రమే) + 13(2) ప్రకారం జారీ చేసిన నోటీసు తేదీ నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**మీలో 2వ వారు అయిన శ్రీమతి జరజాన నీలవేణమ్మ అలియాస్ సింగారపు నీలవేనమ్మ గారి తనఖా ఆస్తులు:** ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట సబ్-రిజిస్ట్రార్, నరసన్నపేట మండలం, గొట్టిపాటి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, శ్రీ వెంకట సాయి నగర్ లే అవుట్, ప్లాట్ నెం.102, ఎస్.నెం.11/3లోని మొత్తం 100 చ॥గ॥లు లేదా 84 చ॥మీ॥ల విస్తీర్ణంలో తూర్పు నుండి పడమర 18 అ॥లు లేదా 5.49 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు లేదా 15.25 మీ॥లు, కొలతలుగా గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **పై ఆస్తికి హద్దులు: తూర్పు:** కుద్రా సరస్వతి గారికి చెందిన ప్లాట్ నెం.103 ఖాళీ స్థలం, **దక్షిణం :** మన్నెం పాపారావు గారికి చెందిన ప్లాట్ నెం.115 ఖాళీ స్థలం, **పడమర :** శాంతిలత శతపతి గారికి చెందిన ప్లాట్ నెం.101 ఖాళీ స్థలం, **ఉత్తరం :** లే అవుట్ రోడ్డు.

**మీలో 1వ వారు అయిన శ్రీ సింగారపు కృష్ణారావు, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ ఇండియన్ గ్రేస్ మెన్స్ వేర్ యొక్క ఆస్తుల హైపోథికేషన్ :** ఫ్లాట్ నెం.2, 1వ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, శ్రీదేవి నగర్ కాలనీ, సత్యనారాయణ కాంప్లెక్స్, కేరాఫ్ : గాడ్స్‌గ్రేస్ ట్రెండీ & ట్రెడిషనల్, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532421.

తేది : 30-10-2024
ప్రదేశం : శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

5-11pg10.qxd:5-11pg10.qxd 1/1/02 6:32 AM Page 1






## బ్యాడ్మింటన్ టోర్నీలో

# రన్నరప్‌గా మాళవిక

**ఢిల్లీ:** హైలో ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్- 300 టోర్నీలో భారత బ్యాడ్మింటన్ రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ రన్నరప్‌గా నిలిచింది. జర్మనీలోని సార్‌బ్రుస్‌కెన్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 34వ ర్యాంకర్ మాళవిక 10-21,15-21తో ప్రపంచ 36వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన మియా బ్లిచ్‌ఫెల్ట్ చేతిలో ఓటమి చవి చూసింది. మహారాష్ట్రకు చెందిన 23ఏళ్ల మాళవికకు 7,980 డాలర్లు (భారత్ కరెన్సీలో 6లక్షల70 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 5950 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. వరల్డ్ టూర్‌సూపర్-300 టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలువడం మాళవికకు ఇదిరెండోసారి. 2022లో జరిగిన సయ్యద్ మోదీసూపర్-300 టోర్నమెంట్ ఫైనల్లో సింధుచేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది.

## మహిళల గ్రాండ్‌ప్రీ చెస్ టోర్నీలో..

# హంపి ఓటమి.. దివ్య గెలుపు



**ఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళళ గ్రాండ్ ప్రి టోర్నమెంట్‌లో భారత్ నంబర్ వన్ క్రీడాకారిణి కోనేరు హంపికి తొలి పరాజయం ఎదురైంది. కజకిస్థాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో ప్రపంచ 5వ ర్యాంకర్ హంపి 34 ఎత్తులోలన కజకిస్థాన్‌కు చెందిన అసబయేబా బీబీసారా చేతిలో ఓటమిపాలైంది. 10 మంది క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది. భారతకే చెందిన జూనియర్, ప్రపంచ ఛాంపియన్ దివ్యవ దేశ్‌ముఖ్‌తో జరిగిన తొలి గేమ్‌ను 41 ఎత్తోల్లో డ్రా చేసుకున్న హంపి, చైనాకు చెందిన టాన్ జోంగితో జరిగిన రెండో గేమ్‌ను 70 ఎత్తుల్లో డ్రాగా ముగించింది. మంగోలియాకు చెందిన మున్‌గున్‌తుల్‌తో జరిగిన మూడో గేమ్‌లో హంపి 45 ఎత్తుల్లో గెలిచింది. బల్గేరియాకు చెందిన సలీమోవాతో జరిగిన నాలుగో గేమ్‌లో హంపి 64వ ఎత్తుల్లో నెగ్గింది. ఐదో రౌండ్ తార్వాత హంపి 3 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా 3వ స్థానంలో ఉంది. కాగా భారత్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్ ఐదో రౌండ్‌లో గెలుపు బోణీ కొట్టింది. మంగోలియాకు చెందిన మున్‌గున్‌తుల్‌తో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో దివ్య 45 ఎత్తులో నెగ్గింది. హంపితో తొలి రౌండ్ గేమ్‌ను డ్రాగా ముగించిన దివ్య కాటరీనా లాగ్నోతో జరిగిన రెండో గేమ్‌ను కూడా డ్రా చేసుకుంది. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినాతో జరిగిన మూడో గేమ్‌లో దివ్య 40 ఎత్తుల్లో ఓడిపోయింది. చైనాకు చెందిన టాన్ జోంగితో జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌ను దివ్య 41 ఎత్తుల్లో డ్రాగా ముగించింది.

# టీమిండియా సీనియర్లపై వేటు!

## టెస్టు ఫార్మాట్ నుండి ఔట్

### కివీస్‌తో వైట్ వాష్‌పై బిసిసిఐ సీరియస్




**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం చెందడంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సీరియస్‌గా ఉంది. మూడు టెస్టుల్లోనూ పూర్తిగా వైట్ వాష్ కావడంతో అందుకు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందిన ప్లేయర్లపై ఆగ్రహంగా ఉంది. వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం టీమిండియాలోని పలువురు సీనియర్ ఆటగాళ్లను టెస్టు ఫార్మాట్ నుండి తప్పించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత సీనియర్ ప్లేయర్లను జట్టు నుండి తప్పించి టెస్టు ఫార్మాట్ నుంచి పక్కనపెట్టనుంది. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కొంత మంది వెటరన్ ఆటగాళ్ల కెరీర్ ఈ ఫార్మాట్‌లో ముగియవచ్చు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ తదపరి సైకిల్ ప్రారంభానికి ముందే జట్టులోని అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తప్పించాలని బిసిసిఐ యోచిస్తోంది. ప్రధానంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లలో కనీసం ఇద్దరికి ఆస్ట్రేలియాతో జరిగే 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ చివరది అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ నలుగురు స్టార్ ఆటగాళ్ల అంతర్జాతీయ కెరీర్ చివరి దశలో ఉంది. రోహిత్, కోహ్లీ, జడేజా కూడా టీ20 ఫార్మాట్ నుండి ఇప్పటికే రిటైర్ అయ్యారు. మరోపక్క సీనియర్ ఆటగాళ్లతో జట్టు పురోగతిపై భారత్ క్రికెట్ బోర్డు ప్రముఖులు, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, జట్టు చీఫ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ మధ్య అనధికారిక చర్చలు జరగనున్నాయి. అయితే ఆస్ట్రేలియా సిరీస్ దగ్గర పడింది. టీమిండియా ఈ నెల 10న ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే భారత్ జట్టును ప్రకటించారు. ఈ సీరిస్ తదుపరి చర్యలు ఉండనున్నట్లు బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌ల ఆట గణనీయంగా తగ్గింది. అలాగే న్యూజిలాండ్ సిరీస్‌లో వీరంతా పూర్తిగా ఫ్లాప్ అయ్యారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. అతడు జట్టుకు ఎక్కువ కాలం ఆడగలడు. ఇక మెరుగైన ఫిట్‌నెస్‌తో పాటు, విదేశీ పిచ్‌లపై బాగా బ్యాటింగ్ చేసే జడేజా మరి కొంత కాలం టెస్టు జట్టులో కొనసాగే వీలుందని. అటువంటి పరిస్థితుల్లో బిసిసిఐ యువ ఆటగాళ్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది.

# టి20లో దక్షిణాఫ్రికాతో సూర్య టీమ్ ఢీ

**ఢిల్లీ:** టీమిండియా ముందు మరో కఠిన పరీక్ష ఎదురైంది. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన టీమిండియా ఇప్పుడు దక్షిణాఫ్రికాతో తలపడేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ కెప్టెన్సీలోని భారత్ జట్టు సోమవారం సఫారీ గడ్డపై అడుగు పెట్టింది. దర్బన్‌కు చేరుకున్న భారత్ జట్టుకు దక్షిణాఫ్రికా క్రికెట్ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్బన్ వేదికగా జరగనున్న తొలి టీ20 సిరీస్ ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభం కానుంది. కాగా ఈ ఏడాదిలో టీ20ల్లో భారత్ క్రికెట్ జట్టు అదరగొడతోంది. ఈ ఏడాదిలో 22 టీ20ల్లో కొత్త కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా దూసుకుపోతోంది. ఈ సంవత్సరం 22 టీ20లో ఆడిన టీమిండియా కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమిని చవిచూసింది. మిగిలిన 21 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. ఇప్పుడు దక్షిణాఫ్రికాపై కూడా అదే జోరును కనపరచాలని టీమిండియా ఉవ్విళూరుతోంది. కాగా భారత్ జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, విజయకుమార్ వ్యాషాక్, ఆవేష్ ఖాన్, యశ్ దయాల్ ఉన్నారు. అలాగే దక్షిణాఫ్రికా టీమ్‌లో ఐడెన్ మార్క్‌రామ్ (కెప్టెన్), ఓట్నీల్ బార్ట్‌మన్, గెరాల్డ్ కోయెట్జీ, డోనోవన్ ఫెర్రీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, పాట్రిక్ క్రూగర్, కేశవ్ మహారాజ్, డేవిడ్ మిల్లర్, మిహ్లాలీ మ్పోంగ్వానా, న్కాబా పీటర్, ర్యాస్ సిమిప్లాస్, ర్యాస్ సిమిప్లామ్‌టన్, ట్రిస్టబ్ స్టబ్స్ ఉన్నారు.



# ఉత్కంఠ పోరులో పాక్ ఓటమి

## 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో గెలిచింది. పాకిస్థాన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసినా, గెలుపు కోసం స్వదేశంలో ఆస్ట్రేలియా కష్టపడాల్సి వచ్చింది. పాక్ విధించిన 204 స్వల్ప లక్ష్యాన్ని ఛద్రించే క్రమంలో 167 పరుగలకే 7 వికెట్లు కోల్పోయిన దశలో ప్యాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఓవర్ ఓవర్‌కు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆఖరు వరకూ అజేయంగా జట్టును విజయ తీరాలకు చేర్చాడు. టాస్ గెలిచిన ఆసీస్ తొలుత బౌలింగ్ చేసింది. మిచెల్ స్టార్క్ 3 వికెట్లతో రాణించగా, కమిన్స్ 2 వికెట్లు, ఆడం జంపా 2 వికెట్లు, లబుషేన్, సీన్ అబాట్ ఒక్కో వికెట్ తీశారు ఈ క్రమంలో పాకిస్థాన్ 46.4 ఓవర్లలో కేవలం 203 పరుగులే చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో రిజ్వాన్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, టెయిలెండర్ నసీం షా 40 పరుగులతో రాణించాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆరంభం నుండి తడపడ్డ ఆతిథ్య ఆస్ట్రేలియా కమిన్స్ ఆఖరి వరకూ పట్టుదలగా నిలబడడంతో 33.3 ఓవర్లలో పని పూర్తి చేసింది. పాక్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్లు షఫీక్ 12 పరుగులు, నయీమ్ ఆయుబ్ 1 పరుగులతో సహా 19 బంతుల్లోనే 24 పరుగులు చేసిన షాహిన్ ఆఫ్రిదిని ఔట్ చేసి పాక్ బ్యాటింగ్ ఆర్డరును అతడు దెబ్బ కొట్టాడు.

## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్‌కు 4 స్వర్ణాలు సహా 17 పతకాలు

**ఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-19 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 17 పతకాలు కొల్లగొట్టారు. ఇందులో 4 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు ఉండగా, మిగిలిన 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ముఖ్యంగా టీనేజ్ మహిళా బాక్సర్లు పార్థవి, వన్షిక, క్రిషా వర్మ స్వర్ణ పతకాలు సాధించారు. అలాగే పురుషుల విభాగంలో హేమంత్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. మహిళల 65 కేజీల ఫైనల్లో పార్థవి 5-0తో నెదర్లాండ్స్‌కు చెందిన అలియా హోపెమాను కంగుతినిపించింది. అలాగే ప్లస్-80 కేజీల కేటగిరీలో వన్షిక గోస్వామి ముష్టి ఘాతాలకు జర్మనీ బాక్సర్ విక్టోరియా గాట్ విలవిల్లాడింది. దీంతో రిఫరీ నిముషం 37 సెకన్లకుముందే బౌట్‌ను నిలిపేసి వన్షికను విజేతగా ప్రకటించాడు. 75 కేజీల విభాగంలో క్రిషా వర్మ స్వర్ణ పతకాన్ని జేజిక్కించుకుంది. ఫలితంగా బాక్సింగ్‌లో ఈముగ్గురు యువతులు స్వర్ణపతకాలను దక్కించుకున్నారు. ఇకమిగిలిన బాక్సర్లలో మహిళల 51కేజీల విభాగంలో నిషా, 54 కేజీల విభాగంలో సుప్రియా, 80 కేజీల విభాగంలో కృతిక, 48 కేజీల విభాగంలో చంచల్, 57కేజీల విభాగంలో అంజలి, 60 కేజీల విభాగంలో వినీ, 70కేజీల విభాగంలో ఆకాంక్షలకు రజత పతకాలులభించాయి. పురుషుల బాక్సింగ్ కేటగిరీలో పసిడి పతకాన్ని హేమంత్ తెచ్చిపెట్టాడు. పురుషుల 75కేజీల విభా




గంలోరాహుల్‌రజత పకతకం, 50 కేజీలవిభాగంలో రిషీసింగ్, 55కేజీల విభాగంలో క్రిష్ పాల్, 70 కేజీల విభాగంలో సుమిత్, 85 కేజీల విభాగంలో ఆర్యన్, ప్లస్ 90 కిలోల విభాగంలో లక్షయ్ రాఠి కాంస్య పతకాలు సాధించారు.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.87 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఆర్థిక మంత్రి త్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్ల గణనీ యంగా పెరిగాయి. అక్టోబర్ మాసంలో వస్తు, సేవల పన్ను వసూళ్ల వార్షి కంగా 8.9 శాతం పెరిగి రూ.1.87 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే మాసం (2023 అక్టోబర్)లో జీఎస్టీ మొత్తం వసూళ్ల రూ.1.72లక్షల కోట్లు గా ఉన్నాయి. గత మాసం (సెప్టెంబర్ 2024)లో జీఎస్టీ వసూళ్ల 1.73 లక్షల కోట్లుగా నమోదయ్యింది. జీఎస్టీవసూళ్ల లో ఇది రెండోఅత్యధిక రికార్డు కావడం విశేషం. ఇప్పటివరకు అత్యధికంగా జీఎస్టీ వసూళ్ల ఏప్రిల్ 2024లో నమోదయ్యాయి. ఆ నెలలో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలయింది. గతేడాది (ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) వసూలు చేసిన రూ. 11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఇప్పటివరకు 2024లో, మొత్తం జిఎస్‌టి వసూళ్ల 9.4 శాతం పెరిగి రూ. 12.74 లక్షల కోట్లకు చేరాయి. ఈ సంవత్సరం ఏప్రిల్లో గరిష్ఠంగా రూ.2.10 లక్షల కోట్లతో రికార్డు నమోదయింది. 202324 ఆర్థిక సంవత్సరంలో, మొత్తం స్థూల జిఎస్‌టి వసూళ్ల గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.7 శాతం పెరుగుదలతో రూ. 20.18 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక గతనెల జీఎస్టీవసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.33,821 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.41,864 కోట్లు, ఇంటిగ్రేటెడ్ ఐజీఎస్టీ రూ.99,111 కోట్లు, సెస్ రూ.12,550 కోట్లు వసూళ్లయ్యాయి. దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ వసూళ్ల 10.6శాతం వృద్ధితో రూ.1.42 లక్షల కోట్లు, విదేశాలనుంచి వస్తువులదిగుమతిద్వారా రూ.45,096 కోట్లు వసూలయ్యాయి. 2023-24తో పోలిస్తే గత నెలలో రీఫండ్స్ 18.2 శాతం పెరిగి రూ.19,306 కోట్లకు చేరాయి. రీఫండ్స్ సర్దుబాట్లతో నికర జీఎస్టీ వసూళ్ల 8 శాతం వృద్ధితో రూ.1.68 లక్షల కోట్లకు చేరాయి. అక్టోబర్ 2024లో దిగుమతులపై పన్ను దాదాపు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లకు చేరుకుంది. పెరిగిన జీఎస్టీ వసూళ్ల దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని ప్రతిబింబిస్తుంది. దేశీయ వినియోగ పెరుగుదలను మరియు సానుకూల దిగుమతి కార్యకలాపాలను ఇది సూచిస్తుంది. ఈ గణాంకాలు దేశ ఆర్థిక పురోగతికి ఆర్థిక పునర్నిర్మాణానికి సూచన. జిఎస్‌టి చట్టం 2017లోని నిబంధనల ప్రకారం, జిఎస్‌టి అమలు కారణంగా 5 సంవత్సరాలలో ఉత్పన్నమయ్యే ఏదైనా ఆదాయ నష్టాలను చవిచూసినట్లయితే ఆయా రాష్ట్రాలకు పరిహారం అందజేస్తుంది కేంద్రం.




# రూ.6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, నవంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (స్టాక్ మార్కెట్) మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్టపోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించనుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడే లో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా, ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం విశేషం. సెన్సెక్స్ ఉదయం 73,712,14 పాయింట్ల స్వల్ప నష్టాల్లో ప్రారంభమై, క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడే లో 78,232 60 వద్ద కనిష్ఠానికి చేరి చివరికి 341.88 పాయింట్ల నష్టపోయి78,782.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 300 పాయింట్ల నష్టంతో 23,965.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టమైన రూ.84.11స్థాయికి చేరింది. మహీంద్రా అండ్‌మహీంద్రా, టెక్‌మహీంద్రా, ఎస్బీఐ, హెచ్‌సీఎల్‌టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్‌బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్ నష్టపోయాయి. అంతర్జాతీయ అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్న నేపథ్యంలో కొత్త ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు.



# రీట్స్, ఇన్‌విట్స్‌తో రిస్క్ హెడ్జింగ్

**ముంబై, నవంబరు 4:** రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(రీట్స్), చిన్న, మధ్యతరహా (ఎస్ఎం) రీట్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(ఇన్‌విట్స్)లను ఇంటరెస్ట్ రేట్ డెరివేటివ్స్ వినియోగించుకునేందుకు కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తాజాగా ప్రతిపాదించింది. రిస్క్ హెడ్డింగ్‌కు వీలుగా వీటి వినియోగానికి అనుమతించాలని భావిస్తున్నాను. వీటికి తోడు లిస్టెడ్ కంపెనీల ప్రమోటర్లకు వర్తించే నిబంధనలు బాటలో స్పాన్సర్లతోపాటు, తమకు లాక్డన్ రీట్స్, ఇన్విట్స్ యూనిట్ల బదిలీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఆయా సంస్థలు తమ ఆర్థిక లక్ష్యాలను వీడకుండా సొంత హోల్డింగ్స్ నిర్వహణకు వీలు చిక్కనుంది. రీట్స్, ఇన్విట్స్ లెవరేజ్ మదింపులో ఫిక్స్డ్ డిపాజిట్లను నగదుకు సమానంగా ఇవ్వడానికి వీలు కల్పించనుంది. ఈ బాటలో రీట్, ఇన్విట్ సమీకరణకు క్రెడిట్ రేటింగ్ అవసరాలు, ఆయా సంస్థల బోర్డులలో ఖాళీలకు సభ్యుల ఎంపిక అనుమతి, ఆస్తుల మూలాల విస్తరణ వంటి ప్రతిపాదనలకు తెరతీయాలని ప్రతిపాదించింది. ఇకపై రీటర్న్ లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్ట్ చేయడానికి అనుమతించేలా ప్రతిపాదించింది. ఇన్వెస్టర్ల పరిరక్షణతో పాటు రిట్స్, ఇన్వట్స్ సులభతర వ్యాపార నిర్వహణకు వీలైన చర్యలకు తెరతీయాలని సెబి తాజా ప్రతిపాదనలలో అభిప్రాయపడింది.

# టాప్‌గేర్‌లో మారుతి విక్రయాలు

**ముంబై, నవంబరు 4:** దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అక్టోబర్‌లో నెలలో 2,02,402 యూనిట్ల రికార్డు రిటైల్ అమ్మకాలను సాధించింది. ఇక నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో వివాహాలు జరగనుండటంతో ఈ వృద్ధి మరింత పెరగడం ఖాయంగా ఆ కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది. మ్యారేజ్ సీజన్ విక్రయాల జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 4-5వృద్ధిని ఆ సంస్థ అంచనా వేస్తోంది. పండుగ సీజన్ డిమాండ్ కారణంగా ఇప్పటి వరకు అత్యధిక అమ్మకాలను అక్టోబర్ మాసంలో నమోదు చేసింది. అక్టోబర్ 2020 లో నెలకొల్పిన 191,476 యూనిట్ల మునుపటి రికార్డును అధిగమించింది. ఇక గత యేడాది ఇదే నెలలో ఆటో మేజర్ సంస్థ మొత్తం 1,99,217 యూనిట్లను విక్రయించినట్లు మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం నుంచి అక్టోబర్ మాసం వరకు కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. నవంబర్ మాసంలో లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి.. పెళ్లి సీజన్ కారణంగా తమ కార్ల విక్రయాలు కూడా భారీగా పెరిగే అవకాశమున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. అక్టోబర్ నెలలో పండుగ విక్రయాల సందర్భంగా కొనసాగిన అమ్మకాల జోరను నవంబర్‌లో పెళ్లిళ్ల సీజన్ వేళ మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని, కంపెనీ రిటైల్ అమ్మకాల పరంగా కూడా ఇది మాకు మంచి ట్రాక్షన్ ఇస్తుందని మేము చాలా ఆశాభావంతో ఉన్నామని మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 45 శాతం వృద్ధి అంచనాతో మారుతి సుజుకి ఇండియా ట్రాక్‌లో కొనసాగుతుందని నమ్మకంగా ఉంది. దీపావళి ముగియడంతో ఇప్పుడు వ్యాపారులు, రిటైల్ సంస్థలు మ్యారేజ్ సీజన్‌ను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టిసారించాయి. లక్షలాది పెళ్లిళ్లు జరగనుండటంతో తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మ్యారేజ్ సీజన్‌లో ఇతర కంపెనీల నుంచి పోటీ నెలకొనడంతో దీపావళి తర్వాత కూడా ప్రత్యేక ఆఫర్స్‌ను కొనసాగించే యోచనలో ఉన్నాయి కంపెనీలు.




# త్వరలోనే నిత్యావసరాల ధరల పెంపు!

**ముంబై, నవంబరు 4:** ఎఫ్ఎంసిజి కంపెనీలు మరోసారి బిస్కెట్లు, నూనె, షాంపులు, సబ్బులు వంటి ధరలను పెంచేందుకు సిద్ధంగా ఉన్నాయి. ముడిపదార్థాల ఖర్చులు పెరగడం, ఆహార ద్రవ్యోల్బణం కారణంగా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎఫ్ఎంసిజి కంపెనీల లాభాలు తగ్గాయి. దీనితో పాటు పామాయిల్, కాఫీ వంటి ధరలు పెరగడంతో తమ ప్రొడక్ట్స్ రేట్లు (ఉత్పత్తుల ధరలు)ను త్వరలోనే పెంచుతామని కొన్ని ఎఫ్ఎంసిజిలు తెలిపాయి. పట్టణ ప్రాంతాల హిందుస్థాన్ యూనివర్ లిమిటెడ్, గోద్రెజ్ , మారికో, ఐటీసీ, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వంటి దిగ్గజ కంపెనీల వస్తువుల వినియోగం తగ్గడంపై పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ప్రముఖ కంపెనీల విక్రయాల్లో పట్టణాల వాటాయే 6568శాతం ఉంటోంది. అలాగే సెప్టెంబరు త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎఫ్ఎంసిజి సంస్థల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. రెండో త్రైమాసికంలో ఎఫ్ఎంసిజి కంపెనీలు స్వల్ప నష్టాలను చవిచూశాయని, ఉత్పత్తుల ధరలను పెంచి ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా లాభాలను పెంచుకుంటామని గోద్రెజ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.



## వాణిజ్యం

# వచ్చే యేడాదే జియో ఐపిఒ!

**ముంబై, నవంబరు 4:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన టెలికాం విభాగం జియో వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 100 బిలియన్ డాలర్ల విలువతో మార్కెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిటైల్ విభాగం ఐపిఒ ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు ఒక కథనంలో ప్రదర్శించబడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి జియో రిటైల్ విభాగాలను ఐపీఒకు తీసుకొస్తున్నట్లు ముఖేష్ అంబానీ 2019లోనే ప్రకటించారు. ఈ తర్వాత దాని గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఇటీవల కాలంలో కేకేఆర్, జనరల్ అట్లాంటి




అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ నుంచి డిజిటల్, టెలికాం, రిటైల్ వ్యాపారాల కోసం 100 బిలియన్ డాలర్ల విలువ వద్ద 25 బిలియన్ డాలర్లను రిలయన్స్ సమీకరించింది. ఈ మేరకు వచ్చే యేడాది జియోను ఐపీఒకు తీసుకురావడానికి రిలయన్స్ ఏర్పాటు చేసేందుకు సంబంధించిన సంస్థలు తెలిపాయి ప్రీకమైన వ్యాపారం, ఆదాయంతో 17 కోట్ల మంది చందాదారులతో పెద్ద టెలికాం కంపెనీగా జియో కొనసాగుతుండడంతో దీన్ని తొలుత ఏపీకి తీసుకురావాలని రిలయన్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిటైల్ వ్యాపారంలో మాత్రం ఇప్పుడు ఐపీఒకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఈ కొన్ని అంతర్గత సమస్యల నిర్వహణలో ఎదురవుతున్న సూళ్ల జాప్యానికి కారణమని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం రిలయన్స్ అధికారికంగా స్పందించలేదు. ఒకవేళ జియో వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకు వస్తే అతిపెద్ద ఐపిఒ అయ్యే అవకాశం ఉంది. ఐపీఒ, టైమ్‌లైన్ మారే అవకాశమూ లేకపోలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.